ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 46 సంచిక : 1 అభివృద్ధి మాసపత్రిక నవంబర్, 2017 ₹ 22

## చిన్న, మధ్య తరహా సంస్థలు



ఎంఎస్ఎంఇల సాధికారత - పర్యావలోకనం
డాక్టర్ అరుణ్ కె పాండా

ప్రారంభ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు
డా॥ యం. చంద్రశేఖర్ రెడ్డి, దివ్యేందు చౌధురి

నాణ్యత దిశగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ అడుగులు
జతీందర్ సింగ్

ఎంఎస్ఎంఈలకు పెట్టుబడుల సవాళ్లు
అనిల్ భరద్వాజ

ప్రత్యేక వ్యాసం
ఎంఎస్ఎంఇలలో సాంకేతికత బదలాయింపు
బాలసుబ్రమణ్యన్

విశిష్ట వ్యాసం
ఖాదీ కమీషన్ చేపట్టిన కొత్త కార్యక్రమాలు
వి. కె. సక్సేనా

## అభివృద్ధి మార్గసూచి:

### వేగవంతమైన మిషన్ ఇంద్రధనుష్ (ఐ.ఎం.ఐ.) కార్యక్రమం

గుజరాత్‌లోని వాద్నగర్‌లో వేగవంతమైన మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి ఇటీవల ప్రారంభించారు. సాధారణ వ్యాధినిరోధక టీకా కార్యక్రమం కింద ఇప్పటివరకు లబ్ధి పొందని రెండేళ్ళలోపు వయసున్న ప్రతి చిన్నారినీ, గర్భిణులందరినీ ఈ కార్యక్రమం పరిధిలోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన జిల్లాలు, పట్టణాలలో 2018 డిసెంబరు నాటికల్లా 90 శాతానికి పైగా వ్యాధినిరోధకతను పెంచాలన్నది ప్రభుత్వ ధ్యేయం. గతంలో మిషన్ ఇంద్రధనుష్ కింద 2020 నాటికి 90 శాతం వ్యాధినిరోధకతను సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఐ.ఎం.ఐ. కార్యక్రమం ప్రారంభం కావడంతో లక్ష్య సాధనలో పురోగతి సాధించినట్లయ్యింది.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ "టీకాల ద్వారా నివారించగలిగే వ్యాధుల బారిన పడకుండా చిన్నారులను రక్షించాలి" అన్నారు. వ్యాధినిరోధకతను ప్రభుత్వం ఒక ప్రజా ఉద్యమంలా, సాంఘిక ఉద్యమంలా మార్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మాతా, శిశు మరణాలను తగ్గించడానికి అన్ని విధాలా తోడ్పాటునందించాలని ఆయన దేశప్రజలను గట్టిగా కోరారు.

ఇప్పటివరకు అమలు చేసిన మిషన్ ఇంద్రధనుష్ నాలుగు దశల్లో గుజరాత్‌లోని 2.53 కోట్లమంది చిన్నారులకు, 68 లక్షల గర్భిణులకు లబ్ధి కలిగింది. మరో 5.21 లక్షలమంది బాలలకు 1.27 లక్షల గర్భిణులకు ప్రాణ రక్షణకు అవసరమైన టీకాలను పంపిణీ చేశారు. గతంలో ప్రతి ఏటా ఒక శాతం పెరుగుతూ వుండే పూర్తి వ్యాధినిరోధకత పరిధిని మిషన్ ఇంద్రధనుష్ మొదటి రెండు దశల్లో ప్రతి సంవత్సరం 6.7 శాతం పెరిగేలా వృద్ధి చేశారు. ఐ.ఎం.ఐ కింద అత్యంత ప్రాధాన్యత కలిగిన జిల్లాలు, పట్టణ ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరిస్తారు. నాలుగు దశల్లో ఏడు రోజుల చొప్పున 173 జిల్లాలలో అక్టోబరు 2017 నుండి జనవరి 2018 వరకు ప్రతి నెలా టీకాలు వేస్తారు. 16 రాష్ట్రాలలోని 121 జిల్లాలు, 17 పట్టణాలతో పాటు 8 ఈశాన్య రాష్ట్రాలలోని 52 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకూ ఇటువంటి సేవలు అందని సంచార జాతుల ప్రజలుండే పట్టణ మురుకివాడలు, ఉపకేంద్ర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ (ఎన్.యు.హెచ్.ఎం) కింద గుర్తించిన పట్టణ ఆవాసాలపై కుడా దృష్టి పెడతారు.

వేగవంతమైన మిషన్ ఇంద్రధనుష్ (ఐ.ఎం.ఐ) కింద సాధారణ వ్యాధినిరోధక పరిధిని వృద్ధి చేయడానికి అంతర్ మంత్రివర్గ, అంతర్విభాగ సమీక్షా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమ అమలు తీరును పర్యవేక్షిస్తుంటారు. ఈ కార్యక్రమ లక్ష్యాన్ని సాధించడం కోసం జవాబుదారీతనంతో పనిచేసే వ్యవస్థను ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్.యు.ఎల్.ఎం) కింద పని చేస్తున్న ఆశా, ఏ.ఎన్.ఎం.లు, అంగన్వాడి కార్యకర్తలు, జిల్లా ప్రేరక్‌లు , స్వయం సహాయక బృందాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ప్రోత్సహిస్తున్నారు. వేగవంతమైన మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ఎల్లప్పుడూ నిర్ణీత వ్యవధిలో పర్యవేక్షిస్తారు. ఇంకా, జాతీయస్థాయిలో ఈ కార్యక్రమ అమలు తీరును కేబినేట్ కార్యదర్శి సమీక్షిస్తారు. సర్వోన్నత స్థాయిలో చురుకైన పాలన, సకాలంలో అమలు చేయడం (Proactive Governance and timely Implementation) అనే ప్రత్యేక కార్యక్రమం కింద పర్యవేక్షిస్తారు.

వేగవంతమైన మిషన్ ఇంద్రధనుష్ అమలులోవున్నా, లోపాల గురించి సమాచారాన్ని సేకరించి, ప్రభుత్వం ఇతర భాగస్వాముల పర్యవేక్షణలో పటిష్టంగా అమలు చేస్తున్నారు. దీని నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేశారు. డిసెంబరు 2018 నాటికల్లా 90 శాతం లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర, కేంద్రస్థాయిలో సమీక్షిస్తున్నారు. లక్ష్యాన్ని చేరుకోవడంలో 90 శాతానికి మించి విజయం సాధించిన జిల్లాలను గుర్తించి వాటికి ప్రశంసా పత్రాలు, పురస్కారాలను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ఇతర భాగస్వాములు, పౌర సమాజ సంస్థలు, (సి.ఎస్.ఓ.లు) తదితరులకు కూడ ప్రశంసా పత్రాలు అందజేస్తారు. ■

ISSN : 0971-8729

మమ్మల్ని కలవండి: https://www.facebook.com/pages/Yojana-journal

e-mail : yojana_telugu@yahoo.co.in e-mail : yojana.telugu@nic.in

నవంబర్, 2017 సంపుటి : 46 సంచిక : 1

# యోజన

1973 నుండి

ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః
(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)

ముఖ్య సంపాదకులు : **దీపికా కచ్చల్**
కలిష్ఠ సంపాదకుడు : **విజయకుమార్ వేదగిరి**
సంపాదకుడు : **మహమ్మద్ సిరాజుద్దీన్**

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలపై విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడుతున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం: రూం నెంబర్-660 సూచనాభవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003. ఫోన్: 011-24362971.
ఈ-మైల్: yojanace@gmail.com:
వెబ్ సైట్: www.yojana.gov.in;
www.publicationsdivision.nic.in
యోజన ఇంగ్లీష్; రూం నెంబర్ 647; సూచన భవన్; సి.జి.ఒ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003.
సంయుక్త సంచాలకుడు (ప్రొడక్షన్) : **వి.కె. మీనా**

మా ప్రతినిధులు: అహ్మదాబాద్: శ్రీమతి అమిత మారు; బెంగుళూరు: కుమారి ఎస్. పునీత; చెన్నై: ఏ. ఇలంగోవన్; గువహటి: అనుపమ దాస్; హైదరాబాద్: విజయకుమార్ వేదగిరి; కోల్ కత్తా: శ్రీమతి రమా మండల్; ముంబై: ఉమేష్ సదాశివరావు ఉజ్గరె; తిరువనంతపురం: శ్రీమతి కె. ధన్య సన్యాల్; జలంధర్: శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భువనేశ్వర్ గిరీష్ చంద్ర దాస్.

**సూచన:** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాస కర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు.
వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.
ఈ పత్రికలో వచ్చే ప్రకటనలలోని నిజానిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలోని ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా:**
యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవత్సర చందా రూ. 230/- రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ 610/- విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.
**నూతన చందాలు, నవీకరణలు, ఫిర్యాదులకు సంప్రదించండి : యోజన (తెలుగు), రూం.నం. 205, సి.జి.ఒ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 80.**
ఫోన్ **040-27546313; 011-24367453** లేదా
**ఈ-మెయిల్: www.yojana_telugu@yahoo.co.in; www.pdjucir@gmail.com**

## ఈ సంచికలో...

1. ఎంఎస్ఎంఇల సాధికారత - పర్యావలోకనం
 - *డాక్టర్ అరుణ్ కె పాండా*.............5
2. ప్రారంభ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు
 - *డా॥ యం. చంద్రశేఖర్ రెడ్డి*
 - *దివ్యేందు చౌధురి*...................9
3. నాణ్యత దిశగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ అడుగులు
 - *జతీందర్ సింగ్* ...............14
4. ఎంఎస్ఎంఈలకు పెట్టుబడుల సవాళ్లు
 - *అనిల్ భరద్వాజ్* .............17
5. ఖాదీ కమీషన్ చేపట్టిన కొత్త కార్యక్రమాలు
 - *వి. కె. సక్సేనా*................22
6. ఎంఎస్ఎంఇలలో సాంకేతికత బదలాయింపు
 - *బాలసుబ్రమణ్య ముంగిల హిల్లెమానె* ..26
7. విజ్ఞాన విపంచి
 - *ప్రాతూరి పోతయ్య శర్మ*......28
8. దర్పణం.........................31
9. చిన్న పరిశ్రమలకు చేయూత
 - *శిశిర్ సిన్హా*........................35
10. తెలంగాణలో సత్ఫలితాలిస్తున్న 'భూ సర్వే' .......38
11. చిన్న తరహా పరిశ్రమలు - సానుకూల వాతావరణం
 - *డాక్టర్ అశ్వని మహాజన్*.......39
12. మన పుస్తకాలు: ................43
13. తెలంగాణాలో ఎంఎస్ఎంఇల ద్వారా వ్యాపార సులువు (ఇఓడిబి)
 - *జయేష్ రంజన్, ఐ.ఎ.ఎస్*...44
14. ఎంఎస్ఎంఇలు తాజా సవాళ్ళు... అవకాశాలు.... అవసరాలు...
 - *పి ఎం మ్యాథ్యూ*..................48
15. నవ్యాంధ్రకు ఆభరణం ఎంఎస్ఎంఇ సమాహారం
 - *ఎన్.నాగేశ్వరరావు*.................52
16. సైబర్ రక్షణ కవచం బ్లాక్ చైన్
 - *యోజన సంపాదకవర్గం*...........53

**పేజీల సంఖ్య 56**

**Sales Emporia:** New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road; New Delhi-110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 701, B Wing, 07th Floor, Kendriya Sadan, Belapur-400 614 (Phone: 022-27570686). Kolkatta: 8, Esplanade East-700 069 (Phone:033-22486696). Chennai: 'A' Wing, Rajaji Bhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram: Press Road; Near Govt. Press-695 001 (Phone:0471-2330650). **Hyderabad: Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone: 040-27535383).** Bengaluru: First Floor, 'F' Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone:080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455). Ahmadabad: Ambica Complex, First Floor, Above UCO Bank, Paldi-380 007 (Phone: 079-26588669). Guwahati: House No. 4, Pension Para Road-781 003 (Phone:030-2665090).

ISSN : 0971-8729

యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### చిన్న రంగానికున్న అధిక సామర్థ్యం



ప్రతిష్టమైన పారిశ్రామిక రంగాన్ని నిర్మించాలన్నది దేశాన్ని పాలిస్తున్నవారికీ, విధాన కర్తలకు ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యతా అంశమే! పరిశ్రమలు దేశంలో అంతర్గత వినియోగానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయడం, వాటిని ఎగుమతి చేయడమే కాకుండా మన యువతకు ఉపాధి కల్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. దేశ స్థూల ఉత్పత్తి (జి.డి.పి) ఆర్థిక వృద్ధి గురించి మాట్లాడుతునప్పుడు మన దృష్టంతా ఇనుము & ఉక్కు, కార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర పెద్ద పరిశ్రమలపై వుంటుంది. వస్తువుల తయారీలోనూ, ఉపాధి కల్పనలోనూ ముఖ్య పాత్ర పోషిస్తున్న చిన్న పరిశ్రమల రంగం ఆర్థిక వేత్తలు, విధాన కర్తల దృష్టిని పెద్దగా ఆకర్షించవు. అదే సూక్ష్మ, మధ్య మరియు చిన్న పరిశ్రమల రంగం.

భారత్‌లో ఎంఎస్ఎంఈ రంగం సుమారు 11 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నది. జిడిపి లో దాదాపు 17 శాతం ఈ రంగానిదే. ప్రత్యేక సందర్భాల్లో మనం వేసుకునే ఖాదీ కుర్తా మొదలుకొని కుటీర పరిశ్రమ ఉత్పత్తులైన తేనె, కొబ్బరి పీచు, పారిశ్రామిక ఉత్పత్తులకు వినియోగించే అనుబంధ వస్తువుల వరకు అన్నీ ఈ రంగంలో తయారవుతుంటాయి. సకాలంలో రుణ సదుపాయం, మౌలిక వసతుల కొరత, నైపుణ్యం కలిగిన మానవ వనరుల సాంకేతిక అభివృద్ధి, మార్కెటింగ్ వసతుల కల్పన తదితర సవాళ్ళను ఈ రంగం ఎదుర్కుంటోంది. ఈ రంగానికి పొరుగుదేశాల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. పొరుగు దేశాలు – ముఖ్యంగా చైనా ఉత్పత్తులను మనదేశంలో 'డంపింగ్' చేయడం వల్ల అనేక దేశీయ పరిశ్రమలు నష్టపోతున్నాయి.

నిధులు సమకూర్చే సంస్థలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల సామర్థ్యంపై పూర్తి విశ్వసనీయత లేకపోవడంతో ఈ పరిశ్రమలకు తగినన్ని నిధులు పొందడం సమస్యగా మారుతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం క్రెడిట్ గ్యారెంటి ఫండ్ స్కీం కింద ఈ రంగానికి రుణ పరిమితిని కోటి రూపాయల నుంచి రెండు కోట్లరూపాయలకు పెంచింది. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు విశ్వ విపణి పోటీని తట్టుకోవడానికి సాంకేతిక అభివృద్ధి కీలకంగా మారింది. నిధుల కొరత, పరిమితమైన మానవ వనరుల వల్ల ఈ పరిశ్రమలు అత్యాధునిక సాంకేతికతను పొందడం ఇబ్బందికరంగా వుంది. దీనికి సాంకేతికత బదిలీ ఒక పరిష్కారం కాగా, ప్రభుత్వం తన వంతుగా దేశవ్యాప్తంగా టూల్ రూములు, సాంకేతిక అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఈ రంగం లోని పరిశ్రమలకు అందిస్తోంది.

ఏ సంస్థైనా తన కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించడానికి ఉత్తమ మౌలిక వసతులు ఎంతో అవసరం. అయితే, చాలా వరకు ఎంఎస్ఎంఈ సంస్థలు కనీస మౌలిక వసతులతో పనిచేస్తుంటాయి. ప్రభుత్వం చేపట్టిన క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా ఉమ్మడి వసతి కేంద్రాలను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన ఆధునిక పనుముట్లు, సాంకేతికత, డిజైన్లు తదితర సౌకర్యాలు అందేలా చేస్తోంది. అన్నింటికీ మించి ఎంఎస్ఎంఈ రంగంలో విజయవంతం కావాలంటే నైపుణ్యం కలిగిన మానవ వనరులు అత్యంత ప్రధాన అంశం. దీన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధికి సామర్థ్య పెంపుదల కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమాలు, వృత్తిశిక్షణా కార్యక్రమాలు ఇందుకు ఎంతో తోడ్పడతాయి.

దేశ ఆర్థిక అభివృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) వ్యూహాత్మక పాత్ర పోషిస్తున్నాయి. సాధారణంగా ఇవి కార్మిక చోదిత పరిశ్రమలు కావడం వల్ల నైపుణ్యం లేని కార్మికులకు, కొంత మేర నైపుణ్యం వున్న వారికీ, పూర్తి నైపుణ్యం కల వారికీ తక్కువ పెట్టుబడి వ్యయంతో ఉపాధి కల్పించడానికి తోడ్పడుతున్నాయి. అనేక వస్తువులు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తున్నాయి. ఈ రంగంలో జరిగే ఉత్పత్తులు వినుత్నమైనవి కావడం వల్ల ఎగుమతులకు అవకాశం వుంటుంది, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించే వీలుంటుంది. ఉత్పత్తి వ్యయం తక్కువ కావడం, కుటీర పరిశ్రమల వంటి పని వాతావరణం వుండడం వల్ల ఆర్థిక అస్థిరత్వంలో కుడా ఈ పరిశ్రమలు నిలదొక్కుకోగలవు.

భారత ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద ఊపునిచ్చే శక్తి సామర్థ్యాలు ఎంఎస్ఎంఈ రంగానికి వున్నాయి. ప్రభుత్వం, ఆర్థిక సంస్థల నుంచి అందుతున్న కొద్దిపాటి సహకారంతో ఈ పరిశ్రమలు అభివృద్ధి స్తంభాల్లా తోడ్పడుతున్నాయి. ■

# ఎంఎస్ఎంఇల సాధికారత - పర్యావలోకనం

– డాక్టర్ అరుణ్ కె పాండా




**ఎంఎస్ఎంఇ రంగం ఎదుర్కొంటున్న అవరోధాలను గుర్తించిన ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాల జోరును పెంచే వ్యూహంలో భాగంగా ఈ రంగాన్ని పునరుత్తేజితం చేయాల్సిన అవసరాన్ని అంగీకరించింది. అందుకు అనుగుణంగానే ఎంఎస్ఎంఇ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా', 'స్కిల్ ఇండియా' వంటి పలు కార్యక్రమాలు చేపట్టింది. స్వభావరీత్యా ఎంఎస్ఎంఇ రంగం మొత్తం ఒకే తీరుగా ఉండదు. భిన్నత్వంతో కూడిన ఈ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే భిన్న రంగాల్లోని పరిశ్రమలకు భిన్న ప్రాధాన్యతలు అనుసరించాల్సి ఉంటుందని ప్రభుత్వం గుర్తించింది.**

ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగవే (ఎంఎస్ఎంఇ) కీలకం. స్థూల జాతీయోత్పత్తికి (జిడిపి) అత్యధిక వాటా అందించే రంగంగా ప్రపంచం యావత్తు ఎంఎస్ఎంఇ రంగాన్ని గుర్తించింది. ఆర్థిక రంగం ఉత్తేజానికి కూడా ఆ రంగవే ప్రధాన చోదకశక్తి. నవకల్పనల ఆధారిత వృద్ధి సాధనకు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోత్సాహానికి, భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాల కల్పనకు కూడా ఈ రంగం కేంద్ర బిందువుగా నిలుస్తుంది. భారీ పారిశ్రామిక సంస్థలకు అవసరమైన విడిభాగాలు, ఇతర వస్తు సామగ్రి అందించే అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక, ఆర్థికాభివృద్ధికి, సమ్మిళిత వృద్ధికి కూడా ఈ రంగం ఆలంబనగా నిలుస్తుంది.

### దేశీయ కోణం

దేశీయ కోణం నుంచి చూసినా ఈ రంగం దేశాభివృద్ధిలో వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగి ఉంది. దేశంలోని పారిశ్రామిక విభాగాల్లో 90 శాతం ఈ రంగానికి చెందినవే. భారత కార్మిక శక్తిలో 40 శాతం మంది ఈ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. సాంప్రదాయిక వస్తువుల నుంచి అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఉత్పత్తి చేసే వస్తువుల వరకు మొత్తం 8000ల రకాల వస్తువులను ఈ రంగమే తయారు చేస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థ నిరంతరంగా పురోగమిస్తూ 2025 నాటికి 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా పరివర్తన చెందే క్రమంలో ఉన్న తరుణంలో ఎంఎస్ఎంఇ రంగం ప్రాధాన్యం మరింతగా పెరిగింది. అందుకే ఎంఎస్ఎంఇ రంగాన్ని, దానికి మద్దతు ఇచ్చే వ్యవస్థలను వినూత్న విధానాలు, కార్యక్రమాలు, పథకాల ద్వారా మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికపై కృషి చేస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో ఎంఎస్ఎంఇ రంగానికి చారిత్రకంగా గరిష్ఠ స్థాయిలో ఈ ఏడాది 6482 కోట్ల రూపాయలు కేటాయించడమే ఆ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం. గత ఏడాది బడ్జెట్ కేటాయింపు 3465 కోట్ల రూపాయలతో పోల్చితే ఈ ఏడాది కేటాయింపు సుమారుగా రెట్టింపు ఉంది.

### ఎంఎస్ఎంఇల పటిష్ఠతకు విధానపరమైన చర్యలు

స్వయంగా అభివృద్ధి చెందడానికి ఎంఎస్ఎంఇ రంగంలో అంతర్గతంగానే

కార్యదర్శి, ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
E-mail: sec.msme@gmail.com

బలం ఉన్నప్పటికీ పలు సవాళ్లు కూడా ఆ రంగాన్ని వెన్నాడుతున్నాయి. రుణసదుపాయం సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం, మౌలిక వసతుల లోపం, సరైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, మార్కెట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడం, నిపుణులైన మానవ వనరుల కొరత వంటివి ఆ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లలో కొన్ని. దీనికి తోడు చైనా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి ఎదురవుతున్న గట్టి పోటీ కారణంగా అంతర్జాతీయ పోటీ సామర్థ్యం సాధించడానికి భారీ వ్యూహాలను అనుసరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎంఎస్ఎంఇ రంగం ఎదుర్కొంటున్న అవరోధాలను గుర్తించిన ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాల జోరును పెంచే వ్యూహంలో భాగంగా ఈ రంగాన్ని పునరుత్తేజితం చేయాల్సిన అవసరాన్ని అంగీకరించింది. అందుకు అనుగుణంగానే ఎంఎస్ఎంఇ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా', 'స్కిల్ ఇండియా' వంటి పలు కార్యక్రమాలు చేపట్టింది. అంతే కాదు 2022 నాటికి 10 కోట్ల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా భారత జిడిపిలో తయారీ రంగం వాటాను ప్రస్తుతం ఉన్న 16-17 శాతం నుంచి 25 శాతానికి పెంచేందుకు కూడా చర్యలు అమలులో ఉన్నాయి.

## ఆర్థికంగా చేయూత

స్వభావరీత్యా ఎంఎస్ఎంఇ రంగం మొత్తం ఒకే తీరుగా ఉండదు. భిన్నత్వంతో కూడిన ఈ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే భిన్న రంగాల్లోని పరిశ్రమలకు భిన్న ప్రాధాన్యతలు అనుసరించాల్సి ఉంటుందని ప్రభుత్వం గుర్తించింది. ఎంఎస్ఎంఇ రంగంలోని భిన్నత్వానికి దీటుగానే అవి ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా భిన్నంగా ఉంటాయి. ఉదాహరణకి సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సకాలంలో రుణ సదుపాయం అందించడం ప్రాధాన్యతాంశం. అదే ఆ రంగం ఎదుర్కొంటున్న సవాలు. మధ్యతరహా, భారీ పరిశ్రమలకు ఈ సవాలు మరీ అంత తీవ్రంగా లేదు. ఈ సమస్యను పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం రుణ గ్యారంటీ నిధి పథకాన్ని మరింతగా విస్తరించింది. **తాజా మార్గదర్శకాల ప్రకారం సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఇప్పుడు ఎలాంటి హామీలు లేకుండానే రెండు కోట్ల రూపాయల వరకు రుణం పొందవచ్చు.** గతంలో ఈ పరిమితి కోటి రూపాయలే ఉండేది. దీనికి తోడు ఈ రంగం ఎదుర్కొంటున్న సంక్లిష్టతలు, రుణ వ్యత్యాసం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సరికొత్త నమూనాలను కూడా రూపొందిస్తున్నారు. వర్కింగ్ క్యాపిటల్ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు స్టార్టప్‌లు ఎస్ఎంఇలకు తేలిగ్గా రుణాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నాయి. ఈ తరహా కొత్త రుణ సంస్థలు రంగంలోకి రావడంతో ఎస్ఎంఇలకు మరింత ఆర్థిక భద్రత చేకూరే పరిస్థితి ఏర్పడింది.

## ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఇజిపి)

ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ చేపట్టిన ప్రధాన కార్యక్రమం ఇది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఇజిపి) పేరుతో వ్యవహరించే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఏడాది దేశంలోని భిన్న ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తేవడం కోసం కొత్త సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తారు. స్వయం ఉపాధిపై ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం, సరికొత్త ప్రాజెక్టులు చేపట్టడం, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా అటు పట్టణ, ఇటు గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తేవడం ఈ కార్యక్రమం లక్ష్యం.

## ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు

జాతి వారసత్వానికి ప్రతీకలు ఈ రెండు పరిశ్రమలు. అతి తక్కువ తలసరి పెట్టుబడితో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రత్యేకించి సమాజంలోని బలహీన వర్గాల వారికి ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. గ్రామీణ నిరుద్యోగులు ప్రత్యేకించి యువత, మహిళలకు వారి ముంగిటిలోనే లాభదాయకమైన ఉపాధి కల్పించేందుకు ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ పలు పథకాలను అమలుచేస్తున్నది.

## టెక్నాలజీపై దృష్టి

అంతర్జాతీయ యవనికపై ఈ రోజు అంతర్జాతీయ సంస్థలు పోటీ పడుతున్నాయి. ప్రాధాన్యతా సరఫరాదారు కావాలని భావించినట్టయితే పరిశ్రమలు అత్యుత్తమ అంతర్జాతీయ ప్రమాణాలు పాటించి తమ భాగస్వాములకు విలువ జోడించడంతో పాటు సరికొత్త వస్తుసేవలను అందించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం అత్యంత కీలకంగా మారింది. దేశవ్యాప్తంగా పని చేస్తున్న 18 టూల్ రూమ్‌లు, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి కేంద్రాల ద్వారా ఈ రంగంలోని వారికి అత్యున్నత స్థాయి నైపుణ్యాలు అందించేందుకు, సాంకేతికంగా మద్దతు అందించేందుకు ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ గట్టిగా కృషి చేస్తోంది. ఎంఎస్ఎంఇ రంగంలో ఉత్పాదకతను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ సెంటర్లను ఆధునికీకరించడం, కొత్తగా మరో 15 టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం కోసం ప్రపంచబ్యాంకు మద్దతుతో ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ 2200 కోట్ల రూపాయలు కేటాయించింది. అత్యాధునిక సాంకేతిక

పరిజ్ఞానం, నైపుణ్యాలు గల కార్మిక శక్తి, వ్యాపార సలహా సేవల ద్వారా ఎంఎస్ఎంఇలకు మద్దతు ఇచ్చేందుకు ఈ కేంద్రాలు కృషి చేస్తాయి. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధునికీకరించడం కోసం రుణ అనుసంధానిత పెట్టుబడి సబ్సిడీ పథకం (సిఎల్‌సిఎస్ఎస్) కూడా ఒకటి అమలులో ఉంది. ఈ పథకం కింద 15 లక్షల రూపాయల గరిష్ఠ పరిమితికి లోబడి తయారీ యూనిట్లు, యంత్రపరికరాల ఆధునికీకరణకు 15 శాతం సబ్సిడీపై రుణాలు అందిస్తారు. 2017 జూన్ నాటికి 1293 ఎంఎస్ఇలకు లబ్ధి చేకూరుస్తూ 78.68 కోట్ల రూపాయలు ఈ పథకం కింద విడుదల చేశారు. **ఎలాంటి లోపాలు లేని, ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపని (జీరో డిఫెక్ట్, జీరో ఎఫెక్ట్ - జెడ్) సర్టిఫికేషన్ కింద ఎంఎస్ఎంఇలకు ఆర్థికపరమైన మద్దతు ఇచ్చేందుకు ప్రధాని ఇటీవలే ఒక స్కీమ్‌ను ప్రారంభించారు. జెడ్ సర్టిఫికేషన్‌పై ఎంఎస్ఎంఇల్లో చైతన్యం కల్పించేందుకు, పారిశ్రామికులు తమ సంస్థలకు జెడ్ సర్టిఫికేషన్ పొందేలా ప్రోత్సహించేందుకు ఈ స్కీమ్ కింద గట్టి ప్రయత్నం చేస్తున్నారు.**

### మౌలిక వసతుల పటిష్ఠత

తయారీకి అవసరం అయిన విద్యుత్, నీరు, టెలిఫోన్ వంటి కీలక యుటిలిటీలు, మార్కెట్లు, నిపుణులైన మానవ వనరులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ఎంఎస్ఎంఇలు విజయవంతంగా కార్యకలాపాలు సాగించడానికి అత్యంత కీలకం. ఈ లక్ష్యసాధనలో భాగంగా ఎంఎస్ఎంఇల కోసం ప్రభుత్వం క్లస్టర్ విధానం అమలు చేస్తోంది. ఈ క్లస్టర్లలో కార్యకలాపాలు సాగించే సంస్థలకు వ్యాపార నిర్వహణ విషయంలో పోటీ సామర్థ్యం ఏర్పడడంతో పాటు సహకార వైఖరి పెరుగుతుంది. తగినన్ని పెట్టుబడులు లేని కారణంగా సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఆధునిక పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానాలు సమకూర్చుకోలేని స్థితిలో ఉన్నాయి. దీని వల్ల వారు ఉత్పత్తుల నాణ్యతలో రాజీ పడక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ క్లస్టర్ ఆధారిత విధానం వల్ల అన్ని పరిశ్రమలకు ఉమ్మడి వినియోగానికి కావలసిన పరికరాలు, పరిజ్ఞానాలు, డిజైన్లు, టెస్టింగ్ సదుపాయాలు ఉమ్మడి కేంద్రాల ద్వారా అందించగలుగు తున్నారు. ప్రభుత్వం తీసుకున్న చొరవ ద్వారా దేశంలోని పలు ప్రాంతాల్లో క్లస్టర్లు లాభం పొందడంతో పాటు కొత్త క్లస్టర్ల అభివృద్ధి కూడా ప్రారంభమయింది. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎంఎస్ఇ-సిడిపి), గ్రామీణ, సాంప్రదాయిక క్లస్టర్ల స్థాయి పెంపు (ఎస్ఎఫ్‌యుఆర్ టిఐ) వంటి కార్యక్రమాలకు ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలు జారీ చేయడం ద్వారా మరిన్ని క్లస్టర్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంది.

### అందుబాటులో కొత్త మార్కెట్లు

ఎంఎస్ఎంఇల మార్కెట్ పరిధిని విస్తరించడం, శాశ్వతంగా పరస్పర ఆధారనీయ బంధాల నిర్మాణం ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం కొత్త లక్ష్యాలు కూడా నిర్దేశించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ సమీకరణ విధానానికి అనుబంధంగా జారీ చేసిన ఎంఎస్ఎంఇ ఆర్డర్ 2012 కింద మంత్రిత్వ శాఖలు, కేంద్రప్రభుత్వ శాఖలు, కేంద్రప్రభుత్వ రంగ సంస్థలు తమకు కావలసిన వస్తువుల్లో 20 శాతం ఎంఎస్ఎంఇల నుంచే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ విధానం ఒక్క ఎంఎస్ఎంఇలకే కాకుండా ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల యాజమాన్యంలోని పరిశ్రమలు కూడా ప్రభుత్వ కొనుగోళ్ల మార్కెట్‌ను అందుకునేందుకు సహాయకారిగా ఉంటుంది. ఈ లక్ష్యంతోనే 20 శాతం ఎంఎస్ఎంఇల నుంచి కొనుగోలు చేయాలన్న నిబంధనకు అనుబంధంగా మరో నిబంధన విధిస్తూ వాటిలో 4 శాతం ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల నుంచి కొనుగోలు చేయాలని నిర్దేశించింది. ఇక సామాజిక అనుసంధానం ఆధారంగా ఎంఎస్ఎంఇ రంగంపై నిర్వహించిన విశ్లేషణలో ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు కొన్ని అవరోధాలున్నట్టు తేలింది. ఈ అవరోధాలను కూడా తొలగించి ఎస్‌సి, ఎస్‌టిల్లో పారిశ్రామిక ధోరణులు పెంచేందుకు 2016 అక్టోబర్ 18వ తేదీన ప్రధాని 490 కోట్ల రూపాయల పెట్టుబడితో జాతీయ ఎస్‌సి, ఎస్‌టి హబ్‌ను ప్రారంభించారు. 2016-2020 సంవత్సరాల మధ్య కాలంలో పని చేసేలా ప్రారంభించిన ఈ హబ్ ప్రధాన లక్ష్యం ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు అవసరమైన వృత్తిపరమైన మద్దతు అందించడం. కేంద్ర ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఎంఎస్ఎంఇ శాఖకు అనుబంధంగా పని చేస్తున్న కేంద్రప్రభుత్వ రంగ సంస్థ జాతీయ చిన్న తరహా పరిశ్రమల కార్పొరేషన్ (ఎన్ఎస్ఐసి) నిర్వహణలో ఈ హబ్ నడుస్తోంది. ఇప్పటికే పని చేస్తున్న, కొత్తగా ఏర్పాటు కాబోయే ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల నిర్వహణలోని సంస్థలు యంత్రాలు, యంత్రపరికరాలు కొనుగోలు చేయడానికి 25 శాతం సబ్సిడీపై రుణాలందించడం లక్ష్యంగా ప్రత్యేక రుణ అనుసంధానిత పెట్టుబడి రాయితీ పథకాన్ని కూడా ప్రారంభించారు.

### మానవ వనరులు

ప్రస్తుతం తమ వద్ద ఉన్న ప్రతిభావంతులను వలస పోకుండా నిలబెట్టుకోవడం, కొత్త మానవ వనరులను ఆకర్షించడం ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ప్రధానం. దేశంలో 125 కోట్ల మంది జనాభా ఉన్నప్పటికీ నిపుణులైన కార్మిక శక్తికి ఇప్పటికీ కొరతగానే ఉన్నది. జనాభాలో 65 శాతం మందికి పైగా 35 సంవత్సరాల లోపు వయస్కులే ఉన్న పరిస్థితిలో కార్మిక శక్తిలో

నైపుణ్యాలు అభివృద్ధి చేయడానికి ఎంఎస్ఎంఇ రంగం కీలకంగా నిలుస్తుంది. ప్రతీ ఏడాదీ కార్మిక, ఉపాధి మార్కెట్‌కు భారీ సంఖ్యలో విద్యావంతులు జత అవుతున్న వాతావరణంలో కార్మిక శక్తిలో ఉద్యోగార్హత పెంచడానికి నైపుణ్యాల ఆధారిత శిక్షణ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాలపై (ఇడిపి) దృష్టి కేంద్రీకరించాల్సిన ఆవశ్యత ఉంది. ఎంఎస్ఎంఇ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం సారధ్యంలో వివిధ రంగాలు, వ్యాపార విభాగాల కోసం ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ పలు ఇడిపిలు, వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు చేపడుతోంది.

**ముగింపు**

ఆర్థిక రంగంలో వృద్ధిని పెంచే విస్తృత లక్ష్యంతో పాటుగా ఎంఎస్ఎంఇ రంగం ప్రాధాన్యతను పలు రెట్లు పెంచేందుకు ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న విధానాలు/ కార్యక్రమాలను మరింత పటిష్ఠం చేయడంతో పాటు పలు కొత్త చర్యలు కూడా చేపడుతోంది. ఉదాహరణకి 'వ్యాపార సరళీకరణ కార్యక్రమం'లో భాగంగాను, ఎంఎస్ఎంఇ రంగాన్ని వ్యవస్థీకృతం చేసే ప్రయత్నంలో భాగంగాను 2015 సెప్టెంబర్లో ఉద్యోగ్ ఆధార్ మెమోరాండంను (యుఏఎం) ప్రభుత్వం నోటిఫై చేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మెమోరాండం (ఇఎం) పార్ట్ 1,2 లోని కాఠిన్యాన్ని తొలగించి జాప్యాలను నివారించేందుకు ఈ కొత్త ఉద్యోగ్ ఆధార్ మెమోరాండం విధానంలో సరళమైన ఒక పేజీ రిజిస్ట్రేషన్ విధానం అందుబాటులోకి తెచ్చారు. భారతదేశానికి చెందిన ఎంఎస్ఎంఇలు తమ వ్యాపారాలను రిజిస్టర్ చేసుకునే విధానాన్ని సరళతరం చేస్తూ తీసుకున్న విప్లవాత్మక చర్య ఇది. ఈ యుఏఎం విధానం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటికి 35 లక్షల ఎంఎస్ఎంఇలు రిజిస్టర్ అయ్యాయి. దీనికి తోడు జిఎస్‌టి కింద అమలులోకి వచ్చిన 'ఒక దేశం, ఒక పన్ను' విధానం ఎంఎస్ఎంఇల వాస్తవ సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వెలికిరావడానికి దోహదపడుతుంది.

ఒకసారి ఇప్పటివరకు పరిశీలించిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటే భారత ఎంఎస్ఎంఇల రంగంలో చేపట్టిన ప్రగతిశీలకమైన మార్పులు, పలు విధానపరమైన చొరవలు ఎంఎస్ఎంఇలకు అనుకూలమైన వ్యాపార వాతావరణం ఏర్పరచడంలో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తాయి. ఎంఎస్ఎంఇ రంగంలో ఉపాధి కల్పన, సంపద సృష్టి అవకాశాలు అపారంగా ఉన్నాయి. ఈ ఉమ్మడి లక్ష్యాన్ని, అధిక వృద్ధి సాధన, ఉపాధి కల్పన ఉమ్మడి విజన్‌ను సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు, పారిశ్రామిక సంఘాలు, సాంకేతికపరిజ్ఞానం అందించే వ్యవస్థలు, ఆర్థిక సంస్థలు, కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు చేతులు కలపాలి. జనాభాలో యువశక్తి ప్రయోజనాన్ని పూర్తి స్థాయిలో పొందాలంటే భారీ విస్తృతి గల ఎంఎస్ఎంఇ రంగం కీలకం అన్న అంశం మనం మరిచిపోకూడదు. ■

**యోజన అభిమానులకు సూచన:**

యోజన పత్రిక యాజమాన్యం వీలైనంతవరకు సంచికను సకాలంలో పాఠకులకు అందచేయాలని కృషిచేస్తుంది. అయితే, అనేక కారణాలవల్ల, చందా కట్టిన వెంటనే పాఠకులకు పత్రికను పంపటం వీలుకాదు. చందావివరాలు మాకు చేరాలి, ఆసమయానికి సంచిక అందుబాటులో ఉండాలి. ఈ కారణాలవల్ల ఆన్‌లైన్ చందాదారులకు ఒక్కొక్కసారి చందా కట్టిన 15, 20 రోజుల తరువాతనే సంచికను పంపటం వీలవుతుంది. యోజన తెలుగు పత్రికకు 20వ తేదీ తరువాత అందిన చందాలకు, ఆ తరువాత నెలనుండే సంచికను పంపడం వీలవుతుంది. పత్రికను ఎప్పుడూ, సాధారణ పోస్టు ద్వారానే పంపుతాము. దీనికి రికార్డేమీ ఉండదు. ఒకవేళ ఎవరికైనా పత్రిక అందకపోతే, బదులుగా మరో సంచికను పంపడం లేదా చందాను సర్దుబాటు చేయడం వీలుకాదు. చందాదారులే తమ చిరునామా సరిచూసుకోవడం, స్థానిక పోస్టుమ్యాన్‌తో మాట్లాడటం చేయాలి. గమనించగలరు.

–సీనియర్ సంపాదకుడు.

# ప్రారంభ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

- డా॥ యం. చంద్రశేఖర్ రెడ్డి
- దివ్యేందు చౌధురి




**MSMEలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్య తమ వస్తుసేవలను మార్కెటింగ్ చేసుకోవడమే. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల వస్తుసేకరణలో ఎక్కువ భాగం MSMEల వస్తుసేవలకే ప్రాధాన్యం లభిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుతం కూడా ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగంలోని సంస్థలు మరో మూడేళ్ళ వరకు తమ వస్తుసేకరణ ప్రక్రియలో కనీసం 20 శాతం MSMEల నుంచే కొనుగోలు చేయాలనీ ఆదేశాలు జారీ చేసింది. ఈ మొత్తం సేకరణలో 4 శాతం ప్రత్యేక విధానంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల నుంచి వచ్చినవారు నిర్వహించే సంస్థల నుండి సేకరించాలని ప్రత్యేకమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంటుంది. అయితే దేశ ఆర్థిక ప్రగతి పటిష్టంగా కొనసాగించేందుకు అవసరమైన ఉపాధి కల్పనలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రాధాన్యతను భారత ప్రభుత్వం కూడా గుర్తించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా వివిధ రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న విభిన్నమైన కార్యకలాపాలన్నింటిని ఒక తాటిపైకి తెచ్చి మరింత వేగవంతం చేసేందుకు తోడ్పడవలసిన అవసరాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. అందువల్లనే 2006లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక సంస్థల అభివృద్ధి చట్టాన్ని తయారుచేసింది. దీని ఫలితంగా గతంలో ఉన్న చిన్న తరహా పరిశ్రమలు (స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్), వ్యవసాయక, గ్రామీణ పరిశ్రమల శాఖలు ఏకమై 2007 మే 9వ తేదీ నుంచి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆవిర్భవించింది. దేశంలో 45.3 మిలియన్ సంస్థలు 117 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని, మొత్తం జాతీయోత్పత్తిలో 45 శాతం, ఎగుమతులలో 40 శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక సంస్థలనుంచే లభిస్తున్నదని 2013లో నిర్వహించిన ఆరవ ఆర్థిక గణన (ఎకనామిక్ సెన్సస్) వెల్లడించింది.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నది. వీటికి తగిన రుణసౌకర్యం కల్పించేందుకు, సాంకేతికత సామర్థ్యాలను మెరుగు పరచుకునేందుకు, మార్కెటింగ్ సహకారాన్ని అందించడంలోనూ ప్రభుత్వం కీలక పాత్ర వహిస్తున్నది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ప్రత్యేక రుణ హామీ నిధిని ఏర్పాటు చేయడంవల్ల ముద్ర, స్టాండ్అప్ ఇండియా, తదితర పథకాల ద్వారా బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం లభిస్తోంది.

ఖాదీ, పీచు, గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించే క్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నది. ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ (కేవీఐసీ) దేశంలోని విస్తారమైన గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన శుద్ధమైన వస్తువులను అందజేయడమే గాక, గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 150 లక్షల మందికి స్థిరమైన ఉపాధిని కల్పిస్తోంది. ఖాదీ, గ్రామీణ

డైరెక్టర్ జనరల్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల జాతీయ సంస్థ, హైదరాబాద్. E-mail: dg@nimsme.org
ఫ్యాకల్టీ మెంబర్, ఎంఎస్ఎంఈ, జాతీయ సంస్థ, హైదరాబాద్. E-mail: dibchoudhury@gmail.com

పరిశ్రమల విభాగం నాణ్యమైన ఉత్పత్తులను అందించడమేగాక సున్నితమైన జాతీయ వారసత్వ సంపదకు ప్రతీకగా నిలుస్తుంది. సమాజంలో ఎగువ, మధ్య స్థాయిలకు చెందిన అసంఖ్యాకమైన శక్తివంతమైన ఖాతాదారులు ఈ రంగానికి దన్నుగా నిలుస్తున్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ కొబ్బరిపీచు పరిశ్రమను మరింత విస్తృతపరచేందుకు నడుం బిగించడంవల్ల ఒకప్పుడు కేరళకే పరిమితమైన కొబ్బరిపీచు పరిశ్రమ ఇప్పుడు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, ఒడిశా, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు కూడా విస్తరించింది. దీనివల్ల సుమారు 7లక్షల మందికి నేరుగా ఉపాధి లభించడమే గాక ప్రతి ఏటా కొబ్బరిపీచు ఉత్పత్తుల ఎగుమతులు కూడా గణనీయంగా పెరుగుతుండడం గమనించవచ్చు. కొబ్బరి పీచు పర్యావరణానికి అనుకూలంగా ఉండడం వల్ల ఇటీవల కాలంలో కొబ్బరిపీచు వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల జియో వస్త్రాల వంటి అదనపు ఉత్పత్తులలో కూడా కొబ్బరిపీచును ఉపయోగించగలుగుతున్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖకు ఐఎస్ఓ 9001-2008 గుర్తింపు లభించడం గర్వకారణమే గాక సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సహించేందుకు ఈ శాఖ చేస్తున్న కృషి కూడా వెల్లడవుతోంది. ఐఎస్ఓ ప్రమాణాలను అమలు చేయడం వల్ల మంత్రిత్వశాఖ పనితీరులో పారదర్శకత ప్రతిబింబించడమే గాక ఇంకా అభివృద్ధి పరచవలసిన అంశాలను గుర్తించి అక్కడ మరింత బాధ్యతాయుతంగా విధులను నిర్వహించినా ప్రగతి సాధించేందుకు తోడ్పడుతుంది. కేవీఐసీ, ఎన్ఎస్ఐసీ, ఎన్ఐ ఎంఎస్ఎంఈ, కోయిర్‌బోర్డు, తదితర అనుబంధ సంస్థలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలను అమలు చేసి ఐఎస్ఓ గుర్తింపు తెచ్చుకోగలిగాయి.

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ షెడ్యూల్డ్ కులాలు/ షెడ్యూల్డ్ తెగల హబ్, జీరోడిఫెక్ట్-జీరోఎఫెక్ట్ (జెఇడి) అనే రెండు పథకాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2016 అక్టోబర్ 18న ప్రారంభించడం ఎంతో హర్షదాయకం. 2007లో ఈ మంత్రిత్వ శాఖ ఏర్పడినప్పటినుంచి ఇలాంటి పథకాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభానికి నోచుకోవడం ఇదే ప్రథమం కావడం విశేషం. ప్రధానమంత్రి 2016 డిసెంబర్ 31న జాతినుద్దేశించి ప్రసంగించిన సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించడంతో ఎంఎస్ఎంఈ చేస్తున్న కృషి వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖకు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం రుణ హామీ నిధి ట్రస్ట్ (CGTMSE)కు కూడా నిధులు పెంచుతున్నట్టు ప్రధానమంత్రి ప్రకటించారు. మొదటిసారిగా 2017 ఫిబ్రవరి 1వ తేదీన సమర్పించిన కేంద్ర బడ్జెట్ ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి పెట్టింది, రూ.50 కోట్ల లోపు టర్నోవర్ కలిగిన సంస్థల కార్పొరేట్ పన్నును 30 శాతానికి నుంచి 25 శాతానికి తగ్గించారు.

### ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ పాత్ర :

మారుతున్న ఆర్థిక పరిస్థితులలో వ్యాపార వ్యవస్థలలో పోటీతత్వాన్నిపెంచి వ్యవస్థాపకత, ఉపాధి, జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి తోడ్పడే ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడంలో ఎంఎస్ఎంఈల మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిస్తుంది.

### ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, దాని అనుబంధ సంస్థలు చేపట్టే వివిధ పథకాలు, కార్యక్రమాలు:

(i) బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తగినన్ని రుణాలు/నిధులు అందేలా సహకరించడం; (ii) సాంకేతికాభివృద్ధికి, ఆధునీకరణకు సహకరించడం; (iii) సమీకృత ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం; (iv) సర్టిఫికేషన్ ఆధునిక రీతిలో నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు, ధృవీకరణకు తగిన సౌకర్యాలు కల్పించడం; (v) ఆధునిక నిర్వహణ పద్ధతులు అందుబాటులోకి తేవడం; (vi) ఎప్పటికప్పుడు తగిన నైపుణ్య శిక్షణల ద్వారా నిర్వహణ సామర్థ్యాల అభివృద్ధికి అవకాశం కల్పించడం; (vii) ఉత్పత్తి నాణ్యత, నమూనాలు, ప్యాకేజీ అభివృద్ధి అంశాలలో మద్దతునివ్వడం; (viii) కార్మికులు, కళాకారుల సంక్షేమానికి కృషిచేయడం; (ix) ఉత్పత్తులు స్థానిక మార్కెట్‌కు, ఎగుమతులకు అందుబాటులో ఉండేలా తగిన అవకాశాలు కల్పించడం; (x) ఆయా సంస్థలు స్వయంసమృద్ధి సాధించే విధంగా సామర్థ్యాన్ని పెంపొందించేం దుకు క్లస్టర్ల వారీగా కార్యక్రమాలు చేపట్టడం;

### ఎంఎస్ఎంఈ రంగంలో అభివృద్ధి సాధించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు:

### ఎంఎస్ఎంఈ డివిజన్ పథకాలు:

1) అంతర్జాతీయ సహకారం
2) శిక్షణ సంస్థలకు సహాయం (అసిస్టెన్స్ టు ట్రైనింగ్ ఇన్ స్టిట్యూషన్స్ - ATI)
3) మార్కెటింగ్ సహాయం

### అభివృద్ధి కమిషనర్ స్థాయిలో అమలయ్యే పథకాలు (DC-MSME Schemes)

1.రుణ హామీ (క్రెడిట్ గ్యారంటీ); (2) సాంకేతికాభివృద్ధి కోసం మూలధనం రుణానుబంధమైన సబ్సిడీ; (3) ఐఎస్ఓ 9000 / ఐఎస్ఓ 14001 ధ్రువీకరణ ఖర్చులు వాపసు; (4) సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల సముదాయాల అభివృద్ధి పథకాలు; (5) సూక్ష్మ ఆర్థిక ప్రణాళికలు; (6) ఎంఎస్ఎంఈ మార్కెట్ అభివృద్ధికి సహకరించడం(MDA); (7) జాతీయస్థాయి అవార్డులు (Individual

MSEs) (8) జాతీయ ఉత్పత్తుల పోటీ కార్యక్రమం (NMCP).

(i) మార్కెటింగ్ సపోర్ట్ /ఎంఎస్ ఎంఈలకు సహాయం (బార్‌కోడ్ ఏర్పాటు వంటివి) (ii) ఇంక్యూబేటర్ల ఏర్పాటు చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నిర్వహణ సామర్థ్యం పెంపొందించడం; (iii) క్వాలిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్స్ (QMS) క్వాలిటీ టెక్నాలజీ టూల్స్ (QTT) విభాగాల్లో పోటీల ద్వారా ఉత్పత్తి, నిర్వహణ సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నించడం. (iv) మేధో సంపత్తి హక్కులపై అవగాహన పెంచడం; (v) ఉత్పత్తి సామర్థ్యాలని పెంచుకునేందుకు ఆసరా కల్పించడం; (vi) ఉత్పత్తి రంగంలో ఉత్పత్తులకు తగిన నమూనాలను తయారు చేసుకోవడా నికి, నైపుణ్యం పెంపొందించు కోవడానికి అవసరమైన నమూనా క్లినిక్‌లను ఏర్పాటు చేయడం, (DESIGN). (vii) మార్కెటింగ్ సహకారం & సాంకేతికా భివృద్ధికి తోడ్పడడం; (viii) నాణ్యతాపరంగా అభివృద్ధి సాధించేం దుకు అవసరమైన సాంకేతికాభివృద్ధికి తోడ్పాటును అందించడం.

**ఎన్ఎస్ఐసీ పథకాలు**

1. పనితీరుకు, పరపతికి తగిన గుణకాలు కేటాయించి గుర్తింపును ఇవ్వడం; (2) బ్యాంకు రుణావసతి కల్పించడం; ( 3 ) ముడిసరుకు సేకరణకు సహకారం; (4) ఏకగవాక్ష విధానంలో రిజిస్ట్రేషన్; (5) సమాచార ప్రసరణ (ఇన్ఫోమీడియరీ) సేవలు (6) మార్కెటింగ్ ఇంటలిజెన్స్ సేవలు వాడుకునే అవకాశం కల్పించడం; (7) బిల్ డిస్కౌంటింగ్ సౌకర్యం కల్పించడం; (8) ఎన్ఎస్ఐసీ మౌలికసదుపాయాలు:

i. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ హాల్, ii. ఐటీ ఇంక్యూబేటర్; iii. ఎగ్జిబిషన్-కం-మార్కెటింగ్ డెవలప్ మెంట్ బిజినెస్ పార్క్; iv. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ & బిజినెస్ పార్క్‌లు; v. న్యూఢిల్లీలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, వ్యవసాయ, గ్రామీణ పరిశ్రమల విభాగం పథకాలు;

(1) ప్రధానమంత్రి ఉపాధి హామీ కార్యక్రమం (PMEGP) (2) చేనేత కార్మికులకు వర్తించే జనశ్రీ బీమా యోజన; (3) మార్కెట్ అభివృద్ధి సహాయ పథకం (MDA), (4) శాస్త్ర, సాంకేతిక పథకం, (5) కోయిర్ ఉద్యమి యోజన, (6) కోయిర్ వికాస్ యోజన.

i. ఎగుమతి మార్కెట్ విస్తరణ, ii. నైపుణ్య అభివృద్ధి & మహిళా కోయిర్ యోజన, iii. ఉత్పత్తులకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి (DPI), iv. కొబ్బరిపీచు పరిశ్రమలో కార్మికులకు వర్తించే వ్యక్తిగత ప్రమాద బీమా; v. పరిశ్రమకు సంబంధించి వాణిజ్య నిర్వహణకు అవసరమైన సేవలు అందించడం (ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ రిలేటెడ్ ఫంక్షనల్ సపోర్ట్ సర్వీసెస్ (TIRFSS), vi. స్థానిక మార్కెట్ అభివృద్ధి పథకం.

(7) ఆస్పైర్ (స్కీం ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూవర్‌షిప్ అండ్ ఆగ్రో-ఇండస్ట్రీ), (8) సంప్రదాయ పరిశ్రమల పునరుజ్జీవన నిధి పునరుద్ధరణ పథకం (Revamped Scheme of Fund for Regeneration of Traditional Industries - SFURTI).

తయారీ రంగంలో నూతన సంస్థలకు సేవల విభాగాల ఏర్పాటు కోసం యువ పారిశ్రామికవేత్తలకు సహాయ పడడానికి "ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (PMEGP)" పేరిట సబ్సిడీతో కూడిన రుణ పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద 2014-16 ఆర్థిక సంవత్సరాల్లో (2016 మార్చి 8వ తేదీవరకు) 1,12,883 ప్రాజెక్టులకు అనుమతి లభించడంవల్ల 8.71 లక్షల మందికి ఉపాధి లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో వినూత్న పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ASPIRE పేరిట ఒక వినూత్న పథకాన్ని 2015లో ప్రారంభించారు. గ్రామీణ వ్యవసాయ రంగాల్లో నూతన ఆవిష్కరణలకు, శైశవదశలో ఉన్న పరిశ్రమల సంరక్షణకు అవసరమైన నూతన సాంకేతిక కేంద్రాలు, ఇంక్యూబేషన్ కేంద్రాల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడానికి వీలుగా ఈ పథకాన్ని రూపొందించారు. శైశవ పారిశ్రామిక సంస్థల సంరక్షణ కోసం ASPIRE పథకాన్ని అమలు చేయడంలో SIDBI సహకారం అందజేస్తుం డడంవల్ల టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్స్ (TBI), లైవ్లిహుడ్ బిజినెస్ ఇంక్యూబేటర్స్ (LBI) తదితర వినూత్న ఆవిష్కరణలకు వీలు కలుగుతోంది

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ కలలను పండించుకునేందుకు చేపట్టే వినూత్న ఆవిష్కరణల కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోవడంలో బ్యాంకుల నుంచి ఎలాంటి ప్రతిబంధకాలు లేకుండా చేసే ఉద్దేశ్యంతోనే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ SIDBI సహకారంతో రుణ హామీ నిధి ట్రస్టును ఏర్పాటు చేసింది. దీనికింద ప్రభుత్వమే నేరుగా హామీ ఇస్తుండడంతో థర్డ్ పార్టీ గ్యారంటీ వంటి హామీలతో అవసరం లేకుండానే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు బ్యాంకుల నుంచి సులువుగా రుణసౌకర్యం పొందవచ్చు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ వివరాలను సులువుగా రిజిస్టర్ చేసుకునేం దుకు వీలుగా ప్రభుత్వం 2015 సెప్టెంబర్‌లో ఉద్యోగ ఆధార్ మెమొరాండాన్ని ప్రకటిం చింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు MSME శాఖ నిర్వహించే ఉద్యోగ ఆధార్ పోర్టల్‌లోకి వెళ్లి http://udyogaadhaar.gov.in తమ వివరాలను సులువుగా నమోదు చేసుకోవచ్చు. ఎలాంటి రుసుము చెల్లించ నక్కరలేకుండా ఎన్నిసార్లయినా తమ

వివరాలు నమోదు చేసుకొనే అవకాశం ఉంది. ఈ వివరాలన్నింటికి స్వయం ధ్రువీకరణ చాలు. ఇతరుల సిఫార్సులు అవసరం లేదు. ఈ పోర్టల్ లో ఇప్పటికే 4.17 లక్షలమందికి పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వివరాలను నమోదు చేసుకున్నారు.

MSMEలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్య తమ వస్తుసేవలను మార్కెటింగ్ చేసుకోవడమే. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల వస్తుసేకరణలో ఎక్కువ భాగం MSMEs ల వస్తుసేవలకే ప్రాధాన్యం లభిస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుతం కూడా ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగంలోని సంస్థలు మరో మూడేళ్ళ వరకు తమ వస్తుసేకరణ ప్రక్రియలో కనీసం 20 శాతం MSMEs ల నుంచే కొనుగోలు చేయాలనీ 2012 ఏప్రిల్ ఒకటో తేదీన ఆదేశాలు జారీ చేసింది. ఈ మొత్తం సేకరణలో 4 శాతం ప్రత్యేక విధానంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల నుంచి వచ్చినవారు నిర్వహించే సంస్థల నుండి సేకరించాలని ప్రత్యేకమైన లక్ష్యాన్ని నిర్దేశించింది.

భారతదేశ తయారీ పరిశ్రమల మధ్య పోటీతత్వాన్ని మెరుగుపర్చడానికి, "నేషనల్ మాన్యుఫాక్చరింగ్ కాంపిటీటివ్ నెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. MSMEE ల నాణ్యమైన వస్తూత్పత్తి సేవల పోటీ పథకం కింద మొత్తం శ్రేణిలో మరింత పోటీతత్వాన్ని పెంచడానికి అవకాశం కలుగుతుంది. QMS/QTT పోటీల పథకాల కింద 2016 జనవరి 31 వరకు 43.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొత్తం 52 కార్యక్రమాలు నిర్వహించారు.

MSME లను అభివృద్ధి చేసే కృషిలో భాగంగా MSME మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 18 సాంకేతిక కేంద్రాలను నెలకొల్పింది. ఉత్పత్తి రంగాల్లో ఎప్పటి కప్పుడు వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి అవసరమైన మానవ వనరులను అభివృద్ధి చేయడమే ఈ సాంకేతిక కేంద్రాల ప్రధాన ఉద్దేశ్యం. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఈ కేంద్రాలు కూడా శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నాయి. అంతే గాక ఈ కేంద్రాలు భారతీయ పరిశ్రమలకు అవసరమైన డైయింగ్ తయారీలో బాగా శిక్షణ పొందిన కళాకారులను తయారు చేయడం ద్వారా అమూల్యమైన సేవలు అందించగ లుగుతున్నాయి.

MSME రంగంలో అభివృద్ధిని నిరంతరం కొనసాగించేందుకు వీలుగా ఖాయిలాపడిన యూనిట్లను పునరుద్ధరిం చడం కోసం 29.05.2015 నాడు మరో నోటిఫికేషన్ జారీ చేసింది. "ఫ్రేమ్ వర్క్ ఫర్ రివైవల్ అండ్ రీహాబిలిటేషన్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్" పేరిట విడుదలైన ఈ నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా ఖాయిలా పడిన MSMEలను పునరుద్ధరించడం, పునరా వాసం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభిస్తుంది.

ప్రధానమంత్రి 2015 ఆగస్టు 15న "స్టాండ్ అప్ ఇండియా" కార్యక్రమాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, తెగకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహి స్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిం చడం, కొత్త పరిశ్రమల స్థాపనకు చేయూత నివ్వడం వంటి కార్యక్రమాలద్వారా పారిశ్రామిక ప్రగతికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడమే "స్టార్ట్ అప్ ఇండియా" పథకం ప్రధానోద్దేశ్యము. తయారీ రంగంలో ప్రారంభదశలో ఉన్న పరిశ్రమలను ప్రోత్సహించడానికి పూర్వానుభవ / టర్నోవర్ వంటి అంశాలలో మాత్రం మినహాయింపులు కల్పించినప్పటికీ నాణ్యత ప్రమాణాలు లేదా సాంకేతిక ప్రమాణాల విషయంలో ఎలాంటి సడలింపులు వీలు కల్పించలేదు. అంతే గాకుండా భారత దేశంలో తయారీ రంగంలో ప్రారంభ దశలోని పరిశ్రమలు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు తమకు అప్పగించిన కార్యక్రమాలను పూర్తి చేయవలసి ఉంటుంది.

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన చాలా దేశాలు వృద్ధుల జనాభాతో ఆర్థికంగా కూడా కుంగిపోయే ప్రమాదాలు ఉండగా 2020 నాటికి అతి చిన్న వయసు కలిగిన వారు ఎక్కువగా ఉన్న యువ దేశాలలో భారత్ అగ్రగామిగా నిలుస్తుంది. అందువల్ల యువతపై పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఎంతో ఉంది. భారత దేశంలోని జనాభాలో 63 శాతం యువశక్తి ఉండడం వల్ల వారికి తగిన ఉపాధి, జీవనోపాధి కల్పించడానికి స్వయం ఉపాధి పథకాలు అవసరమవు తాయి. అత్యంత ఉత్సాహవంతమైన, గతిశీల యువతనే దేశానికీ అత్యంత విలువైన మానవ వనరులు గాను, ఆస్తులుగాను మిగిలిపోతారు. అందువల్ల దేశ భవిష్య నిర్మాణంలో కీలకపాత్ర పోషించవలసి యువతకు చక్కటి పోషణతోబాటు, తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అవసరం.

**ni-msme పాత్ర :**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద NI-MSME ను మొదట 1960లో న్యూఢిల్లీలో సెంట్రల్ ఇండస్ట్రీ ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (CIETI) గా ఏర్పాటు చేశారు. ఇది ఇబ్బందికరమైన పాలనాపరమైన నియమ నిబంధనలను, నియంత్రణలకు అతీతంగా చిన్న సంస్థల ను ప్రోత్సహించడంలో కీలక పాత్రను పోషిస్తుంది. అందువలన 1962లో ఈ సంస్థను హైదరాబాదుకు తరలించి చిన్న పరిశ్రమల పొడిగింపు శిక్షణ (SIET) సంస్థ గా పేరుకూడా మార్చారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సుప్రసిద్ధ సంస్థ

నిర్వహణ కోసం ప్రత్యేక పాలక మండలిని నియమించారు. రెండు దశాబ్దాల తరువాత జాతీయ స్థాయి సంస్థగా ఆవిర్భవించిన ఈ సంస్థ పేరును రెండు దశాబ్దాల తర్వాత నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్మాల్ ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రైజెస్ అండ్ ట్రైనింగ్‌గా మార్చారు. ఆ తర్వాత 2007లో తర్వాత నామకరణం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక సంస్థల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నోడల్ శిక్షణ, పరిశోధన, సలహాల విభాగానికి మార్చారు. అప్పటి నుండి నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ పేరుతో నోడల్ సంస్థగా స్వీయ నిధులతో స్వయంప్రతిపత్తిగల సంస్థగా రూపొందింది.

**విధి నిర్వహణ :**

సామర్థ్య నిర్మాణం : MSME సెక్టార్‌కు సంబంధించి ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ / మైక్రోలాబ్, ఎంటర్‌ప్రైజ్ డెవలప్మెంట్ అండ్ మేనేజ్మెంట్ అంశాలపై శిక్షకులకు శిక్షణ (TOT/ మాస్టర్ ట్రైనర్స్), జాతీయ EDMలలో సామర్థ్య నిర్మాణానికి తగిన మద్దతు అందించడానికి జాతీయ స్థాయిలో వనరుల అభివృద్ధికి CFCలను స్థాపించి వాటి నిర్వహణపై క్లస్టర్ స్థాయిలలో SPVల కోసం అనుకూలమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**సమాచార పంపిణీ & జ్ఞాన సంపద నిర్వహణ :**

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల పుస్తక సంఖ్య (ఐఎస్.బిఎస్) కలిగిన "SEDME" (స్మాల్ ఎంటర్ ప్రైజస్ డెవలప్ మెంట్ అండ్ మేనేజ్‌మెంట్) పత్రిక నిర్వహణ, ఆన్‌లైన్ కోర్స్‌ల నిర్వహణ, MSME పథకాలకు సంబంధించి వివిధ అంశాలపై క్రమం తప్పకుండా ఇంగ్లీష్, హిందీ తదితర అధికార భాషలలో ప్రచురణలు వెలువరించడం, MSMEకి సంబంధించి తాజా వార్తలు, సమాచారంతో పోర్టల్ నిర్వహించడం, సముదాయంలోని లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. MSME మంత్రిత్వశాఖ చేపట్టిన అన్ని పథకాలకు సంబంధించిన ప్రాజెక్ట్‌ల పూర్వాపరాలు, వాటివల్ల ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కలిగే లాభాలు వివరించడంతోబాటు గూగుల్ స్టోర్స్‌లో ఆన్ లైన్ అప్లికేషన్‌ను అందుబాటులో ఉంచారు.

**అంతర్జాతీయ సహకారం :**

వ్యవసాయేతర రంగాల్లో జీవనోపాధి కల్పించడంపైన, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అభివృద్ధి మీద, MSME రంగంలోని వివిధ అంశాలకు సంబంధించి అంతర్జాతీయ సంస్థల సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు పదివేలమంది విదేశీయులకు MSMEలకు సంబంధించి వివిధ కోణాలలో శిక్షణ ఇచ్చారు.

**నెట్‌వర్కింగ్:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో MSME సెక్టారుకు సంబంధించి వివిధ కమిటీలలో ప్రాతినిధ్యం వహించడంతోపాటు, COWE, ALEAP, DICCI మొదలైన MSME సంఘాలను ప్రోత్సహించి బలోపేతం చేస్తున్నారు. అంతేగాకుండా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా NIMSMEకి రాష్ట్రస్థాయి బ్యాంకింగ్ కమిటీలో సభ్యత్వం లభించింది. WTC, BMOs, రాష్ట్ర ప్రభుత్వాలు, పారిశ్రామిక సంఘాలు, తదితరులు నెట్‌వర్కింగ్ ద్వారా లబ్ది పొందగలుగుతున్నారు.

**సమూహాల గుర్తింపు :**

సామూహిక కార్యక్రమాలు, అభివృద్ధి, సాంకేతికాభివృద్ధి, క్లస్టర్ ప్రోగ్రామ్స్, డెవలప్ మెంట్, టెక్నాలజీ అప్-గ్రేడింగ్, పి-పి-పి (ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల) భాగస్వామ్యం పద్ధతిలో సహకార ఆర్థిక సంస్థల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు యివ్వడం, వివిధ సమూహాల మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థలను (SPV) ఏర్పాటు చేయడంతో కీలకమైన పాత్ర నిర్వహించడం, భాగస్వామ్య సంస్థల సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి మంచి ఫలితాల కోసం తగిన సాంకేతికాభివృద్ధికి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ ఉంటారు.

**బ్రతుకుతెరువు కోసం ప్రారంభ వ్యాపారం :**

జీవనోపాధి వ్యాపారం కలయికతో ప్రారంభమవుతుంది. వ్యాపార పరిభాషలో దీన్నే శుభసూచకమైన ''ట్రేడ్ ఆఫ్ ఎయిట్స్"గా పిలుచుకుంటారు. ప్రారంభ దశలో తలోచేయి వేయడం వల్ల వ్యాపారి నిలదొక్కుకున్న తర్వాత తన సమర్థతతో విస్తరణ చేపట్టవలసి ఉంటుంది. ఇది వ్యవస్థాపకుడిగా నిలదొక్కుకునేంత వరకు తగిన జీవనోపాధి కల్పిస్తుంది. ni.msme ఒక బ్యాంకు, మరో బ్యాంకు అనుసంధానాలతో మొత్తం మీద ఆర్థిక లావాదేవీలు సంతృప్తస్థాయికి చేర్చేందుకు ప్రయత్నిస్తుంది.

ఈ సంస్థ 2015-16 వరకు 14,034 కార్యక్రమాలను నిర్వహించి 4,62,393 మందికి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చింది. శిక్షణ పొందినవారిలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే గాక ప్రస్తుత వ్యాపార వేత్తలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు కూడా ఉన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ 1976 నుంచి నిర్వహిస్తున్న ఐటీఈసీ (ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్) కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చెందుతున్న 142 దేశాలకు చెందిన 9,450 మంది కార్యనిర్వహణాధికారులకు శిక్షణ ఇవ్వడమేగాక వివిధ దేశాలకు చెందిన 909 ప్రాజెక్టులపై పరిశోధనలు నిర్వహించి అధ్యయన నివేదికలను సమర్పించింది. ఇలాంటి కృషిని కొనసాగిస్తూనే ఉంటుంది. ■

# నాణ్యత దిశగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ అడుగులు

– జతీందర్ సింగ్

**సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశ ఆర్థికాభివృద్ధిని సాధించడంలో కీలకపాత్ర వహిస్తాయి. తక్కువ పెట్టుబడితో, స్థానిక వనరులను వినియోగించుకుంటూ, స్థానిక శ్రామికులకు ఉపాధి కల్పిస్తాయి. ప్రస్తుతం విశ్వ ఫ్యాక్టరీగా పేరొందిన చైనాలో మొత్తం ఎగుమతుల్లో 68 శాతం పైగా ఈ పరిశ్రమలు వాటా కలిగి ఉన్నాయి. మనదేశం నుంచి కూడా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వెన్నెముకగా మారనున్నాయి. వచ్చే దశాబ్దానికి 8 నుంచి 10 శాతం వృద్ధి రేటు సాధించేందుకు ఈ రంగం దోహదం చేస్తుంది.**

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మన దేశంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది. మార్కెట్లో డిమాండ్ ఇందుకు దోహదం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వ్యాపార పోటీని తట్టుకొని నిలవాలన్నా, ఇతర దేశాలకు ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం పొందాలన్నా నాణ్యతా ప్రమాణాలు అనేవి అత్యున్నత స్థాయిలో ఉండాలి. అప్పుడే విపణిలో మన దేశీయ సంస్థలు పోటీలో నిలబడతాయి. మనదేశంలోని పారిశ్రామిక రంగంలో మెజారిటీ వాటా చిన్న మధ్య తరహా పరిశ్రమలదే, ఉపాధి అవకాశాలు కూడా ఈ రంగం నుంచే ఎక్కువగా లభిస్తున్నాయి. దేశీయ జీడీపీలో చిన్న మధ్యతరహా పరిశ్రమల వాటా దాదాపు 8 శాతం. దేశీయ తయారీ రంగంలో 45 శాతం, అలాగే ఎగుమతుల్లో 40 శాతం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలదే వాటా ఉండటం విశేషం. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ రంగంలోని పరిశ్రమలకు ప్రోత్సాహం అందించేందుకు అనేక పథకాలను ఆర్థిక వనరులను కల్పించింది. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మహిళా పారిశ్రామికవేత్తలను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు చేసేలా ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునందిస్తున్నాయి. తద్వారా కింది స్థాయి నుంచి ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి.

ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వాణిజ్య వాతావరణం రూపొందుతోంది. ముఖ్యంగా దేశ స్థూల, సూక్ష్మ ఆర్థిక వ్యవస్థలో మార్పు వస్తోంది. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు సమ్మిళిత వృద్ధికి సాధనాలు. స్థానిక ప్రజల నైపుణ్యాలు చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తుల వల్ల వెలుగులోకి వస్తాయి. అనేక కుటుంబాలు ఈ పరిశ్రమల మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. ప్రధానంగా వాతావరణ సంబంధ నిరుద్యోగం అధికంగా ఉన్న వ్యవసాయరంగ శ్రామికులకు వ్యవసాయ పనులు లేని సమయాల్లో చిన్న పరిశ్రమలు వృత్తులను కల్పించడం ద్వారా వారి ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తున్నాయి.

చిన్న తరహా పరిశ్రమల ఎగుమతుల్లో కీలక పాత్ర వహిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా జరిగే ఎగుమతుల్లో 40 శాతం వాటా ఈ రంగానిదే. దీనివల్ల అంతర్జాతీయవాటాను ఎదుర్కోడానికి అధిక విదేశీమారక ద్రవ్యం


సీనియర్ సెక్రటరీ, పంజాబ్, హర్యానా, ఢిల్లీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, న్యూఢిల్లీ.
E-mail: jatinder@phdcci.in

సంపాదించడానికి వీలవుతుంది. అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తున్న ఆభరణాలు, రెడీమేడ్ దస్తులు చిన్న పరిశ్రమల ఉత్పత్తులే. ఈ పరిశ్రమల ద్వారా ఎక్కువగా హస్తకళలు ఉత్పత్తులు తయారవుతున్నాయి కాబట్టి ఇవి పర్యావరణ హితమైనవి. దీనివల్ల రానున్న కాలంలో ఎగుమతులు విస్తరించడానికి వీలవుతుంది.

స్థానికంగా లభ్యమయ్యే వనరులను అభిలషణీయమైన స్థాయిలో చిన్న పరిశ్రమలే వినియోగించుకోగలవు. దీనివల్ల అల్ప వినియోగం, దుర్వినియోగం జరగదు. అంతేగాక స్థానిక సంస్కృతీ సంప్రదాయాలకు చిన్న పరిశ్రమల ఉత్పత్తులే ప్రతిరూపాలు. చిన్న పరిశ్రమలు స్థానిక సంస్కృతులను పరిపోషిస్తాయి.

మూలధనం కొరత, శ్రామికశక్తి అధికంగా గల భారతదేశంలో పెద్ద పరిశ్రమలతో పోలిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తూ, ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఈ రంగం దోహదం చేస్తుంది. విభిన్న రకాల నిరుద్యోగాలను ఎదుర్కొంటున్న దేశంలో ఉద్యోగకల్పనలో ఈ పరిశ్రమలు ముఖ్య భూమిక వహిస్తున్నాయి. 1960 నుంచి ఈ రంగం యూనిట్ల సంఖ్య ఏటా 4.4 శాతం వృద్ధి రేటుతో, 4.6 శాతం ఉపాధి కల్పన వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతూనే ఉంది.

చిన్న తరహా పరిశ్రమలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా దేశంలో రిజిష్టరు కాని పరిశ్రమల్లో సూక్ష్మ పరిశ్రమలే ఎక్కువగా ఉన్నాయి. ఇది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో నెలకొని, పురాతన సాంకేతిక విధానాలు తక్కువ మొత్తంలో సంస్థాగత రుణ సదుపాయం పొందుతున్నాయి. ఈ విధంగా అధిక మొత్తంలో ఉన్న రిజిష్టరుకాని పరిశ్రమలను రిజిష్టరు రంగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ పరిశ్రమలు ప్రధానంగా పరపతి కొరతను ఎదుర్కొంటున్నాయి. సంస్థాగత రుణాలు పొందలేక అధిక వడ్డీలకు ప్రయివేటు వ్యక్తులను ఆశ్రయిస్తున్నాయి. దీనివల్ల ఉత్పాదన వ్యయం పెరిగి నష్టాలపాలు అవుతున్నాయి.




అనేక పరిశ్రమలు మౌలిక వసతుల కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి, ఇంధనం, రోడ్లు, భవనాలు సరిపడినంతగా లేవు. అందువల్ల ఉత్పత్తి ఆశించినంత స్థాయిలో జరగడంలేదు. పెద్ద పరిశ్రమల నుంచి మరియు విదేశీ ఉత్పత్తుల నుంచి ఈ పరిశ్రమలు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయి. ధరల పరంగా వస్తువుల నాణ్యత పరంగా చిన్న పరిశ్రమలు తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలు చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు ఒక సవాలుగా పరిణమిస్తున్నాయి. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ తగు సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖ అయిన సూక్ష్మ, చిన్న, మధ్య మంత్రిత్వ విభాగం ఆయా పరిశ్రమల అభ్యున్నతి కొరకు నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు పలు సర్టిఫికేషన్ కార్యక్రమాలను ప్రారంభిం చింది. ఈ సర్టిఫికేషన్ కార్యక్రమాల ద్వారా లభించే ఉపలబ్ది పలు రకాలుగా ఉన్నాయి.

- గుర్తింపు, బ్రాండింగ్
- క్రమానుగత పురోగతి
- నైపుణ్యాభివృద్ధి
- ఆత్మవిశ్వాసం
- సిబ్బంది వ్యవహారాల్లో పురోభివృద్ధి

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కేంద్రప్రభుత్వం అందిస్తున్న పలు ధృవీకరణ కార్యక్రమాలు ఇలా ఉన్నాయి.

**నేషనల్ మాన్యుఫాక్చరింగ్ కాంపిటీటివ్‌నెస్ ప్రోగ్రాం (ఎఎంసీపీ) :**

ఈ స్కీం కింద కేంద్రప్రభుత్వం సాంకేతిక శిక్షణా తరగతులు వృత్తి నైపుణ్యాలను పెంపొందింపచేస్తుంది. మినీ టూల్ రూం, డిజైన్ క్లినిక్, మార్కెటింగ్ సపోర్ట్ వంటి విభాగాల్లో శిక్షణ అలాగే సర్టిఫికేట్‌లను సైతం కేంద్రం సదరు మంత్రిత్వశాఖ చేత జారీ చేస్తుంది.

**టెక్నాలజీ అండ్ క్వాలిటీ అప్‌గ్రెడేషన్ సపోర్ట్ టు ఎంఎస్‌ఎంఈ :**

ఈ స్కీం కింద పరిశ్రమల్లో క్వాలిటీ అప్‌గ్రేడేషన్ కార్యక్రమాలను అభివృద్ధి చేస్తుంది. ముఖ్యంగా ఈ స్కీం కింద నైపుణ్య మెళకువలు, నిధుల నిర్వహణ, అలాగే క్లీన్ మెకానిజం వంటి కార్యక్రమాలు రూపొందిస్తారు.

**జెడ్ (జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్) :**

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగంలో జెడ్ సర్టిఫికెట్ కొత్త ఉత్పత్తుల ప్రక్రియ, మార్కెట్‌ను విస్తరిం చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పర్యావరణంపై అతి తక్కువ ప్రభావం చూపుతూ నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం దీని ప్రధాన ఉద్దేశం. జెడ్ పథకం కింద ప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం దేశంలోని సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏడాది ఉత్పత్తులను పరిశీలిస్తారు. వాటి ఆధారంగా ప్లాటినం, డైమండ్, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ రేటింగ్స్ ఇస్తారు. ప్లాటినం రేటింగ్స్ వచ్చిన పరిశ్రమ ప్రపంచస్థాయి ప్రమాణాలు పాటిస్తున్నట్లు పరిగణిస్తారు.

రేటింగ్ విధానం ద్వారా పనితీరులో మార్పుతో పాటు ఉత్పత్తుల క్వాలిటీ కూడా పెరుగుతుంది. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను జాతీయ మానిటరింగ్ అలాగే జెడ్ పథకం అమలు చేసేందుకు బాధ్యులుగా కేంద్రం కేంద్రం నియమించింది. దీనికై క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సుమారు 22000 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు బ్రాంజ్ రేటింగ్ ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తుంది.

**నైపుణ్య సర్టిఫికేషన్లు - ఐఎస్ఓ సర్టిఫికేషన్ :**

ప్రపంచవ్యాప్తంగా ఐఎస్ఓ సర్టిఫికేషన్ అత్యంత ఆదరణ పొందింది. ఐఎస్ఓ 9000, ఐఎస్ఓ 9001 వంటి ప్రమాణాలు ఉత్పత్తుల నాణ్యత అలాగే తయారీకి ప్రోత్సాహంతో పాటు బ్రాండింగ్‌ను అందిస్తాయి. అలాగే ఎగుమతులకు ఈ సర్టిఫికేషన్ ఎంతో అవసరం. కంపెనీ స్టాండర్డ్స్ అలాగే సిబ్బంది నాణ్యతను పెంచేందుకు ఈ సర్టిఫికేషన్ తోడ్పడుతుంది. అంతర్జాతీయంగా పేరున్న ఈ సర్టిఫికేషన్స్ కోసం ఏజెన్సీలు అందుబాటులో ఉన్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాయిని పెంచేందుకు ఇది ఎంతో అవసరం

**సర్టిఫికేషన్ పొందే విధానం**

అంతర్జాతీయ, దేశీయ నాణ్యతా ప్రమాణాలైన ఐఎస్ఐ, జీఎంపీ, హాల్‌మార్క్, డబ్ల్యుహెచ్‌వో సర్టిఫికేషన్లు పొందేందుకు అందుబాటులో ఉన్నాయి.

- సర్టిఫికేషన్ పొందేందుకు సదరు ఏజెన్సీ నుంచి ఫీ వసూలు చేస్తారు.
- ఇండస్ట్రీస్ కమీషనరేట్ నుంచి అనుమతి పొందిన పారిశ్రామిక విధానం అమల్లోకి తేవాల్సిన అవసరం ఉంది.
- నాణ్యతా సర్టిఫికేషన్ కోసం అవసరమైన పరీక్షలు, అలాగే ఇతర ఖర్చులను సంస్థ భరించాల్సిన ఉంటుంది.
- కన్సల్టింగ్ ఫీజు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.
- కంపెనీ స్థాపన, స్వభావం, ఉత్పత్తి నాణ్యత, అకౌంటింగ్ నిర్వహణ, నిల్వ, మార్కెటింగ్, హెచ్.ఆర్ విభాగం ఇలా పలు అంశాలను పరిగణలోకి తీసుకొని సర్టిఫికేషన్లను జారీ చేస్తారు.

**నాణ్యతా ప్రమాణాల కోసం పలు పథకాలు అందుబాటులో ఉన్నాయి.**

**1. ఈఆర్‌పీ విధానం:**

ఆర్థిక లావాదేవీల్లో మ్యానువల్ పద్ధతికి పూర్తిగా స్వస్తిపలికి ఈఆర్‌పీ (ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) విధానం అమలు చేయడం. దీనివల్ల పారదర్శకతకు ఆస్కారం ఏర్పడింది. ఈఆర్పీ సర్వీసుల కోసం ఇండస్ట్రీస్ కమిషనరేట్ నుంచి సుమారు రూ.50 వేల వరకూ తోడ్పాటు లభిస్తుంది.

**2. ఐఎస్ఓ సర్టిఫికేషన్:**

ప్రస్తుతమున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు క్వాలిటీ సర్టిఫికేషన్‌కయ్యే ఖర్చులో రూ. 50వేలకు మించకుండా 50% రాయితీ. ఐఎస్ఓ-9000, బీఐఎస్ నాణ్యత ప్రమాణాల ధృవీకరణ పత్రం కోసం రూ.50 వేల వరకు సమకూరుస్తారు. ఉత్పత్తుల నాణ్యత విషయంలో బహుళజాతి కంపెనీలతో పోటీపడాలనేది దీని ముఖ్య ఉద్దేశం.

**3. ఇతర జాతీయ, అంతర్జాతీయ సర్టిఫికేషన్లు**

ప్రస్తుతమున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు క్వాలిటీ సర్టిఫికేషన్‌కయ్యే ఖర్చులో రూ.5 లక్షలకు మించకుండా 50 శాతం రాయితీ కేంద్రం ఇస్తుంది. ఐఎస్ఐ, జీఎంపీ, హాల్‌మార్క్, డబ్ల్యుహెచ్‌వో సర్టిఫికేషన్లు పొందేందుకు ఈ స్కీం అందుబాటులో ఉంది.

**ముగింపు**

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఆర్థికాభివృద్ధిని సాధించడంలో కీలకపాత్ర వహిస్తాయి. తక్కువ పెట్టుబడితో, స్థానిక వనరులను వినియోగించుకుంటూ, స్థానిక శ్రామికులకు ఉపాధి కల్పిస్తాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశమైన జపాన్ ఈ పరిశ్రమల సహాయంతోనే గణనీయమైన అభివృద్ధిని సాధించగలిగింది. ప్రస్తుతం విశ్వ ఫ్యాక్టరీగా పేరొందిన చైనాలో మొత్తం ఎగుమతుల్లో 68 శాతం పైగా ఈ పరిశ్రమలు వాటా కలిగి ఉన్నాయి. మనదేశం నుంచి కూడా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వెన్నెముకగా మారనున్నాయి. వచ్చే దశాబ్దానికి 8 నుంచి 10 శాతం వృద్ధి రేటు సాధించేందుకు ఈ రంగం దోహదం చేస్తుంది. ■


**యోజన చందా ఆన్‌లైన్‌లో**

భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Divistion వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/-, రెండు సంవత్సరాలకు రూ. 430/-, మూడు సంవత్సరాలకు రూ. 610/-లు.

*సీనియర్ ఎడిటర్*

# ఎంఎస్ఎంఈలకు పెట్టుబడుల సవాళ్లు

- అనిల్ భరద్వాజ్




**కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక (2016-17) అంచనాల మేరకు దేశవ్యాప్తంగా ఈ రంగంలోని పరిశ్రమల సంఖ్య 5.13 కోట్లు కాగా, ఇవి 11.1 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించాయి. దేశంలో ఏటా కోటిమందికి ఉపాధి అవకాశాలు కల్పించడమనే సవాలును ఎదుర్కొనాల్సిన పరిస్థితులలో భారత బ్యాంకింగ్, ద్రవ్య వ్యవస్థలలో సంస్కరణలను మరింత లోతుకు విస్తరించడానికి ఇంతకన్నా మించిన తరుణం మరొకటి లేదు. సేవా ప్రదాతలే వినియోగ దారుల వెంటబడేలా టెలికం రంగంలో తెచ్చిన విప్లవాన్నే బ్యాంకింగ్ రంగంలోనూ తేవాల్సిన అవసరముంది.**

ప్రపంచంలోని అనేక ఆర్థిక వ్యవస్థలకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లను వెన్నెముకగా పరిగణిస్తారు. సమాజంలోని సామాజిక-ఆర్థిక, రాజకీయ, సాంకేతిక కోణాల్లో అపారమైన వీటి పాత్ర ఏమిటో ప్రతి ఒక్కరికీ తెలిసిందే. అయితే, ఏ దేశంలోనైనా ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహాయం అందుబాటులో అంతులేని అవరోధాలు ఉన్నాయన్న వాస్తవంతో అందరూ ఏకీభ విస్తారు. వర్ధమాన దేశాల్లో ఎదురయ్యే ఇబ్బందుల స్థాయిలో కొంత తేడా ఉన్నప్పటికీ ఎంఎస్ఎంఈలకు నిధుల కొరత ఉందన్నది పూర్తిగా నిజం. ప్రపంచవ్యాప్తంగా అధికారిక, అనధికారిక ఎంఎస్ఎంఈలకు రుణ పరపతి వ్యత్యాసం 3.9 ట్రిలియన్ డాలర్లని ఐఎఫ్‌సీ/మెకిన్సీ అంచనా. ఇందులో 2.1 నుంచి 2.6 ట్రిలియన్ డాలర్ల మేర ప్రవర్ధమాన మార్కెట్ల పరిధిలోనిదే.

### భారత ఎంఎస్ఎంఈలపై విహంగ వీక్షణం

అంతర్జాతీయంగా అధికశాతం దేశాల్లో వ్యాపార పరిమాణం/ఉపాధి కల్పన సామర్థ్యం ప్రాతిపదికగా ఎంఎస్ఎంఈలను నిర్వచిస్తారు. అయితే, భారతదేశంలో మాత్రం (భూమి, భవనం మినహా) కర్మాగారం, యంత్రపరికరాలపై పెట్టుబడి ఆధారంగా నిర్వచిస్తారు.

ఎంఎస్ఎంఈల 4వ గణన (2006-07), ఆరో ఆర్థిక గణన (2013)ల ఆధారంగా కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక (2016-17) అంచనాల మేరకు దేశవ్యాప్తంగా ఈ రంగంలోని పరిశ్రమల సంఖ్య 5.13 కోట్లు కాగా, ఇవి 11.1 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పించాయి. దేశంలో తయారీరంగ ఉత్పత్తికి ఎంఎస్ఎంఈల స్థూల జోడింపు విలువ (జీవీఏ) ఇలా ఉంది:-

అంతేకాకుండా ఎంఎస్ఎంఈలలో 90 శాతం అనధికారిక ఆర్థిక వనరులమీదనే ఆధారపడి ఉన్నాయని ఎంఎస్ఎంఈలపై 4వ గణన స్పష్టం చేసింది. ఏ గణాంకాలను పరిగణనలోకి తీసుకున్నా ఇందులో పెద్దగా తేడా ఏమీ ఉండదు. ఎందుకంటే... ఎంఎస్ఎంఈల రుణావసరాలు డిమాండుకు తగిన విధంగా తీరడంలేదన్నది సుస్పష్టం. ఈ రంగంలో మొత్తం ఆర్థిక అవసరాలు రూ.32.5 లక్షల కోట్లు కాగా, ఇందులో రుణ డిమాండు రూ.26 లక్షల కోట్లు, ఈక్విటీ డిమాండు రూ.6.5 లక్షల కోట్లుగా ఉంది.

సెక్రటరీ జనరల్, భారతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, సంస్థల ఫెడరేషన్, న్యూఢిల్లీ.
E-mail: sg@fisme.org.in

**పట్టిక: ఎంఎస్ఎంఈలకు నిర్వచనం**

| విభాగాలు | ఉత్పత్తి (రూపాయలలో)<br>(కర్మాగారం, యంత్రాలపై పెట్టుబడి) | సేవలు (రూపాయలలో)<br>(ఉపకరణాలపై పెట్టుబడి) |
|---|---|---|
| సూక్ష్మ | 25 లక్షలు మించనిది | 10 లక్షలు మించనిది |
| చిన్న | 25 లక్షలకన్నా ఎక్కువ... 5 కోట్లకు లోపు | 10 లక్షలకన్నా ఎక్కువ... 2 కోట్లకు లోపు |
| మధ్యతరహా | 5కోట్లకన్నా ఎక్కువ... 10 కోట్లకు లోపు | 2కోట్లకన్నా ఎక్కువ... 5 కోట్లకు లోపు |

ఎంఎస్ఎంఈలకు మొత్తం మిగిలి ఉన్న బ్యాంకు రుణ పరపతి రూ.10.34 లక్షల కోట్లు (పట్టిక)గా అంచనా వేయబడింది. ఇది 2 కోట్ల రుణ ఖాతాలలో రూ.11 లక్షల కోట్లకు (మార్చి 2016) పెరుగుతుందని అంచనా. కానీ, దీనికి పూర్తి భిన్నంగా అంచనా వేసిన రుణావసరాలు రూ.26 లక్షల కోట్లు, ఎంఎస్ఎంఈల సంఖ్య 5 కోట్లు కావడం గమనార్హం. అంటే ప్రస్తుత ద్రవ్య పరపతి వ్యవస్థ అతిపెద్ద ఎంఎస్ఎంఈ రంగానికి పూర్తిస్థాయిలో చేరువ కాలేదని తెలుతోంది. అనేక ఎంఎస్ఎంఈలు ఇలా సంస్థాగత ద్రవ్య వ్యవస్థకు వెలుపల ఉండటానికిగల అడ్డంకులేమిటి? ఈ అవరోధాలు ఇటు సరఫరా, అటు డిమాండ్... రెండువైపులా ఉన్నాయన్నది నా వాదన.

**సరఫరావైపు అవరోధాలు**

భారత బ్యాంకింగ్ వ్యవస్థలో 27 ప్రభుత్వరంగ, 26 ప్రైవేటురంగ, 46 విదేశీ, 56 ప్రాంతీయ గ్రామీణ, 1,574 పట్టణ సహకార, 93,913 గ్రామీణ సహకార బ్యాంకులున్నాయి. వీటికితోడు మరికొన్ని సహకార పరపతి సంస్థలున్నాయి. ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలోని ప్రభుత్వరంగ బ్యాంకులు బ్యాంకింగ్ వ్యవస్థలోని 70 శాతానికిపైగా ఆస్తులను నియంత్రిస్తున్నాయి. దేశంలోని ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటు భర్తీకి, రాజకీయ పథకాలకు కేటాయింపుల కోసం, తమకిష్టమైన పథకాలు, ప్రమోటర్లకు నిధులు సమకూర్చడానికి ఈ బ్యాంకులలోని డిపాజిట్లను (ప్రభుత్వ సెక్యూరిటీలు, బాండ్లద్వారా) చేజిక్కించుకుంటాయన్న ఆరోపణ అనాదిగా వినిపిస్తున్నదే. ఈ నేపథ్యంలో...

మొదటిది... బ్యాంకింగ్ వ్యవస్థలో అత్యంత శక్తిమంతమైన పాత్ర పోషించే ప్రభుత్వరంగ బ్యాంకులపై ప్రభుత్వం గట్టి నియంత్రణ కలిగి ఉండటం. ఫలితంగా పోటీ మందగించి అటు బ్యాంకుల యాజమాన్యాలకు, ఇటు ఖాతాదారులకు అభిలషణీయ గరిష్ఠ స్థాయికన్నా తక్కువ ప్రయోజనాలే మిగులుతున్నాయి.

రెండోది... బ్యాంకులు (దేశంలో 20కన్నా ఎక్కువ శాఖలున్న దేశీయ, విదేశీ వాణిజ్య బ్యాంకులు) తమ మొత్తం రుణాల్లో 40 శాతాన్ని 'ప్రాధాన్య రంగాల'కు కేటాయించాలన్న నిబంధన ఉంది. ఈ ప్రాధాన్య రంగాల జాబితాలో వ్యవసాయానికి ఉప-లక్షితంగా 18 శాతం నిర్దేశించబడింది. మిగిలినవాటిలో ఎంఎస్ఎంఈలు, విద్య, గృహనిర్మాణం, ఎగుమతి రుణాలు తదితర

| **ప్రస్తుత ధర వద్ద ఉత్పత్తుల తయారీ** | | | **ప్రాతిపదిక సంవత్సరం 2011-12కుగాను స్థిర ధరవద్ద జీవీఏ/జీడీపీకి ఎంఎస్ఎంఈల జీవీఏ వాటా (శాతం)** | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| సంవత్సరం | ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల తయారీ 1 (రూ.కోట్లలో) | మొత్తం ఉత్పత్తుల తయారీలో ఉత్పత్తుల తయారీ వాటా (శాతం) | ఎంఎస్ఎంఈ తయారీ రంగం | | ఎంఎస్ఎంఈ సేవల రంగం | | మొత్తం | |
| | | | జీవీఏ లో | జీడీపీలో | జీవీఏ లో | జీడీపీ లో | జీవీఏ లో | జీడీపీలో |
| 2011-12 | 2167110 | 33.12 | 6.64 | 6.16 | 25.66 | 23.81 | 32.29 | 29.97 |
| 2012-13 | 2385248 | 33.22 | 6.77 | 6.27 | 26.05 | 24.13 | 32.89 | 30.40 |
| 2013-14 | 2653329 | 33.27 | 6.79 | 6.27 | 26.40 | 24.37 | 33.19 | 30.64 |

ఎంఎస్ఎంఈలకు మొత్తం రుణ పరపతి ప్రవాహం (రావాల్సిన రుణ పరపతి రూ.కోట్లలో)

| సంవత్సరం (చివరి శుక్రవారం నివేదిక) | ప్రభుత్వ రంగ బ్యాంకులు | ప్రైవేటు రంగ బ్యాంకులు | విదేశీ బ్యాంకులు | అన్ని షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు |
|---|---|---|---|---|
| మార్చి 2012 | 5,33,279.29 | 1,24,725.66 | 23,300.71 | 6,81,305.66 |
| మార్చి 2013 | 6,43,525.02 (20.7%) | 1,82,247.82 (46.1%) | 43,251.30 (85.6%) | 8,69,024.14 (27.6%) |
| మార్చి 2014 (తాత్కాలికం) | 7,54,391.07 (17.2%) | 2,46,025.76 (35.0%) | 34,359.17 (–20.6%) | 10,34,775,99 (19.1%) |

**మూలం:** ఆర్‌బీఐ

**గమనిక:** బ్రాకెట్లలోని అంకెలు సంవత్సరాలవారీగా వృద్ధి/పతనాలను శాతాల్లో సూచిస్తాయి)

రంగాలున్నాయి. అయితే, ప్రాధాన్య రంగాల లక్షిత రుణశాతంలో ఎంఎస్ఎంఈలకు ఎలాంటి ఉప-లక్షిత శాతం నిర్ణయించ లేదు. బ్యాంకర్లు లాభదాయకమైనవిగా, సరళ రుణ పరపతికి అర్హమైనవిగా భావించే గృహ నిర్మాణం, విద్యవంటి రంగాలతో సమానంగా సాంకేతిక పరిజ్ఞానం కూడా వాటికి అవసరం. ఈ నేపథ్యంలో పారిశ్రామిక రుణ అవసరాలు తీర్చడం కోసం ఐడీబీఐ, ఐసీఐసీఐ వంటి ప్రత్యేక సంస్థలు 1950, 60 దశకాలలో పెద్దసంఖ్యలోనే సృష్టించబడ్డాయి. కాగా, 1991కి ముందు పెద్ద ప్రాజెక్టులకు పరుస్తూ విలీనం కావడం, తామే వాణిజ్య బ్యాంకులుగా రూపు మార్చుకోవడం వంటి పరిణామాలు సంభవించాయి. ఇక చాలా ఎస్ఎఫ్‌సీలు మూతపడ్డాయి.

అయితే, బ్యాంకులకు ఓ సమస్య

ఎంఎస్ఎంఈల స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్పీఏ)
(మిగిలి ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు రూ. కోట్లలో; ఎన్పీఏలు శాతాలలో)

| సంవత్సరం (చివరి) శుక్రవారం నివేదిక) | ప్రభుత్వ రంగ బ్యాంకులు | ప్రైవేటు రంగ బ్యాంకులు | విదేశీ బ్యాంకులు | అన్ని షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు |
|---|---|---|---|---|
| మార్చి 2012 | 24,272.44 (6.1%) | 1,880.73 (1.7%) | 159.83 (0.7%) | 26,312.99 (5.0%) |
| మార్చి 2013 | 28,575.29 (5.7%) | 2,506.44 (1.6%) | 396.23 (1.3%) | 31,477.96 (4.6%) |
| మార్చి 2014 (తాత్కాలికం) | 38,949.80 (6.3%) | 3,021.63 (1.5%) | 457.36 (1.5%) | 42,428.79 (5.0%) |

**మూలం:** ఆర్‌బీఐ

**గమనిక:** బ్రాకెట్లలోని అంకెలు ఎన్పీఏ శాతాలను సూచిస్తాయి

ఎంఎస్ఎంఈలు పరిగణించబడుతున్నాయి.

మూడోది... పారిశ్రామిక రుణాల విషయంలో రెండు నిర్దిష్ట అంశాలను ఆర్థిక సహాయ సంస్థలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అందులో ఒకటి దీర్ఘకాలం రుణాలివ్వగల సామర్థ్యం.. రెండోది స్థాపన, ఉత్పాదనలకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతోపాటు ఆయా రంగాల వ్యాపార చక్రం-సాంకేతికతలను అర్థం చేసుకోగల పారిశ్రామికాభివృద్ధి ఆర్థిక సహాయ సంస్థలు (దీర్ఘకాలానికి) సాయం అందించేవి. బ్యాంకులు నిర్వహణ మూలధనం (స్వల్పకాలికం) సమకూర్చేవి. రాష్ట్రాల స్థాయిలో రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ (ఎస్ఎఫ్‌సీ) వంటివి ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహాయం అందించేవి. సరళీకరణ అనంతరం అనేక అభివృద్ధి పోషక ఆర్థిక సంస్థలు వాణిజ్య బ్యాంకులకు బాటలు ఉంది... అవి స్వల్పకాలిక డిపాజిట్లు స్వీకరిస్తాయిగనుక దీర్ఘకాలిక రుణాలిచ్చేం దుకు సంశయిస్తాయి. దీనివల్ల తమ ఆస్తి-అప్పుల పరిస్థితి ప్రమాదంలో పడుతుందని శంకిస్తాయి. పైపెచ్చు రంగాలవారీ సంక్లిష్టతలను విశ్లేషించగల సాంకేతిక నైపుణ్యం వాటికి లేదు. కాబట్టి పారిశ్రామిక ప్రాజెక్టుల వ్యవస్థాపకులు పేరుప్రతిష్ఠలున్న వారైతే తప్ప వాటిని

ముప్పుతో కూడినవిగా బ్యాంకర్లు భావించడం సహజం. అంతేగాక కమిటీలద్వారా లేదా సామూహిక రుణ మంజూరుద్వారా ప్రాజెక్టులకు ఆమోదం తెలిపే విధానంవల్ల వైఫల్యంపై బ్యాంకు అధికారవర్గాలను వ్యక్తిగతంగా వెంటాడే పరిస్థితి ఉండదు. కాబట్టి లోకమెరిగిన వ్యాపార కుటుంబాలు, పెద్ద కార్పొరేట్ సంస్థలు ఈ వడపోతను స్వాభావికంగానే అధిగమించగలవు. కానీ, ఎంఎస్ఎంఈల దగ్గరకు వచ్చేసరికి... వ్యవస్థాపకులు తొలితరం వారు కావడం, పెద్దగా పేరుప్రఖ్యాతులున్నవారు కాకపోవడం వల్ల బ్యాంకర్లు తమకు వాటిల్లే ముప్పును కనిష్ఠస్థాయిలో ఉండేలా చూసుకోవాలని భావిస్తారు. ఆ మేరకు రుణాలచ్చేందుకు ఆస్తుల తాకట్టు లేదా అనుబంధ హామీదారుల పూచీకత్తు వంటివి కోరుతారు. అటువంటివేవీ లేని ఎంఎస్ఎంఈల వ్యవస్థాపకులను దూరం పెడతారు. కొద్దిమంది అనుబంధ హామీలను తీసుకొచ్చినా చాలా సందర్భాల్లో వారు కోరే రుణ పరిమాణానికి సరితూగవు కాబట్టి సదరు ఎంఎస్ఎంఈ పరిమాణాన్నే ఉప-గరిష్ఠ స్థాయికి కుదించుకోవాల్సి వస్తుంది.

ఇదంతా అలా ఉంచితే మన దేశం బాజెల్-II (అంతర్జాతీయ బ్యాంకింగ్ ప్రమాణాలు) నిబంధనలను అమలు చేస్తున్న కారణంగా ఎంఎస్ఎంఈలకు రుణ పరపతి మరింత కష్టతరమైంది. ఈ నిబంధనల నేపథ్యంలో రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల మేరకు తమ కార్యకలాపాల వల్ల వాటిల్లే ముప్పును తట్టుకునేందుకు బ్యాంకులు, ఆర్థిక సహాయ సంస్థలు 'తగినన్ని' నగదు నిల్వలను నిర్వహించాల్సి ఉంటుంది. భారీ కార్పొరేట్ రంగానికి రుణమంజూరు ఆస్తులపై ఆధారపడింది కాదుగనుక ఎంఎస్ఎంఈలపై ఆస్తుల ఆధారిత రుణభారం మరింతగా పడింది. అంతేకాకుండా రూ.5 కోట్లకుపైగా రుణం కోరినట్లయితే సదరు సంస్థలకు రుణార్హత నిర్ధారణ సంస్థ (క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ)ల రేటింగ్‌ను వర్తింపజేయాలని రిజర్వు బ్యాంకు ఆదేశించింది. ఇది చాలదన్నట్లు రుణం పొందిన ఎంఎస్ఎంఈలు అసలు లేదా వడ్డీ వాయిదా చెల్లింపు గడువు 90 రోజులకుపైగానే ఉన్నప్పటికీ కేవలం 30 రోజులు దాటినా 'ప్రత్యేక ప్రకటిత ఖాతా' కింద సమాచారం ఇవ్వాలని రిజర్వు బ్యాంకు ఆదేశించింది. ఈ విధంగా ఇలాంటి చర్యలన్నిటి భారాన్నీ ఎంఎస్ఎంఈలు మాత్రమే మోయాల్సి వస్తోంది. చివరగా... అనేక చట్టపరమైన ఉపశమన చర్యలు కాగితంపై అందుబాటులో ఉన్నా ఇటీవలి కాలందాకా ద్రవ్య వ్యాపార సంస్థలు వైఫల్యం పాలైనప్పుడు ఒత్తిడికి లోనైన వాటి ఆస్తుల (కారు, భవనం వంటివి కాకుండా)ను స్వాధీనం చేసుకోవడానికి బ్యాంకులు నానా కష్టాలూ పడాల్సి వచ్చేది. పోనీ, న్యాయపరంగా ముందుకు వెళ్లాలంటే అదొక వ్యయప్రయాసభరిత, సుదీర్ఘ ప్రక్రియ కావడంతో బ్యాంకర్లకు తలప్రాణం తోకకు వచ్చినట్లవుతుంది.

## డిమాండ్‌వైపు అవరోధాలు

ఎంఎస్ఎంఈ అంటేనే నానావిధ పరిశ్రమల సమాహారం. ఇందులో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా విభాగాల అవసరాలు, సవాళ్లు వేటికవే వేర్వేరుగా ఉంటాయి. సూక్ష్మ సంస్థల్లో చాలావరకూ 'అసంఘటితం, గుర్తింపులేనివే.' వాటిలో దాదాపు అన్నీ ఏకస్వామ్య/భాగస్వామ్య సంస్థలే కాబట్టి కంపెనీల తరహాలో అపరిమిత రుణబాధ్యత భారం వాటిపై ఉండదు. ఆమోదిత వాణిజ్య ప్రదేశాలు లభించకపోవడం లేదా వాటిని అందుకోగల శక్తి లేకపోవడంవల్ల వీటిలో అత్యధికంగా అనధికారిక/ఆమోదరహిత పని ప్రదేశాల్లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి. ఈ అనధికారిక స్వభావం వల్ల బ్యాంకులకు అవసరమైన సమాచారం, ఆధారపత్రాలు లభ్యం కాకపోవడంతో ఈ విభాగ పరిశ్రమలు ఆర్థిక సార్వజనీనత సవాళ్లను ఎదుర్కొనాల్సి వస్తోంది. చిన్నతరహా విభాగ పరిశ్రమలలో అధికశాతం పరస్పర (B2B) వ్యాపార లావాదేవీలతో సంఘటితంగా, సవ్యంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి గనుక సూక్ష్మ విభాగంతో పోలిస్తే వీటి పరిస్థితి సాపేక్షంగా మెరుగే. అయితే, ఈ సంస్థలకుగల పెద్ద కొనుగోలుదారుల నుంచి చెల్లింపులలో జాప్యం ఎప్పుడూ ఉండేదే కావడంతో కొత్త వ్యాపారానికి ప్రారంభ మూలధనం సమకూర్చుకోవడం ఒక సమస్య. దీంతోపాటు తగినంత అనుబంధ హామీ లేనందువల్ల భారీ నిర్వహణ మూలధన అవసరాలు తీర్చుకోవడంలో చిన్నతరహా పరిశ్రమలు కష్టాలు ఎదుర్కొంటున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఎంఎస్ఎంఈల రంగంలో మధ్యతరగతికి చెందినవి మధ్యతరహా పరిశ్రమలే. ఇవి సరైన స్థాయిలో నిర్వహించబడుతున్నవి కావడంతో వీటిని అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగల ఉత్తేజకర, వర్ధమాన పరిశ్రమలుగా పరిగణిస్తారు. దురదృష్టవశాత్తూ చిన్నతరహా పరిశ్రమలు ఈ స్థాయికి ఎదగలేని దుస్థితిలో ఉన్నందున భారత దేశంలో మధ్యతరహా పరిశ్రమల సంఖ్య తక్కువగానే ఉంది. దేశంలోని ఎంఎస్ఎంఈ రంగంలో 5 కోట్ల పరిశ్రమలున్నా ఈ భారీ సమూహం నుంచి మధ్యతరగతి వర్గంలోకి ప్రవేశించగల అర్హతలున్నవి కనీసం 25వేలు కూడా లేవంటే అతిశయోక్తి కాదు. అందుకే భారత పరిశ్రమల రంగంలో ఈ పరిస్థితిని తరచూ "మాయమైన మధ్యతరగతి"గా వ్యవహరిస్తుంటారు. బ్యాంకుల చేయూతలో నాణ్యత లోపం, మరికొన్ని ప్రధాన అవరోధాలతో ఈ రంగం కునారిల్లుతోంది. బ్యాంకులు అదనపు అనుబంధ హామీల నిబంధన విధించడం, ఈక్విటీ/సహాయక మూలధనం లభించక పోవడం, విదేశీ వాణిజ్య రుణ పరపతి (ఈసీబీ)సహా విదేశీద్రవ్య రుణాలు అందుబాటులో లేకపోవడం, నిధుల అవసరంలేని సరసమైన రుసుముతో లభించే

బ్యాంకు సదుపాయాలు (బ్యాంకు గ్యారంటీలు, పనితీరు గ్యారంటీ) లభించక పోవడం వంటివి మరికొన్ని అవరోధాలు.

### విధాన ప్రతిస్పందన

ఈ సవాళ్లలో అధికశాతాన్ని విధాన నిర్ణేతలు గుర్తించడమేగాక వాటి పరిష్కారం దిశగా స్పందించారు. ఓ రెండేళ్లుగా సాగుతున్న విధానపరమైన భారీ ఆర్థిక సార్వజనీకరణలో భాగంగా ప్రధానమంత్రి జన్-ధన్ యోజన (PMJDY) వంటి పథకాలు అమలవుతున్నాయి. ఇలా ఊర్ధ్వస్థాన చర్యలతో బ్యాంకులు, బ్యాంకింగ్ రంగం మునుపెన్నడూ బ్యాంకుల ముఖం ఎరుగని, అనధికార రంగానికి చేరువయ్యే పరిస్థితి ఏర్పడింది. బ్యాంకర్లకు అదనపు ఊరట కల్పిస్తూ 'ఎంఎస్ఎంఈల కోసం రుణహామీ నిధి సంస్థ (CGTMSE) ఏర్పాటైంది. తద్వారా అనుబంధ హామీలతో నిమిత్తం లేకుండా అవి రుణం పొందే వీలు కలిగింది. బ్యాంకులిచ్చే రుణంలో 75 శాతానికి ఈ నిధి బీమా కల్పిస్తుంది. తదనుగుణంగా 2015-16 ఆర్థిక సంవత్సరం చివరినాటికి 23,23,673 సంచిత రుణాలపై ఈ నిధి గ్యారంటీ ఇచ్చిన మొత్తం రూ.1,08,991 కోట్లుగా నమోదైంది. దీంతో ఎంఎస్ఎంఈ రంగంలో అత్యున్నత సమాచార విశ్లేషణ కోసం నాలుగు రుణ సమాచార సంస్థలు... సిబిల్ ఈక్విఫిక్స్, ఎక్స్‌పీరియన్, హైమార్క్ ఆవిర్భవించడంతో ఇప్పుడిక 'తగిన శ్రద్ధ' కనబరిచే అవకాశం లభిస్తుంది. ఎంఎస్ఎంఈలు తమ చరాస్తులను నగదుగా మార్చుకోవడానికి సహాయపడేందుకు ఒక వ్యవస్థ ఏర్పాటైంది. ఈ మేరకు ''సెంట్రల్ రిజిస్ట్రీ ఆఫ్ సెక్యూరిటైజేషన్ అసెట్ రికన్‌స్ట్రక్షన్-సెక్యూరిటీ ఇంటరెస్ట్'' (CERSAI) సంస్థ చరాస్తుల నమోదు రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం పొందడానికి చరాస్తులను ఈ రిజిస్ట్రీలో తాకట్టు పెట్టవచ్చు. ముప్పులేని కొత్త రంగాల్లోకి ప్రవేశం లేదా ఉన్న రంగంలోనే విస్తరణ కోసం ఎంఎస్ఎంఈలు ఈక్విటీ మూలధనం పొందటానికి వీలుగా వాటికోసమే ఉద్దేశించిన ఎస్ఎంఈ ఎక్స్ఛేంజిల ఏర్పాటుకు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ లకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇక ఎంఎస్ఎంఈలకు చెల్లింపుల్లో జాప్యం పరిష్కారం కోసం 'ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్' (TReDS) నిర్వహణ నిమిత్తం రిజర్వు బ్యాంకు మూడు సంస్థలకు లైసెన్సులిచ్చింది. ఎంఎస్ఎంఈలు తమ బిల్లులను ఎలక్ట్రానిక్ విధానంలో క్రయ విక్రయాలు చేసుకునేందుకు ఈ వేదికలు 'ఎలక్ట్రానిక్ బిల్ ఫ్యాక్టరింగ్ ఎక్స్ఛేంజిలు'గా వ్యవహరిస్తాయి.

చివరగా.. కీలక వ్యవస్థాగత సంస్కరణలలో 'భారత దివాలా-ఆర్థిక అశక్తత స్మృతి-2016' అత్యంత ముఖ్యమైనది. దీనికింద ఏర్పాటైన బోర్డు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించింది. కార్పొరేట్ (కంపెనీచట్ట పరిధిలోని) సంస్థలకు నియమ నిబంధనలు ఇప్పటికే జారీ అయ్యాయి. వ్యక్తిగత వ్యాపారాల (ప్రధానంగా ఎంఎస్ఎంఈల)కు నిబంధనలు త్వరలో ఖరారు కానున్నాయి. ఖాయిలా పరిష్కారాన్ని వినూత్నం చేసే దిశగా ఐబీఐసీ సిద్ధమైంది. ఒత్తిడిలో ఉన్న ఆస్తులను ఆర్థిక సహాయ సంస్థలు సత్వరం తిరిగి స్వాధీనం చేసుకుని, వినియోగించుకునే వీలు కలుగుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణ, నమ్మకం పాదుకుంటాయి. నిరర్థక ఆస్తుల సమస్య పరిష్కారంలో ఇదొక అద్భుత ప్రభావం చూపడమే మిగిలింది.

### ముందున్న మార్గం

ఆధునిక ఆర్థిక వ్యవస్థ ముఖ్యావసరాలను భర్తీ చేయడంలో ఈ సంస్థల సృష్టి దోహదపడుతుంది. అయితే, ఇవన్నీ అవసరమైన చర్యలే తప్ప సంపూర్ణ చర్యలు కావు. కేన్సర్‌తో బాధపడుతున్న రోగికి విటమిన్లు, ఆరోగ్యకరమైన ఆహారం, తగిన వ్యాయామం అవసరమేగానీ, కేన్సర్ కణాలను కనిపెట్టి, పూర్తిగా నిర్మూలిస్తే తప్ప రోగిని రక్షించడం సాధ్యం కాదు. దేశంలో ఏటా కోటిమందికి ఉపాధి అవకాశాలు కల్పించడమనే సవాలును ఎదుర్కొనాల్సిన పరిస్థితులలో భారత బ్యాంకింగ్, ద్రవ్య వ్యవస్థలలో సంస్కరణలను మరింత లోతుకు విస్తరించడానికి ఇంతకన్నా మించిన తరుణం మరొకటి లేదు. సేవా ప్రదాతలే వినియోగదారుల వెంటబడేలా టెలికం రంగంలో తెచ్చిన విప్లవాన్నే బ్యాంకింగ్ రంగంలోనూ తేవాల్సిన అవసరముంది. బ్యాంకింగ్ రంగంలో భారీ పోటీని సృష్టించే దిశగా ప్రభుత్వం ఆ రంగం నుంచి వైదొలగి ప్రైవేటు రంగానికి దారి ఇవ్వాలి. రెండోది... బ్యాంకుల సంప్రదాయక మధ్యవర్తిత్వ పాత్రకు టెలికం కంపెనీలు, డిజిటల్ ద్రవ్య వేదికలు, అర్థసాంకేతిక సంస్థలు సవాళ్లు విసురుతున్నాయి. ఈ ప్రవర్ధమాన సాంకేతికతలకు అనుగుణంగా మన విధాన స్పందనలు వేగమందుకోవాల్సిన అవసరముంది (మనం, వ్యక్తి నుంచి వ్యక్తి వేదికల గురించి ఐదేళ్లుగా చర్చించుకుంటున్నా ఒక్క అడుగూ ముందుకు పడలేదు). చివరగా పెద్దనోట్ల రద్దు తర్వాత డిజిటలీకరణ వేగపు ఒత్తిడి, వస్తుసేవల పన్ను అమలుతో వాణిజ్య లావాదేవీలన్నీ తనిఖీకి లోబడే ఉంటాయి గనుక ప్రాథమికంగా వ్యాపార నిర్వహణ పరివర్తన చెందుతుంది. జీఎస్టీఎన్ ద్వారా వెల్లడయ్యే భారీ సమాచారమే ఆస్తుల ఆధారిత హామీకన్నా లాభదాయకమైన అనుబంధ (సమాచార ఆధారిత) హామీగా పరిణామం చెంది సంప్రదాయక బ్యాంకింగ్ విధానం ఈ వైపు తలతిప్పిచూసే పరిస్థితులు ఏర్పడతాయనడంలో సందేహం లేదు. ■

విశిష్ట వ్యాసం

# ఖాదీ కమీషన్ చేపట్టిన కొత్త కార్యక్రమాలు


– వి. కె. సక్సేనా


**ఖాదీ డెనిమ్ వంటి ఉత్పత్తుల స్థాయిని పెంచి మార్కెట్ చేయడం కోసం కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో అనేక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ చర్యల వల్ల ఖాదీ వార్షిక అమ్మకాలను 40 కోట్ల రూపాయలకు పెంచాలన్న అంచనాతో పాటు అదనంగా మరో 7.5 లక్షల పని దినాలను కల్పించాలనీ, ఖాదీ పీటర్ ఇంగ్లాండ్ వంటి ఉత్పత్తుల శ్రేణిని అభివృద్ధి చేయాలనీ, వస్త్రాల ఎంపికలో ఖాదీని ముందు వరసలో ఉంచాలని కూడా ఆశిస్తున్నారు.**

**పూర్వవైభవాన్ని పునరుద్ధరించే దిశగా:**

ఖాదీ అనేది ఒక జాతీయ చిహ్నం. గ్రామీణ పరిశ్రమలు మన చారిత్రిక వారసత్వం. ఖాదీ మన జాతీయతకు వాస్తవ రూపం. మన జాతిపితకు అత్యంత ప్రీతిపాత్రమైనది. స్వాతంత్ర్యం వచ్చిన అనంతర పరిణామాల్లో మన నాయకులు కూడా ఖాదీ వారసత్వాన్నీ జాతీయ విలువను గుర్తిస్తూ వచ్చారు. ఖాదీతో పాటు ఇతర ఉత్పత్తుల తయారీ ద్వారా గ్రామీణ సమాజాల్లో స్వీయ సామర్ధ్యాన్ని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా సంస్థలను నెలకొల్పారు. ఆ జాతీయ భావనతోనే ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ (కే.వి.ఐ.సి) కూడా మనుగడలోకి వచ్చింది. స్వయం సమృద్ధి సాధన దిశగా అనేక చర్యలు చేపట్టడానికి ఇది దోహదపడింది. కొంత కాలం ఈ పరిశ్రమలు కొన్ని కుటుంబాలకు జీవనాధారంగా నిలిచాయి. అయితే ఆ తర్వాత అవి స్థిరంగా కొనసాగలేక క్రమంగా మూతపడ్డాయి.

అలా మూతపడ్డ సంస్థలను పునరుద్ధరించాలని కే.వి.ఐ.సి తనకు తానుగా చేపట్టింది. (1) ఒకప్పుడు సమాజానికి సేవ చేసిన ఆ జాతీయ చిహ్నాలు మన మధ్య కనుమరుగవకూడదనీ, (2) అవి ఏ ఉద్దేశ్యంతో స్థాపించబడ్డాయో, అదే ఉద్దేశ్యాన్ని ఇప్పటికీ సమర్ధంగా కొనసాగించేలా చర్యలు తీసుకుంది. తద్వారా ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తమ జీవితాలకు ఒక ఆధారాన్ని పొందటంతో పాటు సంపన్నులవుతారు.

**సేవాపురి (వారణాసి) ఖాదీ ఆశ్రమాన్ని 26 సంవత్సరాల తర్వాత చైతన్య పరచడం :**

* దేశంలో ఒకే గొడుగు కింద 250 సోలార్ చరఖాలు, 25 సోలార్ మగ్గాలతో మొట్టమొదటి యూనిట్.
* ఖాదీ సంబంధ కార్యకలాపాల కోసం మొట్టమొదటిసారిగా ఎస్.సి.ఆర్. నిధులు మంజూరయ్యాయి.
* వారణాసి జిల్లాలో 170 మంది మహిళకు ఉపాధి కల్పించి, ప్రతీ రోజు 200 కిలోల అప్పడాలు తయారు చేసే ప్రప్రథమ లిజ్జత్ పాపడ్ తయారీ కేంద్రం ప్రారంభం.
* తేనే ఉత్పత్తి, శిక్షణ కోసం వంద తెనేటీగల పెట్టెలతో వారణాసిలో మొట్టమొదటి తేనెటీగల కేంద్రం ఏర్పాటు.
* దేశంలోని ఏ ఖాదీ సంస్థలలో కంటే ముందుగా – "ఆశ్రమ్ సాల్ట్" – అనే


చైర్మన్, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ (KVIC), న్యూఢిల్లీ.
E-mail: chairmankvic2015@gmail.com

పేరుతో తినే ఉప్పును తయారుచేసి, ప్యాకింగ్ చేసే మొట్టమొదటి సంస్థ.

* ఈ ప్రాంగణంలో ఐదు వందల మంది మహిళలు, పురుషులు ఉపాధి పొందు తున్నారు. మహిళల్లో చాలా మంది విద్యావంతులు ఉన్నారు.

ఖాదీని ప్రోత్సహించి, ఉపాధి కల్పించడం కోసం, గాంధీ గారి మార్గ దర్శకత్వంలో 1946లో సేవాపురి, వారణాసి గాంధీ ఆశ్రమం నెలకొల్పబడింది. భారత దేశ ప్రప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దీన్ని లాంఛనంగా ప్రారంభించారు. గాంధీ గారు కొంత కాలం ఇక్కడ బస చేశారు. 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఈ సంస్థలో ఐదు వందల మందికి పైగా ప్రజలు పనిచేశారు. ఇది దేశంలో ఒక అత్యుత్తమ ఖాదీ కేంద్రంగా రూపొందింది. అయితే, ఆర్థిక సంక్షోభం మరియు సరైన యాజమాన్యం లేకపోవడంవంటి సమస్యలతో ఈ సంస్థ 1990 సంవత్సరంలో మూత పడింది. ఒక అద్భుతమైన గతానికి శిథిల స్మారకంగా నిలిచిపోయింది.

సెప్టెంబర్ 17వ తేదీ "సేవా దివస్" రోజున – దీని వారసత్వాన్ని పునరుద్ధరిస్తూ – కే.వి.ఐ.సి. ఈ కేంద్రాన్ని పునః ప్రారంభిం చింది. ఖాదీ కార్యకలాపాలను ప్రోత్సహిం చడం కోసం సి.ఎస్ .ఆర్. నిధులను వినియోగించుకోడానికి కే.వి.ఐ.సి. గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్.ఈ.సి)తో చేతులు కలిపింది.

సోలార్ రాట్నాలు, మగ్గాలపై శిక్షణ ఇవ్వడంకోసం – వారణాసి జిల్లాలోని జయపూర్, కాక్రహియా లలో కే.వి.ఐ.సి. రెండు శిక్షణా కేంద్రాలను నెలకొల్పింది. ఒక్కొక్క గ్రామానికీ 25 సోలార్ రాట్నాలు, 5 సోలార్ మగ్గాలను అందించారు. వాటి ద్వారా ఇంతవరకు ఐదు వందల మందికి పైగా స్థానిక మహిళలు శిక్షణ పొందారు.

**జమ్మూ కశ్మీర్‌లోని పంపోర్ వద్ద ఉన్న చారిత్రాత్మక శిక్షణా కేంద్రం పునరుద్ధరణ**

జమ్మూ కశ్మీర్‌లో ఝీలం నది తూర్పు ప్రాంతంలో నెలకొని ఉన్న ఒక చారిత్రాత్మక పట్టణం పంపోర్‌లో మూతపడ్డ తన శిక్షణా కేంద్రాన్ని కే.వి.ఐ.సి. 2017 ఆగష్టు 22వ తేదీన పునరుద్ధరించింది. కుంకుమ పువ్వు వల్ల అది ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచింది. అందువల్లే అది "కశ్మీర్‌కు చెందిన కుంకుమ పువ్వు పట్టణం"గా పేరు పొందింది. జమ్మూ కశ్మీర్‌లో 1990లో చెలరేగిన తీవ్రవాద ఘటనల వల్ల ఇది ధ్వంసమైంది.

పంపోర్‌లోని చారిత్రిక శిక్షణాకేంద్రం వడకడం, నేయడం, ఈ.డి.పి, సోలార్ చరఖాలపై తేనెటీగల పెంపకం మొదలైన వాటిలో శిక్షణ కోర్సులను ప్రారంభించింది. తీవ్రవాద చర్యలవల్ల దెబ్బతిన్న ఒక ఖాదీ ఇండియా విక్రయ కేంద్రాన్ని కూడా పునరుద్ధరించి ప్రారంభించడం జరిగింది.

గుజరాత్‌లో గిరిజనులు అధికంగా నివసించే వనజ్ అనే గ్రామంలో – పైన తెలియజేసిన అంశాలతో పాటు 25 రాట్నాలను, 5 మగ్గాలను కే.వి.ఐ.సి. సమకూర్చింది. అక్కడ కనీసం 50 మంది గిరిజన మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కూడా కే.వి.ఐ.సి. కల్పించింది.

దీనికి అదనంగా, ఈ ఏడాది ఏప్రిల్‌లో, కజిరంగా జాతీయ పార్కు ప్రాంతంలో శిలీంఖోవా గ్రామం వద్ద ఒక నూతన శిక్షణా–ఉత్పత్తి కేంద్రాన్ని కూడా కే.వి.ఐ.సి. ప్రారంభించింది. గ్రామంలోని వృత్తి కళాకారులకు 25 చరఖాలు, 5 మగ్గాలతో పాటు ఇతర ఉపకరణాలను కే.వి.ఐ.సి. అందజేసింది. ఈ యూనిట్ – ఈ ప్రాంతం లోని సుమారు 50 గ్రామీణ కుటుంబాలకు ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలను కల్పించింది.

**2. తేనే తయారీకి ఏర్పాట్లు :**

ఈ ఉపఖండంలోని వివిధ ప్రాంతాల్లో లభించే ప్రత్యేకమైన పుష్పాల సముదాయం వల్ల – భారతదేశం ప్రకృతి సిద్ధమైన తేనే ఉత్పత్తికి అత్యధిక సామర్థ్యం కలిగిఉంది. దేశంలోని అటవీ, పాక్షిక అటవీ ప్రాంతాలు, వ్యవసాయ ప్రాంతాల్లో తేనెటీగల పెంపకం ఒక ప్రముఖ గ్రామీణ పరిశ్రమగా పేరు గాంచింది. తేనే తయారీ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రుచికరమైన తీపి పదార్థాన్ని సేకరించడంతో పాటు, తేనెటీగలు ఫలదీకరణకు ఎంతగానో తోడ్పడతాయి. తద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరుగు తుంది. తేనెటీగల ద్వారా లభించే మైనం, పుప్పొడి, వీనం వంటి ఉప ఉత్పత్తులు మానవాళికి ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఈ ప్రయోజనాలన్నింటినీ గుర్తించిన కే.వి.ఐ.సి., తేనే తయారీ విధానాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో – దేశంలో "హనీ మిషన్"ను ప్రారంభించింది. "హనీ మిషన్" కింద, తేనెటీగలను పెంచడానికి ఉపయోగించే ఒక లక్ష పెట్టెలను, ఈ ఏడాది రైతులకు పంపిణీ చేయాలని – కే.వి.ఐ.సి. సంకల్పించింది.

కే.వి.ఐ.సి., "హనీ మిషన్" కార్య క్రమాన్ని రాష్ట్రపతి భవన్ నుంచి ప్రారంభిం చింది. రాష్ట్రపతి భవన్‌లో కే.వి.ఐ.సి. ఏర్పాటు చేసిన తేనెటీగల పెంపక కేంద్రాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సందర్శించారు. కే.వి.ఐ.సి., రాష్ట్రపతి భవన్‌లో 150 తేనెటీగల పెట్టెలతో – తేనెటీగలను పెంచే కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రపతి భవన్‌లో సుమారు 15 వేల కిలోల ఉత్తమ నాణ్యత కలిగిన తేనెను ఉత్పత్తి చేసే విధంగా మరో కొన్ని నెలల్లో తేనెటీగల పెట్టెలను 5 వందలకు పెంచనున్నారు.

సేవాపురి వారణాసి ప్రాంతం దట్టమైన పొగమంచు, జంతుజాలంతో నిండిన వ్యవసాయ క్షేత్రం. అందువల్ల "హనీ మిషన్" కింద – ఆ ప్రాంగణంలో వంద తేనెటీగల పెట్టెలతో – ఒక తేనెటీగల పెంపకం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం

జరిగింది. ఈ ప్రాంతంలోని రైతులకు తేనెటీగల పెంపకంలో శిక్షణతో కూడిన ఉత్పత్తి కేంద్రంగా ఇది ఉపయోగపడుతోంది. వంద తేనెటీగల పెట్టెలతో ఏర్పాటైన ఈ కేంద్రం వారణాసిలో మొట్టమొదటి తేనెటీగల పెంపకంతో కూడిన ఉత్పత్తి కేంద్రంగా కూడా పేరు గాంచింది.

తేనె ఉత్పత్తిలో శిక్షణ కోసం జమ్మూ కశ్మీర్‌లోని పంపోర్ శిక్షణా కేంద్రం ప్రాంగణంలో వంద తేనెటీగల పెట్టెలను ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణ అనంతరం తేనెటీగల పెట్టెలను స్థానిక రైతులకు, తేనెటీగల పెంపకందారులకు పంపిణీ చేస్తారు. దట్టమైన పొగమంచు, జంతుజాలంతో సమృద్ధిగా ఉండే "కశ్మీర్‌కు చెందిన కుంకుమ పువ్వు పట్టణం", "హనీ మిషన్" కింద అత్యుత్తమ నాణ్యత కలిగిన తేనె ఉత్పత్తికి సరైన ప్రదేశం.

**3. తాదాత్మ్యం మరియు సాధికారత :**

మహిళల ఉద్ధరణ, సాధికారత అనేవి కే.వి.ఐ.సి. చేపట్టే అన్ని అభివృద్ధి కార్యకలాపాల్లో అతి ముఖ్యమైనవి. అది సేవాపురి కానీ లేదా పంపోర్ కానీ మహిళా సాధికారతే వాటి ప్రధాన ఉద్దేశ్యం. సాధికారత కలిగిన మహిళ ఆరోగ్యవంతమైన కుటుంబాలను నిర్మించుకోగలదన్న వాస్తవాన్ని మనం విశ్వసించడంద్వారా దేశ నిర్మాణానికి ముందడుగు వేస్తున్నాము.

**నర్మదా లోయలో మహిళా సాధికారతలో కొత్త అధ్యాయానికి కే.వి.ఐ.సి. శ్రీకారం చుట్టింది**

మధ్యప్రదేశ్‌లోని నర్మదా లోయ ప్రాంతాలలో ఖాదీ కార్యక్రమాలను ప్రారంభించడం కోసం, ఓంకారేశ్వర్ వద్ద గిరిజన మహిళలకు కే.వి.ఐ.సి. తన సహయోగ్ కార్యక్రమం ద్వారా 80 చరఖాలను అందజేసింది. తగిన శిక్షణ అనంతరం మొత్తం 90 మంది మహిళా వృత్తి కళాకారులు వాస్తవంగా ఇతర గిరిజన మహిళలకు ఆదర్శంగా నిలిచారు. సహయోగ్ కార్యక్రమం కింద, ప్రజల భాగస్వామ్యంతో, దేశవ్యాప్తంగా గ్రామీణ సమాజాలకు వెయ్యికి పైగా చరఖాలను పంపిణీ చేయడం జరిగింది.

**4. మార్కెట్లో ఒక గుర్తింపు దిశగా :**

గ్రామీణ సమాజాల జీవన స్థితి గతులను పెంపొందించే ప్రక్రియలో మార్కెట్‌పై దృష్టి సారించాలి. ఒక ఆరోగ్యప్రదమైన సరఫరా మరియు డిమాండ్ పరిస్థితిని నెలకొల్పడానికి ఇది దోహదపడు తుంది. కే.వి.ఐ.సి. మార్కెట్‌పై నిరంతరం దృష్టి కేంద్రీకరిస్తుంది. ఎందుచేతనంటే – మార్కెట్ ద్వారా లభించే మొత్తాల ఆధారంగానే గ్రామీణ సమాజాల్లో ఉపాధి అవకాశాలు ఎంతవరకు లభిస్తాయి అనేది నిర్ణయించవచ్చు. ఈ దిశగా కే.వి.ఐ.సి. అపారమైన కృషి చేస్తోంది.

ఖాదీ డెనిమ్ వంటి ఉత్పత్తుల స్థాయిని పెంచి మార్కెట్ చేయడం కోసం కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో అనేక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ చర్యల వల్ల ఖాదీ వార్షిక అమ్మకాలను 40 కోట్ల రూపాయలకు పెంచాలన్న అంచనాతో పాటు అదనంగా మరో 7.5లక్షల పని దినాలను కల్పించాలనీ, ఖాదీ పీటర్ ఇంగ్లాండ్ వంటి ఉత్పత్తుల శ్రేణిని అభివృద్ధి చేయాలనీ, వస్త్రాల ఎంపికలో ఖాదీని ముందు వరసలో ఉంచాలని కూడా ఆశిస్తున్నారు.

**ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన పరిధిలోని మొత్తం 23 ఆసుపత్రులలో ఖాదీ ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలని ఆదేశించింది.**

ఓ.ఎన్.జి.సి (తన సంస్థలో పనిచేసే 35 వేల మంది ఉద్యోగుల కోసం రెడీ మేడ్ దుస్తులు మరియు ఇతర గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల సరఫరా కోసం 45 కోట్ల రూపాయలు); రైల్వేలు (దుప్పట్లు, దిండు కవర్లు మొదలైన వస్తువుల సరఫరా కోసం 42 కోట్ల రూపాయలు); ఎయిర్ ఇండియా (మొదటి తరగతి, బిజినెస్ తరగతుల ప్రయాణీకులకు 35 వేల ఎమినిటీ కిట్లు సరఫరా కోసం 11.10 కోట్ల రూపాయలు); ఎన్.టి.పి.సి. (23 వేల సిల్కు జాకెట్ల సరఫరా కోసం 5 కోట్ల రూపాయలు); మరియు జె.కె. వైట్ సిమెంట్ (యూనిఫామ్ సరఫరా కోసం 17 లక్షల రూపాయలు) వంటి అనేక ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు చెందిన సంస్థల నుండి కే.వి.ఐ.సి. భారీ ఆర్డర్లు సొంతం చేసుకుంది.

ఆసుపత్రులకు, సిబ్బందికి ఖాదీ వాడాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఇందుకోసం ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుండి 150 కోట్ల రూపాయల విలువైన కొనుగోళ్లు రావడంతో ఖాదీ పరిశ్రమ మనుగడకు పెద్ద మద్దతు లభించినట్లయింది. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న 23 కేంద్రప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య పరిశోధనా సంస్థలతో సహా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఖాదీ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయనుంది.

ఎయిర్ ఇండియా సంస్థ నుండి సుమారు 12 కోట్ల రూపాయల విలువైన ఆర్డర్లను కే.వి.ఐ.సి. సాధించింది.

ఎయిర్ ఇండియా సంస్థ నుండి సుమారు 12 కోట్ల రూపాయల విలువైన రిపీట్ ఆర్డర్లను కే.వి.ఐ.సి. సాధించింది. జాతీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తమ విమానాలలో ప్రకృతి సిద్ధమైన పర్యావరణ హితమైన ఖాదీ ఉత్పత్తు లను ఉపయోగించాలని నిర్ణయించింది. మొదటి తరగతి, బిజినెస్ తరగతుల ప్రయాణీకులకు సుమారు 7 కోట్ల 98 లక్షల రూపాయల విలువైన 65,500 ఎమినిటీ కిట్లు సరఫరా కోసం ఎయిర్ ఇండియా ఒక ఆర్డర్ విడుదల చేసింది.

పోటీ టెండర్ల విధానం మరియు నాణ్యతా పరీక్షల ఆధారంగా ఈ ఆర్డర్లను పొందడం జరిగింది. ఆ విధంగా ఖాదీకి,

గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులకు గల సహజ సిద్ధమైన విలువను పెంపొందించడం జరిగింది. 2016 జూన్ నెలలో 8 లక్షల రూపాయల విలువైన లక్షా 85 వేల ఎమినిటీ కిట్స్ సరఫరా కోసం ఎయిర్ ఇండియా ఆర్డర్ విడుదల చేసింది. అదేవిధంగా 2015 డిసెంబర్ లో లక్షా 21 వేల రూపాయల విలువైన 25 వేల ఎమినిటీ కిట్స్ సరఫరా కోసం ఒక ట్రయల్ ఆర్డర్‌ను విడుదల చేసింది. ఈ కిట్స్‌లో–చేతిని శుభ్రం చేసుకునే ఖాదీ శానిటైజర్, ఖాదీ మొయిశ్చరైజర్ లోషన్, ఖాదీ లెమన్ గ్రాస్, చేతితో తయారుచేసిన ఖాదీ సబ్బు, పెదాలకు రాసుకునే ఖాదీ లిప్ బామ్, ముఖం కడుగుకోడానికి వాడే ఖాదీ రోజ్ ఫేస్ వాష్ మరియు అత్యవసర నూనెలు వంటివి ఉంటాయి.

**5. విస్తృత వ్యాప్తి :**

భారతీయ ఉత్పత్తుల సందేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఎంత విస్తృతంగా వీలైతే అంతగా వ్యాప్తిచేయడం ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థకు చాలా ముఖ్యమని కే.వి.ఐ.సి. విశ్వసిస్తోంది. అనేక మంది రాయబారులు ఖాదీ విక్రయ కేంద్రాలను సందర్శించారు. ప్రపంచం నలుమూలల నుంచి ప్రముఖులు ముందుకు వచ్చి ఖాదీ పట్ల ఆకర్షితులౌతున్నారు.

**స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమెరికా రాయబారి ఖాదీ చీరను ధరించారు.**

స్వాతంత్ర్య సంగ్రామం సమయంలో మహాత్మా గాంధీ ఉపయోగించిన, స్వదేశీకి చిహ్నంగా ఉన్న ఖాదీకి ఇంతకన్నా గర్వకారణమైనది ఏముంటుంది. అమెరికా తాత్కాలిక రాయబారి, భారతీయ వ్యవహారాల ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న మేరీ కాయ్ లాస్ కార్లసన్ కన్నాట్ ప్లేస్‌లో ఉన్న “ఖాదీ ఇండియా” విక్రయ కేంద్రాన్ని సందర్శించి, ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ధరించడం కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. ఒక గొప్ప రోజుకు అనువుగా, తనకు నప్పే సరైన చీరను ఎంపిక చేయడం కోసం మన దేశస్తుల సహాయం తీసుకున్నారు. రెడ్ ఫోర్టు దగ్గర ఆమె ఖాదీని ఎంతో గర్వంగా ధరించారు.

**ఢిల్లీ నడిబొడ్డున కే.వి.ఐ.సి. ఒక భారీ స్టెయిన్ లెస్ స్టీల్ చరఖాను, ఒక వారసత్వ చరఖా ప్రదర్శన శాలను నెలకొల్పింది :**

అత్యున్నత నాణ్యత కలిగిన క్రోమియం నికెల్ స్టెయిన్ లెస్ స్టీల్‌తో తయారుచేసిన 2.5 టన్నుల బరువైన చరఖాను వారసత్వ చరఖా మ్యూజియం సమీపంలో నెలకొల్పారు. అది ఇప్పుడు నగరం మధ్యలో ఒక ఆకర్షణీయమైన ప్రాంతంగా మారింది. 12 అడుగుల ఎత్తు, 25 అడుగుల పొడవుతో ఈ స్టెయిన్ లెస్ స్టీల్ చరఖాను రూపొందించారు. న్యూ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్.ఎమ్.డి.సి) సహకారంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని సాధించారు. చదరంగం సమాఖ్య తమ యూనిఫామ్ లకు, కిట్స్‌కు ఖాదీని ఉపయోగించాలని నిర్ణయించింది.

అంతర్జాతీయ స్థాయిలో ఖాదీని ప్రోత్సహించాలనీ, భారతదేశానికి చెందిన ఈ వారసత్వ వస్త్రం గొప్పదనాన్ని యువతరానికి పరిచయం చేయాలనీ – అఖిల భారత చదరంగం సమాఖ్య (ఏ.ఐ.సి.ఎఫ్) నిర్ణయించింది. భారతీయ చదరంగం క్రీడాకారులు, వారి సహాయ సిబ్బంది అందరూ తమ యూనిఫారంగాను, కిట్స్ గాను ఖాదీని అన్ని అంతర్జాతీయ పోటీలలోనూ ఉపయోగించాలని ఏ.ఐ.సి.ఎఫ్ తీర్మానించింది.

**ముగింపు**

ఖాదీ సంస్కరణ, అభివృద్ధి ప్రాజెక్టు (కె.ఆర్.డి.పి) అమలులోనే – ఖాదీ సంస్కరణ వాస్తవ ప్రతిబింబం మనకు దర్శనమిస్తుంది. కె.ఆర్.డి.పి ముందుగా 2010–11లో ప్రారంభమైంది. ఆ తర్వాత 2013–14లో ఏ.డి.పి. నుండి 96 కోట్ల రూపాయల మేర నిధులు స్వీకరించింది. అయినప్పటికీ, 2014 మే నెల వరకు, కనీసం ఒక్క చరఖా కానీ లేదా మగ్గాన్ని కానీ పంపిణీ చేయలేదు. గత రెండేళ్లలో 5,323 మగ్గాలు మంజూరుకాగా, వాటిలో 1,350 మగ్గాలను ఇప్పటికే సరఫరా చేశారు. అదే విధంగా, 27 వేల చరఖాలు మంజూరు కాగా ఇంతవరకు 16 వేల మగ్గాలను సరఫరా చేశారు. గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించి, వాటిని స్థిరీకరించడంలోనే భారతీయ అభివృద్ధి సారాంశం ఇమిడి ఉందన్న మహాత్మా గాంధీ ఆశయాన్ని ఆచరణలోకి తీసుకురావడంతో పాటు – ఖాదీ యొక్క గొప్పదనాన్ని అట్టడుగు స్థాయి నుంచీ పురుజ్జీవింప చేయడంలో కే.వి.ఐ.సి. నిమగ్నమై ఉంది. ■



యోజన

డిసెంబర్, 2017 సంచిక

వినియోగదారులకు అవగాహన

# ఎంఎస్ఎంఇలలో సాంకేతికత బదలాయింపు

**- బాలసుబ్రమణ్య ముంగిల హిల్లెమానె**




**2014-15లో ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు దేశీయస్థూల ఉత్పత్తిలో 30.74 శాతంగా ఉన్నాయి. ఇందులోనూ, దేశీయస్థూల ఉత్పత్తిలో 6.11 శాతం ఉత్పాదక రంగానిది అయితే, 24.63 శాతం సేవారంగానిది. ఈ విధంగా చూస్తే ఎంఎస్ఎంఈలది భారత ఆర్థికరంగం ముఖ్యమైన మూలస్తంభాల్లో ఒకటిగా నిలబడింది. ఏవో కొన్ని సంస్థలను మినహాయిస్తే భారతదేశంలో ఎంఎస్ఎంఈ రంగం దాదాపుగా సాంకేతికపరంగా చాలా కింది స్థాయిలో ఉంది. నిజానికి ఎంఎస్ఎంఈ లు దీర్ఘకాలికంగా విజయవంతం కావాలంటే ఉత్పత్తిరంగంలో ఆధునిక సాంకేతికత చాలా కీలకం.**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు (మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లేదా ఎంఎస్ఎంఈ) సంఖ్యాపరంగా, ఉపాధికల్పన పరంగా, ఉత్పత్తి, ఎగుమతుల పరంగా ప్రపంచ వ్యాప్తంగా విధానకర్తల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. ఈ ఎంఎస్ఎంఈ పరిశ్రమలు అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ, చిరకాలం మనగలిగే ఆర్థిక పురోగతిని సాధించగలవు, ఉపాధిని కల్పించగలవు, పారిశ్రామికీకరణను దీర్ఘకాలంపాటు మనగలిగేలా చేయగలవు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించగలవు, ఆర్థిక అసమానతలను తగ్గించగలవు. ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో ఎంఎస్ఎంఈలు బహిరంగ వ్యాపార పరిస్థితులలో మనగలగడం, అనుకూలంగా మలుచుకోగల గడం, డిజిటల్ పరిణామ క్రమంలో మరింత చురుకుగా పాల్గొనడం, ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం, అందరినీ కలుపుకుంటూ ప్రపంచీకరణ దిశగా అడుగులు వేయడం వంటివి ఆవశ్యకం. వివిధ సంస్థల మధ్య, ఎంఎస్ఎంఈల పరిస్థితి విభిన్నమైంది. తమ వృద్ధికోసం సాంకేతిక అభివృద్ధిని అందిపుచ్చుకోవడంలో వాటికి కొన్ని ప్రత్యేకమైన ఇబ్బందులు ఉన్నాయి. ఎంఎస్ఎంఈలు సాధారణంగా తమ సాంకేతిక వ్యూహంలో భాగంగా వెలుపలి నుంచి సాంకేతికతను అర్థిస్తూ, అందిపుచ్చు కుంటూ ఉంటాయి. పారిశ్రామికంగా అభి వృద్ధి చెందిన దేశాలైనా, ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాలైనా ఇదే పరిస్థితి.

1947లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దరిమిలా ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించే విషయంలో ఒక దీర్ఘకాలిక విధానాన్ని అవలంబిస్తున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం మీద భారతదేశానిది ఒక ప్రత్యేక స్థానం. ప్రపంచవ్యాప్తంగా ఎంఎస్ఎంఈలకు ఏయే సానుకూల అంశాలు ఉన్నాయో, ఏయే ఇబ్బందులు ఉన్నాయో అలాంటివే భారతదేశంలోని ఎంఎస్ఎంఈలకు కూడా ఉన్నాయి. భారతదేశపు ఆర్థికానికి ఎంఎస్ఎంఈలు గణనీయంగా తోడ్పడుతున్నాయి. 2015-16లో ఈ రంగంలో 5.1 కోట్ల సంస్థలున్నట్లు తేలింది. 11.7 కోట్ల మందికి ఈ రంగం ఉపాధి కల్పించింది. ప్రస్తుత రేట్ల ప్రకారం 849 శతకోటి రూపాయల మేర ఎగుమతలకు వీలు కల్పించింది. రూ. 1,81,000 కోట్ల మేర ఉత్పత్తులు అయ్యాయి (2012-13 నాటి స్థిరమైన రేట్ల ప్రకారం, ఆర్‌బీఐ-2017). 2014-15లో ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు

ప్రొఫెసర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగుళూరు.

E-mail: bala@iisc.ac.in

దేశీయస్థూల ఉత్పత్తిలో 30.74 శాతంగా ఉన్నాయి. ఇందులోనూ, దేశీయస్థూల ఉత్పత్తిలో 6.11 శాతం ఉత్పాదక రంగానిది అయితే, 24.63 శాతం సేవారంగానిది. ఈ విధంగా చూస్తే ఎంఎస్ఎంఈలు భారత ఆర్థికరంగం ముఖ్యమైన మూలస్తంభాల్లో ఒకటిగా నిలబడింది.

అయితే, ఇన్ని వైవిధ్యాలు ఉన్నా, ఇంత నిలకడగా దేశీయోత్పత్తికి, జాతీయ అభివృద్ధికి తోడ్పడుతున్నా, అసంఘటిత రంగంలోని ఎంఎస్ఎంఈలు సాంకేతిక అభివృద్ధి విషయంలో, నూతన ఆవిష్కరణల విషయంలో బలహీనంగా ఉన్నాయి (2009 – అసంఘటిత రంగపు సంస్థల జాతీయ కమిషన్ నివేదిక). అందుచేత ముఖ్యంగా సాంకేతికత బదిలీ ప్రక్రియల ద్వారా ఎంఎస్ఎంఈలు సాంకేతికంగా నిరంతరం అభివృద్ధి సాధించేందుకు వీలుగా పలు చర్యలను చేపట్టేందుకు అవకాశం ఉంది. ఏవో కొన్ని సంస్థలను మినహాయిస్తే భారతదేశంలో ఎంఎస్ఎంఈ రంగం దాదాపుగా సాంకేతికపరంగా చాలా కింది స్థాయిలో ఉంది. ప్రపంచ వాణిజ్యరంగంలో ఎదిగేందుకు ఇదొక అవరోధం (బాల సుబ్రమణ్య–2014). నిజానికి ఎంఎస్ఎంఈ లు దీర్ఘకాలికంగా విజయవంతం కావాలంటే ఉత్పత్తిరంగంలో ఆధునిక సాంకేతికత చాలా కీలకం. కానీ వాటి కార్యకలాపాలను బట్టి చూస్తే భారత దేశంలోని ఎంఎస్ఎంఈలకు పరిశోధనల కోసం పెట్టుబడులు పెట్టడం గానీ, మార్కెట్లో ఇప్పటికే అందుబాట్లో ఉన్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం గానీ చాలా కష్టం. అంత ఖర్చును ఈ చిన్న సంస్థలు తట్టుకోలేవు (భారత ప్రభుత్వం 2010). ఈ నేపథ్యంలో, సాంకేతిక విషయంలో ఎంఎస్ఎంఈలకు ఉన్న అవకాశాలు, మార్గాలు ఏమిటి? సాంకేతిక బదలాయింపు అనేది ఎంఎస్ఎంఈల విషయంలో ఎందుకింత ప్రాముఖ్యత సంతరించుకుంటోంది? ఈ సాంకేతికత బదలాయింపు లక్ష్యాలేమిటి, వనరులు ఏమిటి, మార్గాలేమిటి? ఈ విధానం పట్ల మొగ్గు చూపడానికి దారి తీసిన ప్రోత్సాహకాలు, విజయాలు ఏమిటి? తమ సాంకేతికత అభివృద్ధి లేకుండా ఉండి పోకూడదనుకుంటే ఎలాంటి విధానం ఉండాలి. ఇలాంటి విషయాలను ఈ వ్యాసంలో తెలుసుకుందాం.

## 2. సాంకేతికత బదలాయింపు అంటే ఏమిటి? ఎందుకంత ప్రాధాన్యం

సూక్ష్మంగా చెప్పాలంటే సాంకేతికత బదలాయింపులో పేటెంటు చేసుకోదగిన బ్లూప్రింట్లు, ప్రణాళికలు, ప్రక్రియలు, సూత్రాలు, ఇంకా అలాంటి వాటిని ఒక నిర్దిష్టమైన సంస్థతో గానీ, లేదా ఒక సంస్థల సమూహంతో గానీ, లేదా విదేశీ సంస్థతో గానీ ఒప్పందం కుదుర్చుకుని ఒక కొత్త వినియోగం కోసం బదలాయించడం. అసలు సాంకేతికత అంటే ఏమిటి? ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగవరిచే విజ్ఞానాన్ని సాంకేతికత అని చెప్పుకోవచ్చు. అంటే ఇందులో వస్తుగతమైనవి అంటే హార్డ్‌వేర్‌కు సంబంధించిన అంశాలు – ఉత్పత్తికి సంబంధించిన అంశాలు, వస్తునిర్దేశాలు, పరిమాణాలు, ఆకృతులు వగైరాలు మాత్రమే కాకుండా నైపుణ్యానికి సంబంధించినవి అంటే సాఫ్ట్‌వేర్‌కు సంబం ధించినవి కూడా ఉండవచ్చు–అంటే వ్యాపార ప్రక్రియలు, సంస్థాగతమైన సూత్రాలు, నియమాలు, మార్కెటింగ్ విధానాలు, ఇతర యాజమాన్య పద్ధతులు, నైపుణ్యాలు, విజ్ఞానాంశాలు కూడా ఇమిడి ఉండవచ్చు. అంతర్గతంగా సాంకేతికతను రూపొందించుకోవడానికి మరో ప్రత్యామ్నాయం ఈ సాంకేతికత బదలాయింపు అనుకోవచ్చు. అందువల్ల సాంకేతికతను అంతర్గతంగా పరిశోధించి, అభివృద్ధి చేసి, లేదా వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించి స్వంతంగా తయారుచేసుకోవడమా లేక వెలుపలి సంస్థలు తయారు చేసిన వాటిని అందిపుచ్చుకుని సంస్థకు అనుకూలంగా వినియోగించుకోవడమా అన్నది సాంకేతిక వ్యూహంలో కీలకమైన అంశం. ఈ సూత్రం కార్పోరేట్ సంస్థలకు, కార్పోరేట్ ప్రయత్నాలకు మాత్రమే కాకుండా ఎంఎస్ఎంఈ సంస్థలకు కూడా వర్తిస్తుంది. కోక్ ఇంకా సీలాన్ (2007) ఇలా అంటారు – అభివృద్ధి చెందుతున్న దేశాల్లో చాలా సంస్థలు వెలుపలి నుంచి వచ్చిన సాంకేతికత పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతుంటాయి. ఎందుకంటే అవి వాడే సాంకేతికత చాలావరకు వాటి వనరుల సామర్థ్యానికి మించినవి. పరిమితమైన వనరులు, అనుభవజ్ఞానం, సమయాభావం వంటి కారణాల వల్ల సంస్థలు అంతర్గతంగా సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడం కంటే వెలుపలి నుంచి అందిపుచ్చుకోవడం మేలు అన్న నిర్ణయానికి వస్తుంటాయి. ఇలా వెలుపలి నుంచి సాంకేతికతను అందిపుచ్చు కోవడమే "సాంకేతికత బదలాయింపు" అనవచ్చు. ఈ నేపథ్యంలో సాంకేతికత అంటే జ్ఞానం, విజ్ఞానం, సలహాలు, సూచనలు, ప్రక్రియలు లేదా ఐడియాలు, భౌతికమైన ఉత్పత్తులు వగైరా. బదిలీ అంటే ఈ సాంకేతికతను తరలించడం. ఇందుకోసం వ్యక్తులు, సంస్థలు, వ్యవస్థలు మాధ్యమంగా పనిచేయవచ్చు. ఇలా ఎంఎస్ఎంఈలు సాంకేతికతను అందిపుచ్చుకుంటాయి. ఇలా చూస్తే ఎంఎస్ఎంఈ సంస్థ అంతకు ముందు ఉపయోగిస్తూ ఉన్న ప్రక్రియలు, ఉత్పత్తులు లేదా సేవల విషయంలో రాసిలో కానీ, వాసిలో కానీ మిన్నగా ఉన్న జ్ఞానాన్ని ఉపయోగించడమే సాంకేతికత బదలాయింపు.

## 3. సాంకేతికత బదలాయింపు పాత్ర :

సంస్థలు పోటీ ప్రపంచంలో చిరకాలం పాటు నిలిచి ఉండాలంటే అవి సాంకేతిక ఆస్తులను ఎంతగా అభివృద్ధి చేస్తాయి అన్నది, ఎంత బాగా వాటిని నిర్వహిస్తాయి అన్నది కీలకం అవుతుంది. సాంకేతికత వ్యూహం అంటే ఒక సంస్థ ఎలాంటి సాంకేతికతను

*తరువాయి 32వ పేజీలో...*



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్య శర్మ

**1) 2017 నోబెల్ శాంతి బహుమతి ఎవరికి ఇచ్చారు?**

ఎ) ఇంటర్నేషనల్ కాంపెయిన్ టు ఎబాలిష్ న్యూక్లియర్ వెపన్స్ (ICAN) అనే సంస్థకి

బి) ఆంద్రీ షరోవ్ సి) IAEA

డి) మొహమ్మద్ ఎల్ బరాడి

**2) 2017 నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతి LIGO ప్రాజెక్టుకి సంబంధించిన పని చేసిన ఎవరికి ఇచ్చారు?**

ఎ) రైనేర్ వీస్ బి) బారీ C బారిష్

సి) కిప్ S తోర్నే డి) పై ముగ్గురు

**3) ICANలో దాదాపు 100 దేశాల కన్నా ఎక్కువ దేశాల నాన్ - గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ఉండి పనిచేస్తున్నాయి. 2007లో వియన్నాలో ప్రారంభించబడిన ఈ సంస్థ, అంతకన్నా తొలి రోజుల్లో ఎక్కడ నుండి కార్యక్రమాలు నిర్వహించింది అంటారు?**

ఎ) జర్మనీ బి) ఇటలీ

సి) ఆస్ట్రేలియా డి) స్పెయిన్

**4) జూలై, 2017లో 122 దేశాలు 'UN ట్రియటి ఆన్ ది ప్రొహిబిషన్ అఫ్ న్యూక్లియర్ వెపన్స్ ఆమోదించాయి. కానీ ఏ న్యూక్లియర్ పవర్డ్ దేశాలు ఈ చర్చల నుండి దూరంగా ఉన్నాయి?**

ఎ) USA బి) రష్యా

సి) చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ 1-ఎ డి) పైవన్నీ

**5) 2017లో వైద్య శాస్త్రం (ఫిజియోలజి)లో నోబెల్ బహుమతి ఎవరికిచ్చారు ?**

ఎ) జెఫ్రీ C.హాల్ బి) మైఖేల్ రోస్బాష్

సి) మైఖేల్ W.యంగ్

డి) పై అందరూ (వీరు బయోలాజికల్ రిథమ్‌కి కారణమైన జన్యువుని గుర్తించి వేరు చేశారు).

**6) రైనేర్ వీస్ మరియు బారీ C.బారిష్, కిప్ S. తోర్నే 2017 భౌతిక శాస్త్ర నోబెల్ బహుమతి పొందారు, ఏ పరిశోధనలకు గాను?**

ఎ) LIGO డిటెక్టర్‌లో నిర్ణయాత్మక పనులు చేసినందుకు మరియు 'గ్రావిటేషనల్ తరంగాలు' గమనించి నందుకు.

బి) ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్ సి) బ్లాక్ హోల్స్

డి) అయాన్స్

**7) జాక్వెస్ దుబోచేట్, జోచిం ఫ్రాంక్, రిచర్డ్ హెండర్‌సన్ 2017 నోబెల్ రసాయనిక శాస్త్ర బహుమతి పొందారు. ఈ కింది వాటిల్లో దేన్ని అభివృద్ధి చేసినందుకు?**

ఎ) క్రయో-ఎలెక్ట్రాన్ మైక్రోస్కోప్. దీని ద్వారా బయో మాలిక్యూల్స్ ఇమేజ్ స్పష్టత బాగయ్యింది. ఈ పద్ధతి వల్ల బయో కెమిస్ట్రీలో కొత్త యుగం ప్రారంభమయ్యింది .

బి) కాంపౌండ్ మైక్రోస్కోప్

సి) సింపుల్ మైక్రోస్కోప్ డి) స్పెక్ట్రోస్కోప్

**8) బ్రిటిష్ రచయిత కజువో ఇషిగురోకి 2017 నోబెల్ లిటరేచర్ ప్రైజ్ ఇచ్చారు. ఆయన రాసిన పుస్తకాలు ఏవి?**

ఎ) 'ది రిమైన్స్ అఫ్ ది డే'

బి) 'ఏ పేల్ వ్యూ అఫ్ హిల్స్' (1982 )

సి) 'ఆన్ ఆర్టిస్ట్ అఫ్ ది ఫ్లోటింగ్ వరల్డ్' (1986)

డి) పైవన్నీ

**9) 2016లో నోబెల్ లిటరేచర్ ప్రైజ్ ఎవరికిచ్చారు?**

ఎ) బాబ్ డైలాన్ బి) స్వెత్లానా అలెక్సీ విచ్

సి) అరుంధతి రాయ్ డి) జుంపా లాహిరి

**10) 2017లో ది స్వేరి జెస్ రిక్స్ బ్యాంకు ప్రైజ్ (ఆర్థిక శాస్త్రంలో) అల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం ఎవరికిచ్చారు, (అయన బిహేవియరల్ ఎకనామిక్స్‌లో చేసిన కృషికి గాను) ?**

ఎ) ఒలివర్ హార్ట్ అండ్ బెంగ్ట్ హెూల్మ్ స్ట్రోం

బి) రిచర్డ్ H. థె లర్

సి) అమర్త్య సేన్ డి) ఆడమ్ స్మిత్

**11) భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 5 రాష్ట్రాలకు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు గవర్నర్‌లు / లెఫ్టి నెంట్ గవర్నర్‌లను నియమించారు. ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్?**

ఎ) బ్రిగేడియర్ (రిటైర్డ్ ) B.D. మిశ్రా : అరుణాచల్ ప్రదేశ్

బి) గంగా ప్రసాద్ : మేఘాలయ

సి) అడ్మిరల్ (రిటైర్డ్) దేవేంద్ర కుమార్ జోషి : అండమాన్ & నికోబార్

డి) పైవన్నీ

**12) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్? (కొత్త గవర్నర్‌లు : రాష్ట్రాలు)**

ఎ) సత్యపాల్ మాలిక్ : బీహార్

బి) బన్వరిలాల్ పురోహిత్ : తమిళనాడు

సి) ప్రొఫెసర్ జగదీష్ ముఖి : అస్సాం

డి) పైవన్నీ

**13) జికా వైరస్ దేని వల్ల వ్యాపిస్తుంది?**

ఎ) ఏడిస్ ఈజిప్టే అనే దోమకాటు ద్వారా

బి) జికా వైరస్ ఇన్ఫెక్షన్ ఉన్న వారి నుండి చేసే రక్త మార్పిడి వల్ల

సి) జికా వైరస్ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తితో లైంగిక సంబంధం ద్వారా డి) పైవన్నీ

**14) PMGDISHA వివరాలేవీ ?**

ఎ) ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్

బి) గ్రామీణ ప్రాంతాలలో నివసించే 6 కోట్ల భారతీయులకు , డిజిటల్ లిటరసీ అందిస్తుంది

సి) డిజిటల్ పేమెంట్ వాడకం ద్వారా ఫైనాన్షియల్ ఇంక్లుజన్ అందిస్తుంది డి) పైవన్నీ

**15) మ్యూచ్యువల్ ఫండ్స్ స్కీంను, SEBI ఎన్ని రకాలుగా వర్గీకరించింది ?**

ఎ) ఈక్విటీ ; డెట్ ;

బి) హైబ్రిడ్ ; సొల్యూషన్ ఓరియెంటెడ్ ;

సి) ఇతరమైన డి) పై 5 రకాలుగా

**16) ICAR-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ విమెన్ ఇన్ అగ్రికల్చర్‌ను ఎక్కడ 1996లో ఏర్పాటు చేశారు?**

ఎ) కట్టక్ బి) కోల్ కతా

సి) భుబనేశ్వర్, ఒడిశా డి) పాట్నా

**17) ICAN వివరాలు ఏవి ?**

ఎ) 2007లో వియన్నాలో స్థాపించారు.

బి) దీనిలో 400 కన్నా ఎక్కువ NGOలు ఉన్నాయి

సి) జూలై 2017లో UN న్యూక్లియర్ వెపన్స్ బాన్ ట్రియటిని 122 దేశాలచే ఆమోదింప చేయటంలో కీలక పాత్ర పోషించింది

డి) పైవన్నీ

**18) బులెటిన్ అఫ్ అటామిక్ సైంటిస్ట్స్ (BAS) ప్రకారం 1986లో 64,000 న్యూక్లియర్ వార్ హెడ్స్ ఉన్నాయి. 2017 నాటికి వీటి సంఖ్య ఎంతకి తగ్గి పోయింది?**

ఎ) 2,000 బి) 9,000

సి) 20,000 డి) 25,000

**19) 'చోర్ బట్ లా' ఎక్కడుంది ?**

ఎ) హిమాలయ పర్వతాలలో (లైన్ అఫ్ కంట్రోల్ దగ్గర)

బి) మేఘాలయ సి) త్రిపుర డి) కేరళ

**20) 2010లో 3200గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి ఎంతకి పెరిగింది?**

ఎ) 5,000 బి) 3890 సి) 8,000 డి) 9,000

**21) 'టాస్రా కోకింగ్ కోల్ ప్రాజెక్ట్' ఎక్కడుంది ?**

ఎ) ధన్ బాద్ నుండి 25 కి.మి. దూరంలో

బి) నైవేలి సి) రాజస్థాన్ డి) ఛత్తీస్ ఘర్

**22) జర్మనీ ఛాన్సలర్‌గా 4వ సారి కూడా ఇటీవల ఎన్నికైన దెవరు?**

ఎ) మార్టిన్ షుల్జ్ బి) ఏంజెలా మెర్కెల్

సి) కోర్నాడ్ అడనౌర్ డి) హెల్మెట్ కొల్

**23) హరికేన్ 'ఇర్మా', తర్వాత , హరికేన్ 'మారియా' ఏ ప్రాంతాన్ని తాకుతుందని ప్రకటించారు ?**

ఎ) అండమాన్ & నికోబార్ దీవులు

బి) తూర్పు కారిబియన్ దీవులు (గాడెలోప్ దీవి)

సి) లక్షద్వీప్ డి) మారిషస్

**24) 2,300 కి.మి. పొడవున్న బార్రియర్ రీఫ్‌లో 'కోరల్'ని తినే స్టార్ ఫిష్‌ల నుండి రక్షించటానికి వేటిని వాడనున్నారు ?**

ఎ) ఏనుగులు

బి) పసిఫిక్ ట్రైటాన్ సీ స్నెయిల్ (నత్తగుల్ల) (జెయింట్ ట్రైటాన్)

సి) తిమింగలాలు డి) సీ హార్స్

**25) 69వ ప్రైమ్ టైం ఎమ్మి అవార్డు లలో(అవుట్ స్టాండింగ్ (డ్రామా & కామెడీ సిరీస్‌లలో) టాప్ అవార్డు వేటికి ఇచ్చారు?**

ఎ) 'ది హ్యాండ్ మేయిడ్స్ టేల్' మరియు 'వీప్'లకు

బి) 'వెస్ట్ వరల్డ్' సి) 'సాటర్డే నైట్ లైవ్'

డి) 'దిస్ ఈజ్ యు యస్'

**26) SBI ఎవరితో కలిసి FTSE SBI బాండ్ ఇండెక్స్ సిరీస్ ప్రారంభించింది ?**

ఎ) FTSE 100, UK

బి) టోక్యో స్టాక్ ఎక్స్‌ఛేంజ్

సి) న్యూయార్క్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్

డి) సింగపూర్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్

**27) నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, కొత్త డైరెక్టర్ – జనరల్ ఎవరు ?**

ఎ) పి .కే.సిన్హా బి) Y.C. మోదీ

సి) నృపెంద్ర మిశ్రా డి) అజిత్ కుమార్ దోవల్

**28) మార్షల్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌గా ఎవరు పనిచేశారు?**

ఎ) B.S. ధనోవా బి) అశోక్ లావాస

సి) అర్జన్ సింగ్ డి) హశ్ముఖ్ అధియా

**29) UN శాంతి బహుమతి ఎవరికిచ్చారు ?**

ఎ) ఆర్.కే. మాథుర్ బి) జన్నా ముస్తఫా

సి) అజయ్ టంటా

డి) వివేక్ కుమార్ అగ్నిహోత్రి

**30) సికెల్ సెల్ ఎనీమియా (SCA) దేనికి సంబంధించింది?**

ఎ) మూత్ర పిండాలు

బి) మానవుని ఎర్ర రక్త కణాలు (జన్యు పరమైన వ్యాధి) సి) కాలేయం డి) హృదయం

**31) విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ ఎక్కడుంది?**

ఎ) శ్రీహరి కోట బి) త్రివేండ్రం, కేరళ

సి) బెంగళూరు డి) అహమ్మదాబాద్

**32) 90వ అకాడెమి అవార్డ్స్‌కి ఆఫిషియల్ ఎంట్రీగా ఏ సినిమాని పంపించారు ?**

ఎ) 'న్యూటన్' బి) ఐన్ స్టీన్

సి) కోపర్నికస్ డి) అలెగ్జాండర్ గ్రాహం బెల్

**33) 72వ UN జనరల్ అసెంబ్లీ ఎక్కడ నిర్వహించారు?**

ఎ) జెనీవా బి) న్యూయార్క్, USA

సి) పారిస్ డి) బెర్లిన్

**34) 'కొరియా ప్లస్ సెల్' లో ఏ దేశ ఆర్థిక వ్యాపారం చర్చల్లో ఉంది ?**

ఎ) జపాన్ బి) దక్షిణ కొరియా

సి) వియత్నాం డి) మంగోలియా

**35) ICAN ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎవరు?**

ఎ) బియా ట్రిస్ ఫిన్ బి) గ్రేథ్ ఆస్టేర్న్

సి) జిం యాంగ్ కిం డి) క్రిస్టిన్ లగార్డే

**36) 'కాటలాన్' ఇండిపెండెన్స్ రెఫరెండం ఏ దేశంలో నిర్వహించాలనుకున్నారు?**

ఎ) ఇటలీ బి) స్పెయిన్ సి) బెలారస్ డి) క్రిమెయా

**37) 'జమైకా కోయ లిషన్' (సంకీర్ణం) ఏంజెలా మెర్కెల్ ప్రోత్సహిస్తోంది. వివరాలేవీ ?**

ఎ) జర్మనీలోని ఫ్రీ డెమొక్రాట్స్ ; ది గ్రీన్స్ మరియు కన్సెర్వేటివ్స్ ఒక కూటమిగా ఏర్పడాలనేది ఒక భావన.

బి) జమైకా దేశ పతాకంలో నలుపు, పసుపు, ఆకు పచ్చ రంగులు ఉంటాయి

సి) అల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (అఫ్) అనే వర్గం సపోర్ట్‌ని మెర్కెల్ ఆశిస్తోంది డి) పైవన్నీ

**38) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్? (పుస్తకాలు : రచయితలు)**

ఎ) 'రేయిజింగ్ ట్రంప్' : ఇవాన ట్రంప్

బి) 'జానేభి దో యారో : సీరియస్‌లీ ఫన్నీ సిన్స్ 1983' : జై అర్జున్ సింగ్

సి) 'ఎవరీ హార్ట్ ఏ డోర్ వే' : సీనాన్ మాక్ గ్యుర్

డి) పైవన్నీ

**39) ఎర్నెస్టో 'చే' గువేరా 1967లో ఎక్కడ చనిపోయాడు, అంటారు ?**

ఎ) లాహి గ్యూరా, సథరన్ బొలివియా

బి) క్యూబా సి) ఆర్జెంటినా డి) పెరూ

**40) నోయ్ బాయ్ ఎయిర్ పోర్ట్ ఎక్కడుంది?**

ఎ) ఇండోనేషియా బి) హనోయ్, వియత్నాం

సి) సింగపూర్ డి) మలేషియా

**41) 'దాలి'కి దక్షిణాన ఉన్న పర్వతాలలో ఉద్భవించిన రెడ్ రివర్ (చైనా దేశపు యున్నన్ ప్రావిన్స్), వియత్నాంలోకి లావోకాయ్ ప్రావిన్స్‌లోకి అడుగు పెడుతుంది. బ్లాక్ రివర్,లో రివర్‌లతో కల్సి, సౌత్ చైనా సీలో ఉన్న టోంకిన్ గల్ఫ్‌లో సముద్రంలో కలుస్తుంది. ఈ డెల్టా ప్రాంతం ఏ ఆహార పంటకి ప్రసిద్ధి?**

ఎ) గోధుమ బి) వరి

సి) మొక్క జొన్న డి) పెసలు

42) GST నెట్ వర్క్ (GSTN) CEO ఎవరు?

ఎ) ఉర్సుల వెర్నాన్ బి) ప్రకాష్ కుమార్

సి) బల్రాజ్ ఖన్నా డి) దీక్షా బసు

**43) 1940 & 1950 దశకంలో లండన్‌లో 'ఇండియా క్లబ్' ప్రారంభించిన వారిలో ప్రధానంగా ఎవరున్నారు?**

ఎ) జవహర్ లాల్ నెహ్రూ & లేడీ మౌంట్ బాటెన్

బి) హెరాల్డ్ లాస్కీ ; దాదాభాయి నౌరోజీ

సి) V.K.కృష్ణ మీనన్

డి) బెట్రండ్ రస్సెల్; జూలియస్ సిల్వర్‌మాన్

**44) మధ్యప్రదేశ్‌లో ప్రవహించే పర్బతీ నది, దేనికి ఉప నది?**

ఎ) సింధు నది బి) చంబల్ నది

సి) గోదావరి నది డి) కృష్ణ నది

**45) కార్ మైకేల్ కోల్ మైన్ ఎక్కడుంది?**

ఎ) మలేషియా

బి) క్వీన్స్ ల్యాండ్ స్టేట్, ఆస్ట్రేలియా

సి) జపాన్ డి) ఫిల్లిపిన్స్

**46) భారతదేశ ఫిలింఇండస్ట్రీకి సంబంధించి ఏది కరెక్ట్?**

ఎ) ఏటా 1500 ప్లస్ సినిమాలు ప్రొడ్యూస్ చేస్తున్నారు

బి) $ 2.1 బిలియన్ ఆదాయం (గ్రాస్ రియలైజేషన్)

సి) 2020 నాటికీ ఆదాయం $ 3.7 బిలియన్‌లకు చేరవచ్చు (11.5 శాతం వృద్ధి రేటు)

డి) పైవన్నీ

**47) 'నాథులా' సరిహద్దు ఏ రాష్ట్రములో ఉంది?**

ఎ) జమ్మూ & కాశ్మీర్ బి) సిక్కిం

సి) హిమాచల్‌ప్రదేశ్ డి) జార్ఖండ్

**48) RBI ఏర్పాటు చేసిన ఇంటర్నల్ స్టడీ గ్రూప్ 1.4.2018 నుండి వడ్డీ రేట్లను నిర్ణయించటానికి ఏ ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్‌లను సెలెక్ట్ చేసింది?**

ఎ) T–బిల్స్ రేట్ బి) CD రేట్

సి) RBI యొక్క పాలసీ రేపో రేట్

డి) పై మూడింటిని

**49) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?**

ఎ) MCLR : మార్జినల్ కాస్ట్ అఫ్ ఫండ్ బేస్డ్ లెండింగ్ రేట్

బి) WACR : వేయిటేడ్ ఏవరేజ్ కాల్ రేట్

సి) CBLO : కొల్లేటరలైజ్డ్ బారోయింగ్ & లెండింగ్ ఆబ్లిగేషన్ రేట్

డి) పైవన్నీ (పైవన్నీ RBI చర్చిస్తున్న అంశాలు)

**50) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్?**

ఎ) MIBOR : ముంబై ఇంటర్ బ్యాంకు అవుట్ రైట్ రేట్

బి) MIFOR : ముంబై ఇంటర్ బ్యాంకు ఫార్వర్డ్ ఆఫర్ రేట్

సి) FIBL : ఫైనాన్షియల్ బెంచ్ మార్క్ ఇండియా లిమిటెడ్

డి) పైవన్నీ

**51) భారతదేశంలో జూన్ 1, 2017 నుండి సెప్టెంబర్ 30 , 2017 వరకు ( నైరుతి ఋతు పవనాల కాలంలో) సుమారు ఎంత వర్ష పాతం కురిసింది? (మిల్లి మీటర్లలో)**

ఎ) 887.5 బి) 841.3 సి) 500 డి) 400

**52) ఏ రాష్ట్రాలను 'ఫుడ్–బౌల్' (ఆహారపు గిన్నె) రాష్ట్రాలు అంటారు ?**

ఎ) పశ్చిమ బెంగాల్ బి) ఉత్తరప్రదేశ్

సి) పంజాబ్

డి) పై మూడు (ఈ మూడు రాష్ట్రాలలో ఖరీఫ్ సీజన్‌లో అధికంగా వరి పంట పండుతుంది)

**53) ఈ సంవత్సరం, ఏ రాష్ట్రాలు మామూలు కన్నా ఎక్కువగా వర్షపాతం పొందాయి?**

ఎ) గుజరాత్ (మామూలు కన్నా 19 శాతం ఎక్కువ)

బి) రాజస్థాన్ (మామూలుకన్నా 8 శాతం ఎక్కువ)

సి) మహారాష్ట్ర (మామూలు కన్నా కొంచం ఎక్కువ)

డి) పైవన్నీ

**54) FAME (అనగా 'ఫాస్టర్ అడాప్షన్ & మాన్యుఫాక్చరింగ్ అఫ్ హైబ్రిడ్ & ఎలక్ట్రిక్ వెహికల్స్') స్కీం ప్రకారం, భారత దేశ కేంద్ర ప్రభుత్వం, నవంబర్ 2016 & జూన్ 2017 మధ్యకాలంలో ఎన్ని ఎలక్ట్రికల్ & హైబ్రిడ్ రవాణా వాహనాలకి ప్రత్యక్ష సపోర్ట్ అందించింది?**

ఎ) 10,000 బి) 49,000 కన్నా ఎక్కువ

సి) 5,000 డి) 2,000

**55) కేంద్ర ప్రభుత్వం ఎప్పటికి అన్ని రవాణా వాహనాలు ఎలక్ట్రిక్‌వి కావాలని లక్ష్యంగా పెట్టింది?**

ఎ) 2030 బి) 2050

సి) 2060 డి) 2045

**56) AC నీల్సన్ కన్స్యూమర్ కాన్ఫిడెన్సు ఇండెక్స్ ఫర్ ఇండియా, Q2(క్వార్టర్-2) - 2017లో ఎంత?**

ఎ) 128 బి) 135 సి) 140 డి) 150

**57) డున్ & బ్రాడ్ స్ట్రీట్ కంపోజిట్ CFO ఆప్టిమం ఇండెక్స్ (భారత దేశానికి సంబంధించి) ఎంతకి పడిపోయింది? వివరాలేవీ?**

ఎ) వార్షిక పద్ధతి మీద : 11 శాతానికి

బి) సీ క్వెన్ షియల్ పద్ధతి మీద : 5.7 శాతానికి

సి) ఇది ఓవరాల్ ఫైనాన్సియల్ & మాక్రో ఎకనామిక్ కండిషన్స్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది

డి) పైవన్నీ

**58) ఈశాన్య రాష్ట్రాలకు రవాణా సౌకర్యాల మెరుగు కోసం , భారత దేశం అభివృద్ధి చేస్తున్న 'సిత్వే పోర్ట్' ఎక్కడుంది?**

ఎ) యన్నాన్ ప్రావిన్స్ , చైనా

బి) రాఖైన్ ప్రావిన్స్ , మయన్మార్

సి) బంగ్లాదేశ్ డి) థాయిలాండ్

**59) ఈ కింది ఎయిర్ పోర్ట్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయి/ అభివృద్ధి చెందనున్నాయి ?**

ఎ) ఆన్ డాల్ ఎయిర్ పోర్ట్ (కాజి నజ్రుల్ ఇస్లాం ఎయిర్ పోర్ట్ ) : దుర్గా పూర్ (పశ్చిమ బెంగాల్)

బి) బాగ్ డోగ్రా ఎయిర్ పోర్ట్ : సిలిగురి (పశ్చిమ బెంగాల్)

సి) నలంద (ఎయిర్ పోర్ట్ ) : బీహార్

డి) పైవన్నీ (రాబోయే 4 ఏళ్లలో ఎయిర్ పోర్ట్ అథారిటీ అఫ్ ఇండియా రూ. 18,000 కోట్లు ఖర్చు పెట్టి విమానాశ్రయాలు విస్తరించి, అభివృద్ధి చేయదల్చుకుంది)

**60) 2017 ఎకనామిక్స్ నోబెల్ ప్రైజ్‌ను, రిచర్డ్ H. థెలర్, యూనివర్సిటీ అఫ్ చికాగో, USA కిచ్చారు. ఆయన వివరాలేవీ?**

ఎ) 1980లో 'టూ వార్డ్స్ ఏ పాజిటివ్ థియరీ అఫ్ కన్స్యూమర్ ఛాయస్' అనే ఆర్టికల్ రాశారు

బి) అయన సైకాలజీని & ఎకనామిక్స్‌ని అనుసంధానం చేశారు

సి) 'లిమిటెడ్ రేషనాలిటి, సోషల్ ప్రిఫెరెన్సు, లాక్ అఫ్ సెల్ఫ్-కంట్రోల్' అనే మూడు అంశాలు ఒక వ్యక్తి నిర్ణయాలను మరియు మార్కెట్ అవుట్ కమ్స్‌ను ఎలా ప్రభావితం చేస్తాయో తెలిపారు

డి) పైవన్నీ

**61) 'నడ్జ్ : ఇంప్రూవింగ్ డెసిషన్స్ అబౌట్ హెల్త్, వెల్త్ అండ్ హ్యాపినెస్' అనే గ్రంధ రచయిత ఎవరు?**

ఎ) రిచర్డ్ H. థెలర్ (ఫౌండింగ్ ఫాదర్ అఫ్ బిహేవియరల్ ఎకనామిక్స్)

బి) రఘురాం రాజన్ సి) యూజీన్ F. ఫామా

డి) అమల్ ఎల్-మొహ్తార్

**62) 'గ్లోబల్ ఎస్టిమేట్స్ అఫ్ మోడరన్ స్లేవరీ : ఫోర్స్‌డ్ లేబర్ & ఫోర్స్‌డ్ మ్యారేజ్ 2017' అనే రిపోర్ట్ ఎవరు తయారు చేశారు?**

ఎ) ప్రపంచ బ్యాంకు

బి) ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనై జేషన్ (ILO), వాక్ ఫ్రీ ఫౌండేషన్ (WFF) (ఆస్ట్రేలియా)తో కల్సి తయారు చేసింది.

సి) IMF డి) ADB

**63) 2017 ILO - WFF రిపోర్ట్ ప్రకారం ప్రపంచ వ్యాప్తం గా 2016 లో మోడరన్ స్లేవరీకి ఎంత మంది బాధితులు (మిలియన్‌లలో)?**

ఎ) 25 బి) 40.3 సి) 35 డి) 50

**64) మణిపూర్‌లో ఉన్న 'లోక్ తక్ సరస్సు'లో ఉన్న ఫ్లోటింగ్ నేషనల్ పార్క్ ఏది ?**

ఎ) కీబుల్ లాంజో నేషనల్ పార్క్

బి) కాజీరంగా నేషనల్ పార్క్

సి) నెహ్రూ జూలాజికల్ పార్క్

డి) రణథంబోర్ నేషనల్ పార్క్

**65) మేఘాలయలో ఉన్న 10 పొడవైన, లోతైన గుహలలో ఏది చాలా పొడవైన గుహ?**

ఎ) బొర్రా గుహలు

బి) క్రేం లియాత్ ప్రాహ్ (ఇది జంతియా హిల్స్‌లో ఉంది) (పొడవు 30,957 మీటర్లు)

సి) క్రేం లుబాన్ డి) అమర్నాథ్ గుహ

**66) 198 మీటర్ల పొడవున్న సింగ్ షోర్ సస్పెన్షన్ బ్రిడ్జి ఎక్కడుంది ?**

ఎ) రాజస్థాన్ బి) సిక్కిం సి) గుజరాత్ డి) పంజాబ్

**67) టిట్సువిల్లె, పెన్సిల్వానియా తర్వాత, భారత దేశంలో ఎక్కడ పెట్రోలియం బావి/నిల్వలు కనుగొన్నారు?**

ఎ) అంకలేశ్వర్ బి) అస్సాం

సి) రవ్వ అయిల్ క్షేత్రం డి) కావేరి బేసిన్

**68) దేన్ని అసియాలోనే క్లీనెస్ట్ విలేజ్ (అతి పరిశుభ్రమైన గ్రామం) అంటున్నారు?**

ఎ) అమరావతి బి) మాలిన్నాంగ్ (మేఘాలయ)

సి) పుట్టంరాజు ఖండ్రిగ డి) పోర్ బందర్

**69) SBI నూతన ఛైర్మన్ ఎవరు?**

ఎ) టి .కే. విశ్వనాథన్ బి) రజ్నీష్ కుమార్

సి) శశి శేఖర్ వెంపటి డి) దిలీప్ ఆస్బే

**70) కంబాట్ వెహికల్స్ రీసెర్చ్ & డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ (CVRDE) ఎక్కడుంది?**

ఎ) హిందోన్ బి) ఆవడి, చెన్నై

సి) దిండిగల్ డి) హాళిబేడు

**71) ప్రపంచ బ్యాంకు యొక్క 96వ డెవలప్మెంట్ కమిటీ ప్లీనరీ మీటింగ్‌కి కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ హాజరయ్యారు. ఈ సమావేశపు ఎజెండాలో గల అంశాలు ఏవి?**

ఎ) ప్రపంచ అభివృద్ధి రిపోర్ట్ 2018

బి) అభివృద్ధి కోసం ఫైనాన్సును మాక్సిమైజింగ్ చెయ్యటం

సి) షేర్ హోల్డింగ్స్ మీద గవర్నర్‌లకు ప్రోగ్రెస్ రిపోర్ట్ మరియు ఫార్వర్డ్‌లుక్ ఇంప్లిమెంటేషన్ అప్ డేట్

డి) పైవన్నీ

**72) అక్టోబర్ 10 , 2017 నాడు భారత రాష్ట్రపతి IWW-2017ను ప్రారంభించారు . IWW-2017 థీమ్ ఏది?**

ఎ) అందరికీ ఇళ్ళు

బి) వాటర్ అండ్ ఎనర్జీ ఫర్ ఇంక్లుజివ్ గ్రోత్ (నీరు మరియు శక్తి , ఇంక్లుజివ్ అభివృద్ధి కోసం)

సి) అందరికీ ఆరోగ్యం

డి) అందరికీ ఆహారం

## జవాబులు (నవంబర్ - 2017)

| | | | |
|---|---|---|---|
| 1-ఎ | 19-ఎ | 37-డి | 55-ఎ |
| 2-డి | 20-బి | 38-డి | 56-ఎ |
| 3-సి | 21-ఎ | 39-ఎ | 57-డి |
| 4-డి | 22-బి | 40-బి | 58-బి |
| 5-డి | 23-బి | 41-బి | 59-డి |
| 6-ఎ | 24-బి | 42-బి | 60-డి |
| 7-ఎ | 25-ఎ | 43-ఎ | 61-ఎ |
| 8-డి | 26-ఎ | 44-బి | 62-బి |
| 9-ఎ | 27-బి | 45-బి | 63-బి |
| 10-బి | 28-సి | 46-డి | 64-ఎ |
| 11-డి | 29-బి | 47-బి | 65-బి |
| 12-డి | 30-బి | 48-డి | 66-బి |
| 13-డి | 31-బి | 49-డి | 67-బి |
| 14-డి | 32-ఎ | 50-డి | 68-బి |
| 15-డి | 33-బి | 51-బి | 69-బి |
| 16-సి | 34-బి | 52-డి | 70-బి |
| 17-డి | 35-ఎ | 53-డి | 71-డి |
| 18-బి | 36-బి | 54-బి | 72-బి |

### చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ:

చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికీ, విధాన నిర్ణయాలకు అధీకృత సంస్థ చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ (Small Industries Development Organization - SIDO). దేశవ్యాప్తంగా 27 కార్యాలయాలు, 31 చిన్న పరిశ్రమల సేవ సంస్థలు, 37 విస్తరణ కేంద్రాలు, మూడు ఉత్పత్తి–తయారీ సంస్థల సహాయంతో ఖాదీ గ్రామోద్యోగ సంస్థ పరిధిలోని పరిశ్రమలకు తప్ప, మిగిలిన పరిశ్రమల తరఫున కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం, విస్తరణ, అభివృద్ధికి ఈ సంస్థ తోడ్పడుతుంది.

### సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ:

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల అభివృద్ధికి చేయూతనిచ్చే సంస్థ ఇది. ఈ సంస్థల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలను ఈ సంస్థ అమలుచేస్తుంటుంది. మెకానికల్, లెదర్, పాదరక్షలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, గ్లాసు, సిరమిక్, రసాయనాలు, ఆహార ఉత్పత్తులను చేసే సంస్థలు దీని పరిధిలోకి వస్తాయి. గతంలో దీనిని చిన్నపరిశ్రమల సేవా కేంద్రం అని పిలిచేవారు. రాష్ట్ర పరిశ్రమల విభాగాలు, ఆర్థిక సంస్థలు వంటివాటితో చర్చించి, చిన్న సంస్థలకు తగిన ప్రోత్సాహాన్ని ఇస్తుంది. చిన్న పరిశ్రమలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడ ఈ సంస్థ అందచేస్తుంది.

### అంతర్జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల దినోత్సవం:





జూన్ 27, 2017న మొదటిసారిగా మనదేశం అంతర్జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ సంస్థల గురించి ప్రజలలో అవగాహన పెంచడం, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ సంస్థలు ప్రధాన పాత్ర పోషించేటట్లు ప్రోత్సహించడం ఈ దినోత్సవ లక్ష్యాలు. సమాజంలోని వివిధ వర్గాల జీవన ప్రమాణాలను పెంచడం కూడా దీని ప్రధాన లక్ష్యం.

### డి.డి. ప్రకృతి:

త్వరలో కేంద్ర సమాచార ప్రసార విభాగం దూరదర్శన్ ప్రకృతి ఛానెల్‌ను ప్రారంభించనున్నది. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్ 2017–2031 వన్యప్రాణి కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరిస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు. ప్రస్తుతం మనకు, పర్యావరణం, ప్రకృతిపై నాట్ జియో, డిస్కవరీ ఛానెళ్ళు అందుబాటులో ఉన్నాయి. 2018లో ప్రారంభమయ్యే డిడి ప్రకృతి ఛానెల్ వీటికి భారతీయ సమాధానం అవుతుంది.

### ఎం.ఎస్.ఎం.ఇ.లు – జిఎస్టీ:




సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలపై జి.ఎస్.టి భారాన్ని తగ్గించడానికి కేంద్రం అనేక చర్యలకు ఉపక్రమించింది. ప్రస్తుతం 28 శాతం పన్ను పరిధిలోనున్న ఉత్పత్తులను 12 శాతం పన్ను పరిధికి తగ్గించడానికి జి.ఎస్.టి కౌన్సిల్ కృషిచేస్తున్నది. ప్రస్తుతం మన దేశంలో ఉన్న పారిశ్రామిక సంస్థలలో 95 శాతం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వర్గానికి చెందినవే! ఉత్పత్తి రంగంలో 40 శాతం వాటా కూడా ఈ రంగానిదే. దాదాపు 80 మిలియన్ల మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తున్నది. అదనంగా, బ్యాంకులు కూడ ఎం.ఎస్.ఎం.ఇలకు పరపతి సౌకర్యాన్ని మరింత సులభ నిబంధనలతో అందచేసే వెసులుబాటు కోసం కృషి చేస్తున్నాయి. ప్రస్తుతం సాలుసరి 1.5 కోట్ల రూపాయల కన్నా తక్కువ టర్నోవరు ఉన్న ఎం.ఎస్.ఎం.ఇ.లు జి.ఎస్.టి. అమలు తర్వాత, ఎటువంటి నెలవారీ రిటర్నులనూ దాఖలు చేయాల్సిన అవసరం లేదు. ఈ సంస్థల ఇన్‌పుట్ క్రెడిట్ ఆధారంగా రుణ సౌకర్యం కల్పించడానికి ఎస్.బి.ఐ. ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. పెట్టుబడుల ప్రోత్సాహం కారణంగా 58 ఎం.ఎస్.ఎం.ఇ.లు ఏప్రిల్–సెప్టెంబర్, 2017 కాలానికి రూ. 656 కోట్ల టర్నోవరు సాధించాయి. ■

*27వ పేజీ తరువాయి...*

## ఎంఎస్ఎంఇలలో సాంకేతికత బదలాయింపు

కొనుగోలు చేస్తే, లేదా అభివృద్ధి చేస్తే లేదా ఉపయోగిస్తే పోటీ మార్కెట్లో ప్రయోజన కరంగా ఉంటుంది అని నిర్ణయించడం. ఈ వ్యూహాలు పలురకాలు. అందులో రిస్కు ఎక్కువగా ఉండే సాంకేతిక నిర్ణయం అంటే స్వంతంగా, అంతర్గతంగా సాంకేతికతను అభివృద్ధి చేయడం దగ్గర నుంచి, రిస్కు చాలా తక్కువగా ఉండే మరో సంస్థ నుంచి సాంకేతికతను అందిపుచ్చు కోవడం వరకు ఉంటాయి. అంతర్గతంగా పరిశోధనల ద్వారా సాంకేతికతను అభివృద్ధి చేయాలంటే అయ్యే ఖర్చు కారణంగానే పలు సంస్థలు ఇతర మార్గాల ద్వారా సాంకేతికతను అంది పుచ్చుకునే ప్రయత్నం చేస్తూ ఉంటాయి.

**ఎంఎస్ఎంఈలు పలురకాలుగా వెలుపలి నుంచి సాంకేతికతను తెచ్చుకోవచ్చు.**

- ఒక విశ్వవిద్యాలయంలో పరిశోధనను స్పాన్సర్ చేసుకోవచ్చు.
- ఉద్యోగులు చదువుకునేందుకు మద్దతు ఇవ్వవచ్చు తద్వారా సామర్థ్యం ఉన్న సాంకేతికతను అంచనా వేసుకోవచ్చు.
- వెలుపలి సంస్థ పరిశోధనలను, అభి వృద్ధిని గ్రహించవచ్చు.
- సలహాదారులను నియమించుకోవడం ద్వారా మార్కెట్లో అందుబాటులో ఉన్న కొత్త టెక్నాలజీల గురించి వాకబు చేయవచ్చు.
- లైసెన్సు తీసుకోవచ్చు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ప్రధానంగా వినియోగిస్తున్న మార్గం ఇదే.
- సాంకేతిక సమావేశాలను ఏర్పాటు చేయడం, సాంకేతిక పుస్తకాలను తెప్పించుకోవడం,వ్యాపార ప్రదర్శనలను ఏర్పాటు చేయడం తద్వారా ప్రత్యామ్నాయ సాంకేతికత గురించి తెలుసుకోవడం.
- ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని అమ్మకందారుడి నుంచి లేదా సరఫరాదారుని నుంచి లేదా వాణిజ్య సంస్థల నుంచి నేరుగా కొనుగోలు చేసుకోవడం.

**సాంకేతికత బదలాయింపు రెండు రకాలు. వెర్టికల్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, హారిజాంటల్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్. మొదటి దానిలో అంటే వెర్టికల్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌లో సమాచారం మౌలిక పరిశోధన నుంచి అనువర్తిత పరిశోధనకు, అనువర్తిత పరిశోధన (అప్లైడ్ రీసెర్చ్) నుంచి సాంకేతికాభివృద్ధికి, సాంకేతికాభివృద్ధి నుంచి ఉత్పత్తికి దారితీస్తుంది. ఇలాంటి బదలాయింపులు రెండు వైపులా జరుగుతుంటాయి. ఈ విధానంలో బదిలీ అవుతున్న కొద్దీ సమాచారం రూపం మారుతూ ఉంటుంది. ఇక హారిజాంటల్ టెక్నాలజి ట్రాన్స్ఫర్ విషయానికి వస్తే అది ఒకే చోట వినియోగం అవుతుంది. అంటే ఒక సంస్థలో, లేదా ఒక చోట, లేదా ఒక సందర్భంలో ఉపయోగపడే సాంకేతికతను మరో సంస్థలో, మరో చోటనో లేదా మరో సందర్భంలోనో ఉపయోగిచడం అన్న మాట. ఎంఎస్ఎంఈలలో సాధారణంగా ఉపయో గించే సాంకేతికత బదలాయింపు పద్ధతి ఇదే.** చాలా సందర్భాల్లో యంత్రాలను, పరికరాలను బదలీ చేసినా అది తొలి అడుగు మాత్రమే అవుతుంది. నిజానికి వీటిని అందుకున్న సంస్థల్లో వాటిని ఉపయో గించేందుకు కావల్సిన సమాచారం, నైపుణ్యం, అనుభవం వంటివి కూడా కావాల్సి ఉంటుంది. అలాంటి నైపుణ్యాన్ని, సమాచా రాన్ని, అనుభవాన్ని బదిలీ చేయడం కూడా సాంకేతికత బదలాయింపులో భాగమే. ఇది రెండో అడుగు అనుకోవచ్చు.

పైగా, సాంకేతికత బదలాయింపు మార్గాలు, దాని ద్వారా లక్ష్యసాధనలు సాంకేతికత యొక్క మూలం మీద కూడా ఆధారపడి ఉంటుంది. టెక్ స్టార్టప్‌లలో, ఎదుగుతున్న వ్యాపారసంస్థల్లో, కొత్త ఉద్యోగాల కల్పనలో సాంకేతికత బదలాయింపు అనే ప్రక్రియ ప్రైవేటు రంగంలో చాలా కీలకంగా పరిగణించబడు తుంది. ప్రధానంగా సాంకేతికత బదలా యింపును ఇలా నిర్వచించుకోవచ్చు.

(i) విశ్వవిద్యాలయాల నుంచి ప్రైవేటు సంస్థలకు.

(ii) ప్రభుత్వ ప్రోత్సహిస్తున్న లేదా ప్రభుత్వ సాయంతో నడుస్తున్నసంస్థల నుంచి ప్రైవేటు సంస్థలకు.

(iii) ప్రైవేటు సంస్థల మధ్య బదలాయింపు.

ప్రపంచీకరణ నేపథ్యంలో ఎంఎస్ఎంఈలకు సాంకేతికత బదలాయింపు విషయంలో ఒప్పందపు పద్ధతి చాలా అనుకూలమైనది, ప్రధానమైనది. అయితే ఈ సాంకేతికత బదలాయింపు లేదా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అన్నది ఎంత ప్రభావవంతమైనదీ అన్న విషయం పలు అంశాల మీద ఆధారపడి ఉంటుంది. అందులో అన్నింటికన్నా ముఖ్యమైనది భాగస్వామ్య పక్షాల ప్రమేయం. భాగస్వామ్య పక్షాల మధ్య అవగాహనలో, స్ఫూర్తిలో తేడాలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ప్రభావహీనంగా ఈ సాంకేతికత బదలాయింపు ఉంటుంది.

ఒక సంస్థ సాంకేతికత బదలాయింపు ప్రక్రియను పలు అంశాలు ప్రభావితం చేస్తూ ఉంటాయి. ఆ సంస్థలో ఉన్న అంతర్గత నిపుణులు, వెలుపలి సాంకేతిక పరిజ్ఞానం విషయంలో వారికి ఉన్న లభ్యత లేదా అందుబాటు, ఇతర పరిశోధనా సంస్థలు లేదా సోదర సంస్థలతో సంబంధాలు, తగిన యాజమాన్య, చట్టపరమైన, పాలనాపరమైన వాతావరణంతో పాటు సాంకేతికతను అందించే సంస్థ కూడా ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తాయి.

ఇక సాంకేతికత బదలాయింపు ఫలితాలు లేదా లక్ష్యాసాధనలు ఎలా ఉంటాయో చూద్దాం. (i) ఉత్పత్తుల సంఖ్య పెరుగవచ్చు, (ii) ఉత్పత్తి బయటకు వచ్చే

కాలప్రమాణం లేదా సమయం తగ్గవచ్చు, (iii) ఖర్చు తగ్గి, ఉత్పత్తి పెరుగవచ్చు, (iv) అమ్మకాలు పెరుగవచ్చు. అంతర్గత పరిశోధనాభివృద్ధి ప్రయత్నాల స్థాయిని బట్టి వెలుపలి నుంచి తెచ్చుకున్న సాంకేతికతకు, సంస్థ పనితీరుకు మధ్య సంబంధం ఉంటుందని అధ్యయనాలు ఋజువుచేస్తున్నాయి. ఈ విషయం భారత ఎంఎస్ఎంఈ ఇంజనీరింగ్ సంస్థల విషయంలో కూడా ఇటీవల బెంగుళూరులో ఋజువైంది. సాంకేతికత బదలాయింపుతో పాటుగా సంస్థలో ఉన్న ఆవిష్కరణ సామర్థ్యంతోపాటు సంస్థ తాలుకు పోటీతత్వం వాటి ఆర్థికపరమైన పనితీరుకు దోహదం చేశాయని వెల్లడి అయింది. కాబట్టి విజయవంతమైన సాంకేతికత బదలాయింపు, మెరుగైన ఆర్థికపరమైన పనితీరును సాధించాలంటే, ఎంఎస్ఎంఈలకు కూడా కొంత బలమైన అంతర్గత సాంకేతిక–ఆర్థిక బలం ఉండాలి. ఇదొక పూర్వ నియమం (బాల సుబ్రమణ్యం 2015). ఈ చర్చ నేపథ్యంలో, సాంకేతిక ఉన్నతీకరణ కోసం ఎంఎస్ఎంఈలకు విధానపరమైన మద్దతు అందించేప్పుడు, వాటి లక్ష్యాలు, వనరులు, మార్గాలు, లక్ష్యసాధనలు మొదలైన వాటి విషయంలో ఒక సైద్ధాంతిక పరిధిని ఇక్కడ ప్రతిపాదించడం జరిగింది.

## 4. సాంకేతికత బదలాయింపు – ఎంఎస్ఎంఈలు: ఒక సైద్ధాంతిక చట్రం

భారతీయ ఎంఎస్ఎంఈలు ప్రాంతీయ మార్కెట్లో నిలకడగా ఉండేందుకు, అంతర్జాతీయ మార్కెట్లో పురోగమించేందుకు సాంకేతిక అభివృద్ధి చాలా కీలకమైనది. సాంకేతికంగా వెనుకబడిపోతే ఎంఎస్ఎంఈలు నిర్వీర్యమైపోతాయని ఇప్పటికే పలుమార్లు నిరూపితం అయింది కూడా. అందువల్ల సాంకేతిక అభివృద్ధి చాల ప్రధానం. గ్లోబల్ పోటీతత్వానికి అది ప్రాణవాయువు వంటిది (ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ 2011, టి.ఐ.ఎఫ్.ఎ.సి 2017).

### 4.1 సాంకేతికత బదలాయింపు లక్ష్యాలు

సాంకేతికత బదలాయింపు వల్ల ఎంఎస్ఎంఈలకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. సాధారణంగా భారతీయ ఎంఎస్ఎంఈలకు సాంకేతిక అనుభవం తక్కువగా ఉంటుంది. అవి అంతర్గతంగా పరిశోధనాభివృద్ధుల ద్వారా సాంకేతికతను మెరుగుపర్చుకోవాల్సి ఉంటుంది. అందుకు కావాల్సిన ఖర్చును భరించే సామర్థ్యం వాటికి ఉండదు. పరిశోధనల్లో ఉండే రిస్కును భరించే ఆర్థిక, ఇతరబలం కూడా వాటికి ఉండదు. అందువల్ల స్వంతంగా సాంకేతికాభివృద్ధిని సాధించడం వాటికి కష్టం. పైపెచ్చు అంతర్గతంగా సాంకేతిక అభివృద్ధిని సాధించడానికి చాలా సమయం పడుతుంది. కూడా. ఒక్కోసారి మితిమీరిన జాప్యం కూడా జరుగవచ్చు. అందుచేతే అవి స్వంతంగా సాంకేతిక పరిశోధనలు చేపట్టడానికి సుముఖంగా ఉండకపోవచ్చు. సాంకేతికత బదలాయింపు ప్రక్రియను అవలంబించడం వల్ల అవి అటు సమయాన్ని, ఇటు డబ్బును ఆదా చేసుకోగలవు. పైపెచ్చు అంతర్గతంగా సాంకేతికానుభవ లేమిని అధిగమించే అవకాశం కూడా ఉంటుంది. నేరుగానే సాంకేతిక ఉన్నతిని సాధించవచ్చు.

### 4.2 సాంకేతికత బదలాయింపుకు ప్రధాన వనరులు, మార్గాలు

సాంకేతికత బదలాయింపు విషయంలో ఎంఎస్ఎంఈలకు పలు వనరులు ఉన్నాయి.

(i) సాంకేతిక సమాచారం, సాంకేతిక సహాయం వంటివి అందించే సాంకేతిక బ్యాంకులు ఉన్నాయి. వాటిని భారత ప్రభుత్వం తరపున మైక్రో, చిన్నతరహా, మధ్యతరహా సంస్థల మంత్రిత్వ శాఖకు చెందిన డెవలప్మెంట్ కమిషన్ నిర్వహిస్తోంది.

(ii) ఒక విశ్వవిద్యాలయం లేదా ఇంజనీరింగ్ సంస్థ (ఐఐటీ లేదా ఎన్ఐటీ లేదా ఐఐఎస్సీ లేదా ఇతర ఇంజనీరింగ్ కాలేజీలు) – ఇవి తమ ల్యాబోరేటరీల్లో అభివృద్ధి చేసిన టెక్నాలజీలను ఎంఎస్ఎంఈలకు అందచేస్తాయి. ఉదాహరణకు టైఫాక్ – ఎంఎస్ఎంఈ కార్యక్రమాలు (టైఫాక్ – 2017).

(iii) ప్రభుత్వం ప్రోత్సహించిన పరిశోధనా సంస్థ – ఉదాహరణకు టెక్నాలజి రీసెర్చి సెంటర్. ఇలాంటి వాటి వల్ల సాంకేతికతను స్థానికంగా గానీ, ఇతర దేశాల నుంచి గానీ తెప్పించుకోవచ్చు.

(iv) సాంకేతికతను వాణిజ్యపరంగా మార్కెట్ చేసే జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ (ఎన్ఆర్డీసీ). ఈ సంస్థ కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) పరిశోధనాశాలలో తయారైన సాంకేతికతను మార్కెట్ చేస్తుంది. ఇవి ప్రధానంగా ఎంఎస్ఎంఈలకు సాంకేతికతను బదలాయింపుకు సాయపడతాయి.

(v) నేషనల్ మానుఫ్యాక్చరింగ్ కాంపిటిటివ్ ప్రోగ్రాం కింద క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఉన్నది.

(vi) ఏదైనా ఒక పెద్ద సంస్థ (ఒక దేశీయ ప్రైవేటు సంస్థ కావచ్చు, ఒక ప్రభుత్వ రంగ సంస్థ కావచ్చు, లేదా బహుళ జాతీయ సంస్థ కావచ్చు)తో ఎంఎస్ఎంఈలు ఒప్పందం కుదుర్చుకోవచ్చు.

(vii) ఒక ప్రొఫెషనల్ సాంకేతిక సలహాదారు (భారత ప్రభుత్వంలోని డిపార్టుమెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వద్ద నమోదైన సంస్థ లేదా వ్యక్తి) తగిన సాంకేతికతను గుర్తించి అది దేశీయంగా ఉన్నా లేదా విదేశాల్లో ఉన్నా, దాన్ని ఎలా పొందవచ్చో తెలియజేయడం, సాయపడడం.

(viii) సాంకేతిక విద్యను ప్రోత్సహించడం, లేదా సంస్థ సిబ్బందికి ఉన్నత విద్యలో

లేదా పరిశోధనా సంస్థల్లో శిక్షణ ఇప్పించడం, తద్వారా సంస్థాగతమైన సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవడం, సంస్థకు ఆవలి నుంచి తగిన సాంకేతికతను అందిపుచ్చుకోవడం.

(ix) సాంకేతిక ప్రదర్శనల్లో, సాంకేతిక సమావేశాల్లో పాలు పంచుకోవడం, సాంకేతిక వార, మాస పత్రికలను తెప్పించుకుని అధ్యయనం చేయడం, అంతర్జాలంలో తగిన వనరులను, మూలాలను వెదికి పట్టుకుని, మార్గాలను శోధించి వెలుపలి నుంచి సాంకేతికతను స్వీకరించడం.

(x) సాంకేతిక లైసెన్సులు – పేటెంటులు, ట్రేడుమార్కులు, కాపీరైట్లు, ట్రేడ్ సీక్రెట్లు, ఇతర మేథోపరమైన హక్కులు ఉన్న సంస్థలతో లైసెన్సుకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చు కోవడం, దానికి తగిన వెల చెల్లించడం.

(xi) ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికతను కొనుగోలు చేయడం మరో పద్ధతి. అమ్మకందార్ల వద్ద నుంచో, సరఫరాదారుల నుంచో, లేదా వాణిజ్య సంస్థల వద్ద నుంచో ఇలా కొనుగోలు చేయవచ్చు.


(xii) ఇండియా ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ అనే సంస్థ మైక్రో, చిన్న తరహా, మధ్యతరహా సంస్థలకు ఒక వేదికగా నిలుస్తుంది. ఈ సంస్థ సాయంతో గ్లోబల్ స్థాయిలో కొత్త సాంకేతికతను, అప్పుడే వెలికివస్తున్న సాంకేతికతను అందుకోవచ్చు, వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు.

### 4.3 సాంకేతికత బదలాయింపు వల్ల ప్రయోజనాలు

సాంకేతికత బదలాయింపు వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి.

● ఉత్పాదకతలో పెరుగుదల, ● ఖర్చుల్లో తగ్గుదల, ● ఉత్పత్తి పెంపు, ● ఉత్పత్తుల రకాల్లో పెంపు, ● కొత్త ఉత్పత్తుల తయారీ, ● కొత్త ఉత్పత్తుల రూపకల్పన, ● ఉత్పత్తుల మెరుగైన నాణ్యత, ● అంతర్జాతీయ మార్కట్లో ప్రవేశం, ● అమ్మకాల్లో పెరుగుదల, మార్కెట్ వాటాలో పెరుగుదల.

చివరిగా సంగ్రహంగా చెప్పుకోవాల్సి వస్తే, ఎంఎస్ఎంఈల్లో సాంకేతికత ఉన్నతీకరణ (వివిధ వనరుల, మార్గాల ద్వారా సాంకేతికత బదలాయింపు) వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి. సాంకేతికంగా వెనుకబడిపోవడాన్ని అధిగమించడం, విస్తరణ, అంతర్జాతీయ మార్కెట్లో ప్రవేశించడం వంటివి. సాంకేతికంగా ఉన్నతీకరణ సాధించడం కోసం ఎంఎస్ఎంఈలు వివిధ ప్రత్యమ్నాయ వనరుల నుంచి సాంకేతికత బదలాయింపు మీద దృష్టి సారించాలి. సాంకేతికత మూల వనరును గుర్తించిన తర్వాత బదలాయింపు ప్రక్రియను, మార్గాన్ని ఖరారు చేసుకుని ఆ దిశగా ప్రయత్నించాలి. ఇలా చేస్తే ఎంఎస్ఎంఈలు తమ లక్ష్యాలను, లక్ష్యాల్లో కొన్నింటినైనా, చేరుకోగలుగుతాయి. ఫలితంగా వాటి ఆర్థిక పనితీరు, పోటీతత్వం మెరుగౌతుంది. ప్రస్తుత కాలంలో, టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ద్వారా సాంకేతికత ఉన్నతీకరణ వైపు పయనిస్తున్న ఎంఎస్ఎంఈల సంఖ్య పెరుగుతోంది. దీని వల్ల భారతీయ ఆర్థికం మరింత మెరుగౌతుంది.




■

# చిన్న పరిశ్రమలకు చేయూత

– శిశిర్ సిన్హా



**కేంద్రప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధి చట్టం, 2006కు సవరణలు ప్రతిపాదించింది. పెట్టుబడి పరిమితులను ఉదారంగా పెంచడం దీని లక్ష్యం. సూక్ష్మ పరిశ్రమలకు రూ.25 నుండి రూ.50 లక్షలకు, చిన్న పరిశ్రమలకు రూ.50 లక్షలు–రూ.10 కోట్ల వరకు (ప్రస్తుతం ఇది రూ.25 లక్షలు–రూ.5 కోట్లుగా ఉంది), మధ్యతరహా సంస్థలకు రు.10–30 కోట్లు (ఇప్పుడది రూ.5–10 కోట్లుగా ఉంది) టర్నోవరుని నిర్ణయించింది.**

ఒక వస్తువును ఉత్పత్తి చేయడం లేదా తయారుచేయడం ఎంత ముఖ్యమో, అదెవరికోసం తయారుచేసారో వారికి చేర్చడం కూడా అంతే ముఖ్యం. అంటే ఆ వస్తువులను మార్కెట్‌కు చేర్చడం అంత ముఖ్యమని చెప్పడం దీని ఉద్దేశం. కానీ అదంత సులభమా? కానేకాదు. ఈ విషయాన్ని పెద్దకంపెనీలతో ప్రస్తావిస్తే వాళ్ళేమంటారంటే – 'మార్కెట్‌లో మా వస్తువులు ఆకర్షణీయంగా కనబడి అమ్ముడు పోవడానికి లక్షలు, కోట్లల్లో ఖర్చు పెడుతుంటాం' అంటారు. ఈ పని సజావుగా సాగడానికి వాళ్ళు మార్కెటింగ్ నిపుణుల సాయం తీసుకుంటారు. జేబులు బరువుగా ఉన్నవాళ్ళకు ఇది సులభసాధ్యంలాగే కనబడినా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (Micro, Small and Medium Enterprises-MSMEs) మాటేమిటి? వాటివద్ద వనరులు చాలా పరిమితంగా ఉంటాయి కదా! మార్కెట్టుకు తీసుకెళ్ళడం కష్టమే, తీసుకెళ్ళినా అక్కడ దేశ, విదేశీ పోటీకి తట్టుకుని నిలబడడం కష్టమే. మరి దానికేం పరిష్కారం లేదా?

ఆ ప్రశ్నకు సమాధానం చెప్పుకునే ముందు ఈ కింది విషయాలు గమనించండి.

ఎ. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు అంటే ఏమిటి ?

జ. బాక్స్ చూడండి.
(37వ పేజీలో చూడండి)

బి. నమోదయిన MSMEలు ఎన్ని ఉన్నాయి?

జ. మొత్తం 65,91,870 నమోదయి ఉన్నాయి. వీటిలో 15,63,974 చిన్నతరహా పరిశ్రమల కింద, ఔత్సాహిక తరగతిలో 21,96,902, ఉద్యోగ్ ఆధార్ తరగతిలో 28,30,994 ఉన్నాయి.

సి. ఆర్థిక వ్యవస్థలో వీటి వాటా ఎంత ?

జ. కేంద్ర గణాంకవిభాగం అందించిన సమాచారం ప్రకారం 2013-14, 2014-15, 2015-16 లో MSMEల వాటా– స్థూల విలువ Gross Value Added (GVA)లో ప్రస్తుత ధరల ప్రకారం 32.26శాతం, 31.86శాతం, 31.60శాతం. ఇదే కాలంలో స్థూల దేశీయోత్పత్తి (GDP) 29.76శాతం, 29.39శాతం, 28.77శాతం.

డి. ఉపాధి కల్పనలో MSME లవాటా ఎంత?

జ. 2009 వరకు అందిన సమాచారం మేరకు మొత్తం 8.05కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. అయితే CII

సీనియర్ ఎకనమిక్ & బిజినెస్ జర్నలిస్టు, న్యూఢిల్లీ.
E-mail: hblshishir@gmail.com

వంటి పరిశ్రమల సమాఖ్యలు. ఈ సంఖ్య 12కోట్లదాకా ఉంటుందని అంచనా వేస్తున్నాయి.

ఇ. ఎగుమతుల్లో వాటా ?

జ. దాదాపు 45%.

ఈ సమాచారాన్నిబట్టి దేశ ఆర్థిక వ్యవస్థలో వీటిపాత్ర ఎంత ప్రముఖంగా ఉన్నదో చూసాం. చిన్నవా, పెద్దవా అన్న మీమాంస కాస్త పక్కనబెడితే, ఇవి దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను అందుకోవాల్సిన అవసరాన్ని ఈ సమాచారం నొక్కి చెబుతున్నది. అయితే ఉన్న పరిమిత వనరులను మార్కెటింగ్‌కోసం ఇవి ఖర్చుపెట్టలేవు గనుక చాలా మటుకు ప్రభుత్వం మీద ఆధారపడవచ్చు. వీటికోసం ముఖ్యంగా సూక్ష్మ, చిన్న పరిశ్రమలవారి కోసం ప్రభుత్వం వద్ద ఏయే పథకాలు ఉన్నాయో చూద్దాం.

**మార్కెటింగ్ సహాయ పథకం**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ (National Small Industries Corporation - NSIC) ద్వారా ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. స్వదేశీ, విదేశీ ప్రదర్శనలు, వాణిజ్య ప్రదర్శనలు, అమ్మకందారులు, కొనుగోలుదారుల సమావేశాలు, సదస్సులు, ఉమ్మడి వేదికలవంటి వాటిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు పాల్గొనడానికి, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఈ పథకం వీలు కల్పిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను అవకాశాలుగా మలుచుకోగల సామర్థ్యాలను పెంపొందించుకుని తమ స్థాయిని పెంచుకోవడానికి ఇవి ఉపయోగపడతాయి.

**అధునాతన సాంకేతిక పథకం**

**స్వదేశీ, విదేశీ మార్కెట్ :**

సూక్ష్మ, చిన్న పరిశ్రమలు, సంస్థల ఉత్పత్తులను ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దేశ, విదేశీ మార్కెట్లలో వారి సరుకును విక్రయించడానికి వీలు కల్పించే బార్‌కోడ్ లభించేటట్లు చూడడం, ప్రభుత్వ సేకరణ విధానానికి అనుగుణంగా మార్కెట్ అనుసంధానత కల్పించడం, అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు నిర్వహించడంద్వారా విదేశీ వ్యాపారంలోని అనుకూలతలు, ప్రతికూలతలపట్ల, ఎగుమతి- దిగుమతి విధానాలపట్ల అవగాహన కల్పించడం, అధునాతన ప్యాకేజింగ్, మార్కెటింగ్ నైపుణ్యాలను వారికి అందుబాటులో ఉంచడంవంటివి ఈ పథకంకింద చేపట్టే కార్యక్రమాలు.

ఆర్థికసాయం పొందడానికి ఇవి విధిగా ప్రభుత్వంలో నమోదుచేసుకుని ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే వాణిజ్య ప్రదర్శనల్లో పాల్గొనడానికి ముందుకు వచ్చే సంస్థల ప్రతిపాదనలను పరిశీలించి ముందు వచ్చినవారికి ప్రాధాన్యత ప్రాతిపదికపై వారిని ఎంపికచేసి పంపుతారు. గరిష్టంగా10మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొనే అవకాశం ఉంటుంది.

ఆ ప్రదర్శనల్లో పాల్గొనే సంస్థలకు అద్దెఖర్చులో 80శాతం, ఎస్/ఎస్‌టి/ మహిళలు/దివ్యాంగులకు 100శాతం ప్రభుత్వం చెల్లిస్తుంది. అలాగే ఇతరత్రా అత్యవసర ఖర్చులుకూడా రూ. 10వేలకు మించకుండా వాస్తవ ఖర్చు భరిస్తుంది.

దేశీయంగా అయితే సంవత్సరానికి రెండు కార్యక్రమాల్లో ఒక సంస్థ పాల్గొనవచ్చు. మొత్తం ఒక కార్యక్రమానికి గరిష్టంగా ప్రభుత్వం రు. 10లక్షలవరకు ఖర్చుపెడుతుంది.

అంతర్జాతీయ ప్రదర్శనల్లో పాల్గొనే సంస్థలకు ఈ ఖర్చు కొద్దిగా ఎక్కువగా చెల్లిస్తారు. విమాన ఖర్చులుకూడా ఇస్తారు. ISO 9000/14000 సర్టిఫికేషన్ పొందడంలో ప్రభుత్వం ఈ పథకం కింద చేయూతనందిస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక సంస్థ ఒక్కసారి మాత్రమే ఈ ఆర్థిక సాయాన్ని వినియోగించుకుని పాల్గొనవచ్చు. విదేశాల్లో జరిగే కార్యక్రమాలకు ఒక్కదానికి గరిష్టంగా రు. 25లక్షల వరకు ప్రభుత్వం ఖర్చుపెడుతుంది.

**బార్‌కోడ్ :**

ఉత్పత్తుల మార్కెటింగ్ స్పందన, ధరలు, నిల్వలవంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని తదనుగుణంగా ఉత్పాదకతో, పనిసామర్థ్యంతో మెరుగులు దిద్దడానికి వీలు కల్పించే బార్‌కోడ్‌ను పొందే విషయంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. మొత్తం రిజిస్ట్రేషన్ ఖర్చులో 75%, మొదటి మూడేళ్ళ వార్షిక ఫీజునుకూడా ప్రభుత్వం చెల్లిస్తుంది.

**ఉమ్మడి వేదికలు :**

విక్రేతల అభివృద్ధి కార్యక్రమం (Vendor Development Programme -VDP) పథకం కింద సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల వ్యాపారాభివృద్ధికి ప్రభుత్వం ఉమ్మడి వేదికలను జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేస్తుంది. జాతీయస్థాయిలో మూడురోజులపాటు జరిగే వేదికలకు భారీ కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థలు హాజరయి సూక్ష్మ, చిన్న పారిశ్రామిక వేత్తలతో పరస్పర సహకారంపై విస్తృతంగా చర్చలు జరుపుతారు. రాష్ట్రస్థాయిలో ఒకటో రెండో పెద్ద పరిశ్రమలతో భేటీ ఏర్పాటుచేస్తారు.

**ప్రాధాన్యతపై సేకరణ :**

కేంద్రమంత్రిత్వశాఖలు, విభాగాలు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల సేవలు, సామాగ్రికి సంబంధించి వాటి వార్షిక అవసరాలలో 20శాతం MSMEల నుంచి కొనుగోలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసారు. ఇవి ఏప్రిల్ 1, 2012 నుండి

అమలవుతున్నాయి. ఈ 20 శాతంలో కూడా 4 శాతం ఎస్‌సి/ఎస్‌టిలలకు చెందిన MSME ల ఉత్పత్తులకు సేవలకు కేటాయిం చాలి.

**నాణ్యతకు పెద్దపీట :**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు వాటి ఉత్పత్తుల, సేవల నాణ్యత విషయంలో భారీ పరిశ్రమలతో, సంస్థలతో పోటీపడగలవా! అంతస్థాయిలో పోటీపడలేక పోయినప్పటికీ వాటికి దీటుగా నిలబడక తప్పదు. ఎగుమతుల వ్యాపారంలో ఇది తప్పనిసరి చర్య. దానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో జడ్ (ZED) పేరిట ఒక పరిష్కారాన్ని చూపారు.

జడ్‌అంటే జీరో డిఫెక్ట్.అంటే లోపాలు లేని ఉత్పత్తులని. జీరోడిఫెక్ట్, జీరో ఎఫెక్ట్ రేటింగ్ రావడానికి 50 రకాల పరీక్షలు పెడతారు.ఈ సర్టిఫికేషన్ రావడం ఖర్చుతో కూడుకున్న పని. దానికి కూడా ప్రభుత్వం చేయూతనిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రు.491కోట్లు. దీనికి ప్రభుత్వ వాటా రు.365కోట్లుకాగా, మిగిలిన రూ. 126 కోట్లు MSMEలు పెట్టుకుం టాయి. భారత నాణ్యతల పరీక్షా సంస్థ (Quality Council of India - QCI) దీన్ని పర్యవేక్షిస్తుంది. ఇప్పటివరకు 3200 MSMEలు జడ్ సర్టిఫికేషన్‌కోసం నమోదు చేసుకున్నాయి.

ఈ పథకాల్లో విశేషం ఏమిటంటే -అంశాలవారీగా కేటాయింపులను లక్ష్యంగా నిర్ణయించు కోవడం. ఉదాహరణకు -ఖాదీగ్రామోద్యోగ్ కమిషన్‌కు మార్కెట్ అభివృద్ధి పథకం కింద రూ.341 కోట్లకు పైగా కేటాయించారు. 2016-17లో ఖాదీ ఉత్పత్తులు రూ.1300 కోట్లకు పైగా సాధించాలనీ, అమ్మకాలు రూ.1800 కోట్లకు పైగా ఉండాలని నిర్దేశించుకున్నారు. వీటివల్ల 19.5లక్షలమందికి పైగా ఉపాధిలభిస్తుంది.

2015లోనే మోదీ ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధి చట్టం, 2006కు సవరణలు ప్రతిపాదించింది. ఎప్పుడో 11ఏళ్ళనాడు నిర్ణయించిన పెట్టుబడి పరిమితులను ఉదారంగా పెంచడం దీని లక్ష్యం. సూక్ష్మ, పరిశ్రమలకు రూ.25 నుండి రూ.50 లక్షలకు, చిన్న పరిశ్రమలకు రూ.50 లక్షలు- రూ.10 కోట్లవరకు (ప్రస్తుతం ఇది రూ.25 లక్షలు- రూ.5 కోట్లుగా ఉంది), మధ్యతరహా సంస్థలకు రు.10-30 కోట్లు (ఇప్పుడది రూ.5-10 కోట్లుగా ఉంది). ఇవన్నీ ఉత్పాదక రంగంవరకే. అలాగే సేవారంగంలో కూడా సూక్ష్మ పరిశ్రమలకు రూ. 20 లక్షల వరకు, చిన్న పరిశ్రమలకు రూ. 25 లక్షలు-రూ. 5 కోట్ల వరకు, మధ్యతరహా వాటికి రూ. 15 కోట్ల వరకు పెంచాలని ప్రతిపాదించారు.

ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందాల్సిఉంది. అది చట్టమయితే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు నూతన ఉత్తేజాన్ని పొందుతాయి.

బాక్స్-1

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిర్వచనం.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల చట్టం 2006 ప్రకారం, వీటిని రెండు వర్గాలుగా విభజించారు.

| తయారీ పరిశ్రమలు | సేవల సంస్థలు |
|---|---|
| యంత్రాలనుపయోగించి ఏదేని వస్తు తయారీ లేదా ఉత్పత్తి చేసే లేదా ఏదేని ఉత్పత్తికి విలువను పెంచేపనిలో ఉన్న సంస్థలను తయారీ సంస్థలంటారు. రూ. 25 లక్షల వరకు పెట్టుబడి రూ. 25 లక్షల నుండి- రూ. ఐదుకోట్ల వరకు సూక్ష్మ, మరియు, రూ. ఐదు కోట్ల నుండి, పదికోట్ల వరకు అవసరమైని మధ్య తరహా సంస్థలు. | సేవలనందించే సంస్థలు. రూ. 10 లక్షలవరకు పెట్టుబడి అవసరమైన సంస్థలు సుక్ష్మ సంస్థలు. రూ. 10 లక్షల నుండి, రెండు కోట్లవరకు పెట్టుబడి అవసరమైన సంస్థలు చిన్న సంస్థలు. రెండు కోట్ల నుండి, ఐదు కోట్ల వరకు పెట్టుబడి అవసరమైనవి మధ్య తరహా పరిశ్రమలు. |

పట్టిక-1

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలనుండి సేకరణ (రూ. కోట్లలో)

| సంవత్సరం. | మొత్తం సేకరణ | ఎం.ఎస్.ఎం.ఈ. లనుండి సేకరణ |
|---|---|---|
| 2014-15 (133 సిపిఎస్యులు) | 1,31,766.86 | 15,300.57 |
| 2015-16 (116 సిపిఎస్యులు) | 1,34,848.14 | 18,246.15 |
| 2016-17 (60 సిపిఎస్యులు) | 55,291.64 | 13,288.96 |

# తెలంగాణలో సత్ఫలితాలిస్తున్న 'భూ సర్వే'

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన సమగ్ర భూ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతుల సంక్షేమం కోసం ఈ సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్నది. సుమారు 80 సంవత్సరాల క్రితం 1932 – 36 మధ్యకాలంలో నిజాం పరిపాలనలో సమగ్ర భూ సర్వే జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు భూ సర్వే జరగకపోవడంతో భూ రికార్డుల్లో ఎన్నో అవకతవకలు జరిగాయి. రైతులకు సంబంధించి సరైన రికార్డులు లేకపోవడంతో భూ యాజమాన్య హక్కు విషయంలో పలు తగాదాలు, ఇబ్బందులు చోటుచేసుకున్నాయి. వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. రైతులకు రుణాలు రావడం కూడా ఇబ్బందిగా మారింది. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా సమగ్ర భూ సర్వే నిర్వహించడమే మేలని తెలంగాణ సర్కార్ భావించింది. దీంతో ముఖ్య మంత్రి భూ సర్వేకు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 15న ఈ సమగ్ర భూ సర్వే తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభించారు. మొదటి విడత భూ సర్వే పూర్తయింది. మొత్తం 1219 గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేసి 23.96లక్షల ఎకరాల రికార్డులను సరిచేశారు. ఈ సర్వేను పరిశీలించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి (భూ వనరులు) హుకుమ్ సింగ్ ఇది మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.

### సర్వే విధానం

"రాష్ట్రంలోని 10,875 రెవెన్యూ గ్రామాల పరిధిలో గ్రామం యూనిట్‌గా ఈ సర్వే జరుగుతుంది. ఒక్కో గ్రామంలో నెల రోజుల పాటు అధికారులు ఉండి రైతుల సహకారంతో భూ రికార్డులను అప్ డేట్ చేసి వాటిని ఆన్ లైన్‌లో ఉంచుతారు. రికార్డులన్నీ సరిచేసిన తర్వాత కొత్త పాస్ పుస్తకాలు ఇస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా సంస్కరణలు తెస్తారు. పారదర్శకంగా ఉండే రిజిస్ట్రేషన్ విధానం తెస్తారు. రిజిష్టర్ అయిన రోజే మ్యుటేషన్ చేసే విధంగా అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. "తెలంగాణ ఏర్పడక ముందు ఏ వివరాలు సరిగ్గా ఉండేవి కాదు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి ఏది ఎలా ఉంది అనే విషయంలో అవగాహన వచ్చింది. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడానికి నిర్దిష్ట ప్రాతిపదిక ఏర్పడింది. అలాగే ఇప్పుడు భూ సర్వే ద్వారా అటు రైతులకు పెట్టుబడి పథకం, ఇటు రిజిస్ట్రేషన్ల వ్యవహారం సక్రమంగా జరుగుతుంది.

### 15 మందితో గ్రామ కమిటీ..

గ్రామ, మండల, జిల్లాస్థాయి రైతు సంఘాల సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామ కమిటీలో 15 మంది, మండల, జిల్లా కమిటీల్లో 24 మంది చొప్పున సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర కమిటీని 42మందితో ఏర్పాటుచేస్తారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిథ్యం కల్పించేలా గ్రామ కమిటీల కూర్పు ఉంటుంది. ఇందులో మూడో వంతు మహిళా రైతులు కూడా ఉంటారు. గ్రామ కమిటీలో ఉన్న వారిలో నుంచి మండల కమిటీలను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రస్థాయి కమిటీని ముఖ్యమంత్రి నియమిస్తారు.

### తహసీల్దార్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు

భవిష్యత్‌లో తహసీల్దారు కార్యాలయాలనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలుగా మారుస్తారు. రిజిస్ట్రేషన్‌చేసే అధికారాన్ని తహసీల్దారులకు అప్పగించడానికి యోచిస్తున్నారు. క్రయ విక్రయాలకు సంబంధించిన వివరాలను నాలుగు రోజుల్లో తహసీల్దార్ తన కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పాసుపుస్తకాలు, పహాణీల నిర్వహణను కూడా మరింత సరళం చేయాల్సి ఉంది. కొత్త పాసుపుస్తకాలు ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెవెన్యూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేయడానికి రికార్డుల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకోవడానికి కొత్త విధానాన్ని తీసుకురానున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అవసరమైన మార్పులు చేయాల్సి ఉంటుందని, దీనికోసం చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

### కేంద్ర సహకారం అవసరం : సీఎం కేసీఆర్

పెద్ద ఎత్తున చేపట్టే ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం తరుపున సహకారం కావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరిగాక, దేశ వ్యాప్తంగా కూడా నిర్వహించడానికి ఇక్కడి అనుభవం పనికొస్తుందని, త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి కేంద్రానికి పంపుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ తనను కలిసిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి (భూ వనరులు) హుకుమ్ సింగ్‌కు తెలిపారు.


### రైతుల్లో ఆనందం :

మొదటి విడతలో 80 శాతానికి పైగా భూ విస్తీర్ణానికి సంబంధించి స్పష్టత వచ్చింది. క్షేత్ర స్థాయిలో మంచి ఫలితాలొస్తున్నాయి. ఏళ్ళ తరబడి పేరుకు పోయిన సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ■

తెలంగాణ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సౌజన్యంతో

# చిన్న తరహా పరిశ్రమలు - సానుకూల వాతావరణం

– డాక్టర్ అశ్వని మహాజన్




**చైనా నుంచి వచ్చి పడుతున్న దిగుమతుల కారణంగా దేశీయ పరిశ్రమలపై పెను ప్రభావం పడుతోందన్న అంశంపై ఎవరికీ ఏ సందేహం లేకపోయినా, అదే సమయంలో ఆ దేశంలో అక్కడి ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలకు ఎలాంటి ప్రోత్సాహాలను అందిస్తోంది, ఎలాంటి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది, తత్ఫలితంగా ప్రపంచ తయారీ దేశంగా చైనా ఎలా అవిర్భవించింది అన్న అంశాలను మనం అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.**

భారతీయ ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమలకు ఎప్పుడూ ప్రముఖ స్థానం ఉంటుంది. అది ఉత్పత్తికి సంబంధించిందైనా, ఉపాధి కల్పన అయినా, ఎగుమతులకు చెందిన అంశమైనా చిన్న పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో పాటు వికేంద్రీకరణ, సమానత్వంతో కూడుకున్న అభివృద్ధికి చిన్న తరహా పరిశ్రమ చక్కటి వాహనంగా పనిచేస్తోంది. అందువలన, మన ఆర్థిక విధానం చిన్న తరహా పరిశ్రమలను పరిరక్షించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా సరైన దిశలో పని చేయాల్సి ఉంటుంది. అయితే, గడిచిన రెండు దశాబ్దాలుగా ఈ రంగం తీవ్రమైన సంక్షోభానికి గురై ఉంది. పెద్ద సంఖ్యలో చిన్న తరహా పరిశ్రమలు మూతపడడంతో అది ఉపాధి కల్పనకి పెద్ద గండి పడడమే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధి కూడా క్షీణించడానికి కారణమైంది.

**సరళీకృత, ప్రపంచీకరణ ప్రభావం:**

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆమోదించిన పారిశ్రామిక విధానంలో భారీ ప్రైవేటు పరిశ్రమలపై అనేకమైన ఆంక్షలు విధించారు. ఆ రోజుల్లో పారిశ్రామిక విధానాన్ని 'లైసెన్స్, కోటా రాజ్'గా అభివర్ణించేవారు. అప్పటికే ఉనికిలో ఉన్న పరిశ్రమలు విధాన నిర్ణయానికి అనుగుణంగా బతకనేరిస్తే, కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి వచ్చే వారికి అవరోధంగా ఉండేది.

ఇకపోతే చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించినంత వరకు, వినియోగదారుల వస్తు తయారీకి ఈ చిన్న పరిశ్రమలకు అనుమతులుండేవి. అదే కాకుండా అనేక వస్తువుల తయారీని చిన్న తరహా పరిశ్రమలకే రిజర్వు చేయడం కూడా జరిగింది. అదే విధంగా చిన్న తరహా పరిశ్రమలు తయారు చేసే వస్తువుల కొనుగోలుకు, ధరల నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వ పరంగా అనేక సదుపాయాలుండేవి. అయితే తరువాతి కాలంలో వచ్చిన నూతన పారిశ్రామిక విధానం ఈ రిజర్వేషన్ విధానాన్ని సమూలంగా మట్టి కరిపించింది. మార్కెట్‌లో పోటీ తత్వాన్ని పెంచే నెపంతో చిన్న తరహా పరిశ్రమలకు ఉన్న రాయితీలు నెమ్మదిగా అటకెక్కాయి. సాంకేతిక అభివృద్ధికి చిన్న తరహా పరిశ్రమలకిచ్చే రాయితీలు అడ్డు పడుతున్నాయని, దీంతో పోటీ తత్వం దెబ్బ తింటోందనే వాదనలు తెరపైకి వచ్చాయి. పరిరక్షణ అంటే అసమర్థతను కాపాడడమే నని, దీంతో అంతర్జాతీయంగా పోటీ పడే

స్వదేశీ జాగరణ్ మంచ్, న్యూఢిల్లీ.
E-mail: ashwanimahajan@rediffmail.com

సత్తా దేశానికి తగ్గిపోతోందని వాదించారు. దేశీయ చిన్న తరహా పరిశ్రమలను పరిరక్షిస్తూ పోతే విదేశీ మదుపరులు వెనక్కి పోతారని, వినియోగదారుల ఎంపిక కూడా తగ్గిపోతుందనే వాదన వినిపించారు. చిన్న పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం ద్వారా సమానత్వం, వికేంద్రీకరణ, ఉపాధి లభిస్తుందనే వాదనలపై నూతన పారిశ్రామిక విధానం పై చేయి సాధించింది.

ప్రపంచీకరణ యుగంలో నిర్నిబంధ దిగుమతుల విధానంతో అనేక వైవిధ్యపూరిత వస్తువులు, సాంకేతిక పరిజ్ఞానం మనకు అందుబాటులోకి వచ్చినా లక్షలాదిగా చిన్న తరహా పరిశ్రమల మూసివేతకి కారణమైంది. ప్రపంచ పారిశ్రామిక వస్తు నాణ్యతకి దేశీయ చిన్న పరిశ్రమలు పోటీ ఇవ్వలేకపోయాయి. అయినా ఆటోమేటివ్ రంగంలో అనుబంధ పరిశ్రమలుగా దేశీయ చిన్న తరహా పరిశ్రమలు కొంత వృద్ధి రేటు నమోదు చేశాయి. అయితే మరీ ముఖ్యంగా చైనా నుంచి వరదలా వచ్చి పడుతున్న వస్తువుల దిగుమతితో దేశీయ చిన్న తరహా పరిశ్రమ ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. చైనా నుంచి భారీగా దిగుమతి చేసుకొనే ఆట వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్స్, కంప్యూటర్లు ఇతర అనుబంధ వస్తు సామాగ్రి, ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమయ్యే వస్తువులు, పవర్ ప్లాంట్లు తదితరాల కారణంగా మన విదేశీ ద్రవ్య నిల్వలపై భారం పడడమే కాకుండా మన పరిశ్రమలు, వ్యాపారాలు నాశనం కావడంతో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చింది.

## మేక్ ఇన్ ఇండియాని ఎలా ప్రోత్సహించాలి?:

చైనా నుంచి వచ్చి పడుతున్న దిగుమతుల కారణంగా దేశీయ పరిశ్రమలపై పెను ప్రభావం పడుతోందన్న అంశంపై ఎవరికీ ఏ సందేహం లేకపోయినా, అదే సమయంలో ఆ దేశంలో అక్కడి ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలకు ఎలాంటి ప్రోత్సాహాలను అందిస్తోంది, ఎలాంటి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది, తత్ఫలితంగా ప్రపంచ తయారీ దేశంగా చైనా ఎలా అవిర్భవించింది అన్న అంశాలను మనం అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

మన దేశంలో అతి ఖరీదైన విద్యుత్, కాలం చెల్లిన కార్మిక చట్టాలు, సంక్లిష్ట పన్ను విధానం, అత్యధిక పన్ను రేట్లు, రుణాలు తీసుకోవడంలో ప్రతిబంధకాలు, మౌలిక సౌకర్యాల లేమి, పరిశ్రమలు స్థాపించడానికి చట్టపరమైన అవరోధాలు, ఇన్స్పెక్టర్‌రాజ్, పక్కదారి పట్టిన పర్యావరణ చట్టాలు వంటివి ఒక ఆరోగ్యకరమైన వాతావరణంలో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. దిగుమతుల కారణంగా ఏర్పడుతున్న అసమానమైన పోటీ సమస్యే కాకుండా, పరిశ్రమల స్థాపన నుంచి తుదకు ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం వరకు ఉన్న అవరోధాలను అధ్యయనం చేయాల్సి ఉంటుంది. చిన్న పరిశ్రమలకు, పెద్ద పరిశ్రమలకి ఒకే రకమైన చట్టాలుండడాన్ని ఎవరూ సమర్థించరాదు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సంక్లిష్టమైన కార్మిక చట్టాల కారణంగా చిన్న పరిశ్రమలు రెగ్యులర్ కార్మికులకు బదులు కాంట్రాక్ట్ లేబర్‌వైపే మొగ్గు చూపుతున్నాయి. ఈ కాంట్రాక్ట్ లేబర్‌ను మధ్య దళారీలు దోచుకోవడంతో కార్మికులు, యజమానులకు మధ్య ఒక సజీవ సంబంధం లోపించింది. ఫలితంగా ఇటు పరిశ్రమల యజమానులు, అటు కార్మికుల సంక్షేమం దెబ్బ తింటోంది. ఈ సమస్యలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, రెండవ కార్మిక కమిషన్ చిన్న తరహా పరిశ్రమలకు ప్రత్యేక చట్టాలు చేయాలని సిఫార్సు చేసింది. ఈ చర్యకు కార్మిక సంఘాలు సైతం మద్దతు పలికాయి. ఈ దిశగా కొంత కాలం క్రితం చిన్న, మధ్య తరహా పరిశ్రమల బిల్లును తయారు చేశారు. అయితే, చిన్న తరహా పరిశ్రమలకు విడిగా చట్టం చేయాల్సిన అవసరం మాత్రం మిగిలే ఉంది.



## ప్రత్యేకమైన కార్మిక చట్టాలను చేయాల్సిన అవసరముంది:

కార్మికుల సంక్షేమాన్ని, వారి హక్కుల పరిరక్షణ ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. అయినా, పనిలోకి తీసుకోవడం, వారిని తీసేయడం ఏమాత్రం మంచిది కాదు. మనం కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించాల్సి

## ఆర్థికం:

ఇక చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయడం అంత గిట్టుబాటు అయ్యే వ్యవహారం కాదని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు భావిస్తుంటాయి. అయితే ఈ ఆలోచనలో సత్యం ఎంతమాత్రం లేదనే చెప్పాలి. భారీ రుణాలు మంజూరు

చేసిన బ్యాంకులు అవి తిరిగి రాకపోవడంతో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న సందర్భాన్ని ఇక్కడ మనం గుర్తు చేసుకోవాలి. అయినా, ముందుగా ఏర్పరుచుకున్న దురభిప్రాయంతో బ్యాంకులు చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయాలనే చట్టపరమైన నిబంధనలు ఉన్నప్పటికీ ఈ దిశగా బ్యాంకులు ముందడుగు వేయడం లేదు. దీంతో, చిన్న తరహా పరిశ్రమల యజమానులు ఎక్కువ వడ్డీకి రుణాలు తీసుకుంటూ ఇబ్బందులు పడుతుంటే, పెద్ద పరిశ్రమల యజమానులు మాత్రం తక్కువ వడ్డీకే రుణాలను తేలికపాటి వాయిదా పద్ధతిలో చెల్లించే సదుపాయాలను అనుభవిస్తున్నారు.

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు అందించడానికి చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి, రుణ మంజూరు సంస్థ, ముద్రను ఏర్పాటు చేసి స్టార్టప్ పరిశ్రమలకు కూడా రుణాలు మంజూరుకి రంగం సిద్ధం చేయడం జరిగింది. ముద్ర కింద ఇప్పటి వరకు రూ. 3.9 లక్షల కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగింది. 9.3 కోట్ల మంది లబ్ధిదారులు ముద్ర రుణాలు తీసుకొని వారికి వారు స్వయం ఉపాధి పొందడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించడం జరిగింది.

**పట్టిక:**

| ముద్ర కింద మంజూరైన రుణాలు | | |
|---|---|---|
| సంవత్సరం | మంజూరైన రుణాల సంఖ్య | ఇచ్చిన రుణ మొత్తం (కోట్ల రూపాయల్లో..) |
| 2015-16 | 34880924 | 132954.73 |
| 2016-17 | 39701047 | 175312.13 |
| 2017-18 | 18340053 | 84413.28 |
| **మొత్తం** | **92922024** | **392680.1** |

**వరదలా వచ్చి పడుతున్న దిగుమతులపై ఆంక్షలు:**

ఈ ఆధునిక కాలంలో విదేశీ వాణిజ్యం సర్వ సాధారణ దృగ్విషయంగా మారినప్పటికీ, ఇదే దేశీయ చిన్న తరహా పరిశ్రమల కష్టాలకు కారణంగా మారుతోంది. చైనా వంటి కొన్ని విదేశీ కంపెనీల ఉత్పత్తులతో దేశీయ కంపెనీలకు కష్టాలు వచ్చి పడుతున్నాయి. దీంతో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగుమతులపై భారీగానే సుంకాలను విధిస్తోంది. రాజ్యసభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకి లిఖిత పూర్వక సమాధానమిస్తూ నాటి వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి నిర్మలా సీతారామన్, చైనా నుంచి ఆందోళనకరమైన రీతిలో దిగుమతి అవుతున్న 93 ఉత్పాదనలపై యాంటీ డంపింగ్ డ్యూటీ విధించినట్లు పేర్కొన్నారు. దీనికి తోడు డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఆఫ్ యాంటి డంపింగ్ మరియు అలీడ్ డ్యూటిస్ చైనా దిగుమతులపై 40 కేసులు నమోదు చేయడం జరిగింది.

2016-17 ఆర్థిక సంవత్సరంలో యాంటీ డంపింగ్ డ్యూటీ విధించడం ద్వారా కొన్ని ప్రయోజనాలు చేకూరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీంతో ఇప్పటి నుంచి చైనా నుంచి దిగుమతి అయ్యే అనేక ఇతర వస్తువులపై యాంటీ డంపింగ్ డ్యూటీ విధించడం జరుగుతోంది. దీని కారణంగా ఈ ఏడాదిలో చైనా దిగుమతులు మరింతగా తగ్గే అవకాశముంది. దీని కారణంగా దేశీయ పరిశ్రమలకు లబ్ధి చేకూరడమే కాకుండా, చైనాతో మనకున్న వాణిజ్య లోటు భర్తీ తగ్గుముఖం పట్టే అవకాశముంది.

**ప్రభుత్వపరమైన సేకరణలో ప్రాధాన్యత:**

చిన్న తరహా పరిశ్రమల పరిరక్షణ, ప్రోత్సాహాలతో పాటు ప్రభుత్వం సేకరించే వినిమయ వస్తువుల విషయంలో కూడా ఒక సమగ్రమైన విధానం రూపొందించాల్సి ఉంది. చిన్న తరహా పరిశ్రమల ఉత్పాదనలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ధరల నిర్ధారణలో కూడా సానుకూల వైఖరి ప్రదర్శించాలి. అయితే కాలక్రమంలో ఈ ప్రాధాన్యతలు ఎక్కువగానో, తక్కువగా అంతరించిపోయే సమస్య కూడా ఉంది.

ఈమధ్యనే, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన సేకరణ విధానంలోని, జనరల్ ఫైనాన్షియల్ రూల్స్ (జిఎఫ్ఆర్) కింద రూల్ నెంబర్ 153 ఏం చెబుతోందంటే..

"రూ. 50 లక్షలు లేదా అంతకి తక్కువ విలువైన వస్తువులను సేకరిస్తున్నప్పుడు, నోడల్ మంత్రిత్వ శాఖ తప్పనిసరిగా సరిపడా స్థానిక ఉత్పాదకత, స్థానిక పోటీ ఉండడాన్ని గమనిస్తూ, స్థానిక సరఫరా దారులకే అవకాశం ఇవ్వాలి" అని స్పష్టంగా పేర్కొంది.

**ఇక రూ. 50 లక్షలు అంతకుపై విలువున్న వస్తువుల సేకరణలో (లేదా సరిపడా స్థానిక ఉత్పాదన, పోటీ లేని పక్షంలో) అతి తక్కువ బిడ్ స్థానికేతర సరఫరాదారునిది కానప్పుడు, తక్కువ కోట్ చేసిన స్థానిక సరఫరాదారు తక్కువ బిడ్‌లోని 20 శాతంలోకి వచ్చినప్పుడు, తక్కువ బిడ్‌తో సరిపోలే విధంగా అతనికే అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.**

దేశీయ వస్తువు సేకరణ ప్రాధాన్యత విధానం దేశీయ పరిశ్రమలు మరీ ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించ డానికి మరింత కాలం పట్టే అవకాశముంది.

**ఇన్స్‌పెక్టర్ రాజ్‌కి చరమాంకం:**

చిన్న తరహా పరిశ్రమలకు

సంబంధించి దాదాపు 40పైగా చట్టాలు ఉండడంతో పాటు, 50 మందికి పైగా ఇన్స్‌పెక్టర్లు వాటిని తనిఖీ చేస్తుంటారు. అందులో చాలా మందికి చిన్న తరహా పరిశ్రమలపై జరిమానాలు విధించే అధికారాలు కూడా ఉంటాయి. ఈ పెను ప్రమాదాల నేపథ్యంలో చిన్న తరహా పరిశ్రమలు ఉత్పత్తి, మార్కెటింగ్, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టలేకపోతున్నాయి. నేటి ఆధునిక కాలంలో కాలం చెల్లిన అనేక చట్టాలు, అనేక ఇతర అంశాలు ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా మారడమే కాకుండా మరీ ప్రత్యేకించి చిన్న తరహా పరిశ్రమల వృద్ధికి అడ్డుగా నిలుస్తున్నాయి. ఈ విషాదానికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక కార్యకలాపాలను సజావుగా నిర్వహించుకోవడానికి అనువుగా అనుత్పాదక చట్టాలను రద్దు చేసే దిశగా చర్యలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇప్పటి వరకు 1200 చట్టాలను రద్దు చేయడంతో పాటు వెనక్కి తీసుకోవడానికి మరో 1824 చట్టాలను గుర్తించడం జరిగింది.

పరిశ్రమల ఏర్పాటుకి అన్ని రకాల అనుమతులును ఏక గవాక్ష విధానంలో మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఈ దిశగా చర్యలు చేపట్టాయి. మరిన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతుల కోసం ఆన్‌లైన్ విధానాన్ని అవలంభిస్తుండడంతో, ఈ విధానం మరింత వేగిరం కానుంది. ఇక స్టార్టప్ కంపెనీల అనుమతుల కోసం ఇప్పటికే ఆన్‌లైన్ అనుమతులిచ్చే ప్రక్రియ మొదలైంది.

**మౌలిక సౌకర్యాల కల్పన:**

మారుమూల ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు, నిర్వహణ అన్నది దాదాపు అసంభవంగా చెప్పాలి. వాటికి రైలు, రోడ్డు, లేదా విద్యుత్ సరఫరా వంటి సదుపాయలుండవు. అయితే పెద్ద, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో కూడానూ హామీ పూరిత విద్యుత్ సరఫరా అన్నది సమస్యగానే ఉందని చెప్పాలి. చాలా ప్రాంతాల్లో జనరేటర్లను విచక్షణా రహితంగా వినియోగిస్తున్నారు. దీని కారణంగా వస్తు ఉత్పత్తి వ్యయం పెరగడమే కాకుండా, కాలుష్యం పెరగడానికి కారణమవుతుండడంతో సంబంధిత ప్రభుత్వ విభాగాల పర్యవేక్షణాధికారులు దీన్నే అలుసుగా తీసుకొని జరిమాల వోత మోగిస్తున్నారు. రైలు, రోడ్డు, విద్యుత్, నైపుణ్యాభివృద్ధి, మార్కెట్లు (ఈ-మార్కెట్లతో కలిపి) మొదలైన వాటిని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. అన్ని గ్రామాలకు విద్యుదీకరణ, సౌర విద్యుత్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వడం, త్వరితగతిన రోడ్లు నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంతో చిన్న తరహా పరిశ్రమలు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధి చెందడానికి అవకాశముంది. ఇప్పటికే ప్రభుత్వం ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని ప్రారంభించింది.


స్వభావ రీత్యానే భారతీయులు ఉత్సాహంగా, కష్టపడే పారిశ్రామికులని మనం మరువరాదు. పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిజానికి ఇదే పూర్తిగా ప్రభుత్వం చేతిలో ఉన్న వ్యవహారం. ప్రభుత్వం మంచి చట్టాలను చేయడం, అనుకూల వాతావరణాన్ని సృష్టించడం చేయాలి. దీని కోసం పెద్దగా బడ్జెట్ కేటాయింపులు కూడా అవసరం లేదు. అయితే భౌతిక పరమైన మౌలిక సదుపాయల కల్పనకి మాత్రం బడ్జెట్ కేటాయింపులు కావాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ఈ దిశగా అనేక సానుకూల మార్పులు జరుగుతున్నప్పటికీ అంతర్జాతీయంగా మన దేశం 'ఈజ్ ఆఫ్ డూయింగ్' విషయంలో 130 స్థానంలో ఉంది. ఇప్పటికే ఎంతో చేస్తున్న ప్రభుత్వం నుంచి మరింత ఎక్కువే కోరుకోవడం జరుగుతోంది. ■

## గమనిక

**వ్యాసకర్తలకు సూచన** యోజన మాసపత్రికకు వ్యాసాలు పంపేవారు తమ వ్యాసం సాఫ్ట్ కాపీని పేజిమేకర్ 6.5 లేదా 7 మరియు "అను" 7 ఫాంట్‌లో, వర్డ్‌లోనూ పంపాలి. వ్రాతప్రతిని కూడ హామీ పత్రంతో కలిపి పోస్టుద్వారా పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, ఇంతకుముందు పుస్తకంగా ముద్రించలేదని పేర్కొనాలి. రచనలు ప్రతి నెలా 15వ తేదీ లోపు మాకు చేరాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. దీనిపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ చోటులేదు. ఏ నెలకైనా సంబంధించిన అంశం (Topic of the month) పైనే వ్యాసాలు పంపాలి గమనించగలరు.

*సీనియర్ ఎడిటర్*

యోజన తెలుగు మాసపత్రిక, 205, రెండవ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 500 080.
E-mail: yojana_telugu@yahoo.co.in - yojana.telugu@nic.in




## మన పుస్తకాలు:


### మహాత్మునికి శ్రద్ధాంజలి.

మహాత్మా గాంధీ స్మృత్యర్థం ఆకాశవాణి గతంలో ప్రసారం చేసిన కొన్ని జ్ఞాపికల సంకలనంగా ఈ పుస్తకం వెలువడింది. ప్రతి జ్ఞాపికలోనూ, పూర్తి పాఠం ఇవ్వడం వీలుకాకపోయినా, వివిధ రేడియో కేంద్రాల ప్రసారాలను సమగ్రంగా సంకలనం చేయడం వీలైంది. మౌంట్ బాటెన్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, సరోజిని నాయుడు వంటి మహామహుల స్వరాంజలిని మనం ఈ పుస్తకంలో వినవచ్చు. మన ప్రచురణల సంస్థ 1948లో ముద్రించిన పుస్తకానికి ఇది పునర్ముద్రణ. బాపూ జీవితంలోని అరుదైన ఘట్టాల చిత్రాలుకూడ ఈ పుస్తకంలో ఉన్నాయి.

### భారతీయ సంప్రదాయ నృత్యం – నిశిత పరిశీలన.

ప్రముఖ నృత్య విమర్శకురాలు శ్రీమతి. లీలా వెంకట్రామన్ రాసిన 36 వ్యాసాల సంకలనం ఈ పుస్తకం. ఈ వ్యాసాలన్నీ గతంలో దాదాపు మూడు దశాబ్దాల కాలంలో అన్ని వార్తాపత్రికలలో ప్రచురించబడినవే! భారతీయ నృత్యరీతులలో వచ్చిన మార్పులను ఈ వ్యాసాలు చర్చిస్తాయి. చదువరులను తనతోపాటు తీసుకుపోయే రచనా శిల్పం ఈ వ్యాసాల సొంతం.

వెల: రూ. 860/–




ప్రతులకు : ప్రచురణల విభాగం, 204, రెండవ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాదును సంప్రదించవచ్చు. (ఫోన్: 040– 27535383).

■

**మార్గదర్శనం**

# తెలంగాణాలో ఎంఎస్ఎంఇల ద్వారా వ్యాపార సులువు (ఇఓడిబి)

**– జయేష్ రంజన్, ఐ.ఎ.ఎస్.**




**ప్రపంచ బ్యాంకు ఇ.ఓ.డి.బి., 2015 సూచీకి ఎంపిక చేసిన 189 దేశాల్లో భారత్ 134వ ర్యాంకు సాధించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని పరిశ్రమల విధానం, ప్రోత్సాహక విభాగం (డిఐపిపి) వ్యాపార నియంత్రణ విధాన (రిజిస్ట్రేషన్, తనిఖీ విధానం) హేతుబద్ధీకరణకు అనేక చర్యలు చేపట్టింది. డిసెంబరు 2014లో జరిగిన "మేకిన్ ఇండియా" జాతీయ కార్యగోష్టిలో దేశంలో వ్యాపారం చేయడాన్ని సులువుగా మార్పు చేస్తూ 98 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక ద్వారా నియంత్రణ ముసాయిదాకు తుది రూపం ఇచ్చారు.**

ప్రపంచ బ్యాంకు ఏర్పాటు చేసిన ర్యాంకుల విధానమే వ్యాపార సులువు (Ease of Doing Business–ఇ ఓ డి బి) సూచి. ఇ ఓ డి బి సూచీలో "ఉత్తమ ర్యాంకులు" ఆయా సంస్థల పనితీరును తెలియజేస్తాయి. సాధారణంగా వ్యాపారానికి సులువైన నిబంధనలు, పటిష్టమైన ఆస్థి హక్కులు వుంటాయి. వ్యాపార నియంత్రణకు సంబంధించి నిర్వహించిన పరిశోధనలో 189 దేశాలలోని పది విభాగాల సమాచారాన్ని సమర్పించారు. అవి:

- వ్యాపారాన్ని ప్రారంభించడం
- నిర్మాణ అనుమతులు పొందడం
- విద్యుత్తు పొందడం
- ఆస్తుల నమోదు
- రుణాలు పొందడం
- స్వల్ప మదుపరుల రక్షణ
- పన్నుల చెల్లింపు
- సరిహద్దులు దాటి వాణిజ్యం
- కాంట్రాక్టుల అమలు
- దివాళాతీయడాన్ని పరిష్కరించడం

పైన పేర్కొన్న ప్రతి అంశాన్ని ఇఓడిబి ర్యాంకుల నిర్ధారణకు పరిగణిస్తారు. ఉత్తమ ఇ ఓ డి బి ర్యాంకు లభించిందంటే, దానర్థం వ్యాపారాలను ప్రారంభించడానికి నియంత్రణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని!

| సంవత్సరం | 2015 | 2016 | 2017 |
|---|---|---|---|
| భారత్ సాధించిన ఇ ఓ డి బి ర్యాంకు | 134 | 131 | 130 |

గమనిక: 2015లో భారత్ సాధించిన ఇఓడిబి ర్యాంకును 142 నుంచి 134 కు, 2016లో దీన్ని 130 నుంచి 131 కి సవరించారు.

ప్రపంచ బ్యాంకు ఇ.ఓ.డి.బి., 2015 సూచీకి ఎంపిక చేసిన 189 దేశాల్లో భారత్ 134 వ ర్యాంకు సాధించింది. కేంద్ర ప్రభుత్వం మన దేశంలో సులువుగా వ్యాపారం చేయడాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2014 నుండి నియంత్రణ సంస్కరణల కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో దేశంలో వ్యాపార సన్నిహిత పరిస్థితులకు మంచి ప్రోత్సాహం లభించింది. ఫలితంగా, 2017 లో ప్రపంచ బ్యాంకు ఇఓడిబి ర్యాంకులలో భారత్ ఒక్క సారిగా నాలుగు స్థానాలు పైకి ఎదిగి 130వ ర్యాంకు సాధించింది.

**రాష్ట్రాల ఇఓడిబి :**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పరిశ్రమల విధానం,

ముఖ్య కార్యదర్శి, పరిశ్రమలు & ఐ.టి. విభాగం, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం
E-mail: prlsecy-inds@telangana.gov.in

ప్రోత్సాహక విభాగం(డి ఐ పి పి ) వ్యాపార నియంత్రణ విధాన (రిజిస్ట్రేషన్, తనిఖీ విధానం) హేతుబద్ధీకరణకు అనేక చర్యలు చేపట్టింది. డిసెంబరు 2014 లో జరిగిన "మేకిన్ ఇండియా" జాతీయ కార్యగోష్టిలో దేశంలో వ్యాపారం చేయడాన్ని సులువుగా మార్పు చేస్తూ 98 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక ద్వారా నియంత్రణ ముసాయిదాకు తుది రూపం ఇచ్చారు.

అనంతరం, వ్యాపార సంస్కరణల అమలు తీరు పై రాష్ట్రాల అంచనాలను 2015 సెప్టెంబరులో విడుదల చేశారు. ఇందులో 2015 జనవరి నుంచి జూన్ వరకు రాష్ట్రాలు అమలు చేసిన సంస్కరణలను పేర్కొన్నారు. ఈ అంచనాల ద్వారా మొదటి సారిగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య పోటీని, సహకారాన్ని ప్రోత్సహించినట్ల యింది.

ఈ నేపథ్యంలో 2015 అక్టోబరులో డి ఐ పి పి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 340 అంశాలతో కూడిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళికను విడుదల చేసింది. డి ఐ పి పి ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. రాష్ట్రాలు అమలు చేస్తున్న సంస్కరణలసంఖ్య ఆధారంగా వాటి రియల్ టైం ర్యాంకులను ట్రాక్ చేసేలా దీన్ని రూపొందించారు.

**డి ఐ పి పి ప్రారంభించిన ఆన్ లైన్ పోర్టల్ లక్ష్యాలు :**

1. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రియల్ టైం ర్యాంకులు, సిఫార్సుల అమలు తీరు తెలుసుకోవడం
2. గత అనుభవాల నుంచి నేర్చుకోవడం
3. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో అమలుచేస్తున్న ప్రస్తుత విధానాల పై సమాచారం అందించడం.

ఏప్రిల్ 2017లో డి ఐ పి పి ప్రపంచ బ్యాంకు బృందం పరస్పర భాగస్వామ్యంతో వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బి ఆర్ ఏ పి) 2017ను విడుదల చేసింది. దీన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మూడవ సంవత్సరంలో అమలు చేయవలసి వుంది. కార్యాచరణ ప్రణాళిక 2017 లో నియంత్రణ విధానాలు, నియమ నిబంధనల గురించి 12 విభాగాల్లో సంస్కరణలపై 405 సిఫార్సులున్నాయి.

ఈ సంస్కరణల అమలు తీరును 2017లో మదింపు చేస్తారు. డి ఐ పి పి, ప్రపంచబ్యాంకు బృందం వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న సంస్కరణల పై వ్యాపార సంస్థల నుంచి అభిప్రాయ సేకరణ జరుపు తుంది. దీని ఆధారంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ర్యాంకులు ఇస్తారు. అభిప్రాయ సేకరణకు 78 అంశాలను గుర్తించారు. డి ఐ పి పి 2017అక్టోబరు 31 నుండి అభిప్రాయ సేకరణ జరుపుతుంది.


శాతం పైగా స్కోరు సాధించింది. దీనితో కాంట్రాక్టులను అమలుచేసే సామర్థ్యం (88.89 శాతం) పెరిగే అవకాశముంది.

తెలంగాణా ప్రభుత్వం టి ఎస్- ఐ పాస్ వంటి 26 కొత్త చట్టాలతో సహా 113సరికొత్త ఆన్‌లైన్ సేవలను ప్రారంభిం చడం ద్వారా ఈ ఉత్తమ ఫలితాలను సాధించింది. పరిశ్రమలకు ఉత్తమ మౌలిక సదుపాయాలూ, నాణ్యమైన విద్యుత్తును అందించడంతో పాటు వివిధ విభాగాల్లో అనేక సంస్కరణలు చేపట్టింది.

**టి ఎస్- ఐ పాస్-2014:**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఒకేచోట సత్వరమే అనుమతులు మంజూరు చేయడానికి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి "తెలంగాణా రాష్ట్ర పరిశ్రమల ప్రాజెక్టు అనుమతులు, స్వీయ

**2016 అంశాల ఆధారంగా పనితీరు :**




**తెలంగాణాలో ఇ ఓ డి బి :**

2016 లో తెలంగాణా రాష్ట్రం ఇ ఓ డి బి అమలులో 2015లో (ఆంధ్రప్రదేశ్‌తో కలిసి) 42.25 శాతం స్కోరుతో ఉన్న 13వ ర్యాంకు నుండి 98.78 శాతం స్కోరు తో మొదటి స్థానానికి చేరింది. తెలంగాణాకు 10 అంశాలకు గాను ఏడింటిలో నూరుశాతం స్కోరు లభించగా మరో రెండింటిలో 90

ధృవీకరణ విధానం (టి ఎస్ - ఐ పాస్) చట్టం 2014ను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు:

- టి ఎస్ - ఐ పాస్ పరిధిలో 25 విభాగాలకు సంబంధించి 30 అనుమతులున్నాయి.
- మొదటిసారిగా ఇందులో దరఖాస్తు దారులకు సకాలంలో అనుమతులు

పొందే హక్కు కల్పించబడింది.

- స్వీయ ధృవీకరణ ఆధారంగా అనుమతులు లభిస్తాయి.
- అనుమతులు పొందడానికి వున్న పరిమితి–మెగా ప్రాజెక్టులకు 15 రోజులు ఇతర ప్రాజెక్టులకు గరిష్టంగా 30 రోజులు.
- అనుమతుల మంజూరులో జాప్యం జరిగితే సంబంధిత అధికారులకు జరిమానా విధించే అవకాశముంది.
- అనుమతులు పొందడానికి సంక్షిప్త ఉమ్మడి దరఖాస్తు పత్రాన్ని సిఫార్సు చేశారు.
- దరఖాస్తు దారులు వివిధ విభాగాల వద్దకు వెళ్ళవలసిన అవసరం లేదు.
- దరఖాస్తుదారులు చేసిన స్వీయ ధృవీకరణ తప్పు అని తేలితే చర్య తీసుకునే అవకాశముంది.
- కనిష్ట తనిఖీ, గరిష్ట వెసులుబాటు కల్పిస్తారు
- పరిశ్రమలను ఆకుపచ్చ, కాషాయ వర్ణం, ఎరుపు–1,ఎరుపు–2 వర్గాలుగా విభజిస్తారు.
- ఎరుపు–2 విభాగం మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి వెళుతుంది
- మెగా ప్రాజెక్టులకు అనుమతుల గురించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన తెలంగాణా రాష్ట్రవ్యాప్త పెట్టుబడుల కల్పనా మండలి (టి–స్విఫ్ట్) నిర్ణయిస్తుంది.
- అనుమతులు మజురు చేయడంలో ప్రభుత్వ విభాగాలు తాత్సారం చేస్తే జరిమానా విధించ అవకాశముంది.
- సింగపూర్ ఆర్థిక అభివృద్ధి మండలి తరహాలో నోడల్ అధికారి వుంటారు.
- అవినీతిని ఎత్తి పరిస్థితుల్లోను ఉపేక్షించరు.
- కనిష్ట తనిఖీ, గరిష్ట వెసులుబాటు .

**అక్టోబర్ 10, 2017 నాటికి టి ఎస్–ఐపాస్ టి ఎస్ ఐ పాస్ స్టేటస్ రిపోర్టు.**

| క్ర. సం. | జిల్లా | పరిశ్రమల సంఖ్య | పెట్టు బడులు (రూ. కోట్లలో) | మొత్తం ఉపాధి పొందు తున్న వారు |
|---|---|---|---|---|
| 1 | మేడ్చల్ | 490 | 2589 | 18997 |
| 2 | రంగారెడ్డి | 309 | 7152 | 68542 |
| 3 | సంగారెడ్డి | 227 | 4781 | 19004 |
| 4 | కరీం నగర్ | 151 | 191 | 1958 |
| 5 | నల్గొండ | 122 | 787 | 3398 |
| 6 | వరంగల్ – అర్బన్ | 99 | 145 | 1503 |
| 7 | మెదక్ | 85 | 1638 | 5532 |
| 8 | నిజామాబాద్ | 83 | 100 | 1115 |
| 9 | ఖమ్మం | 81 | 83 | 1254 |
| 10 | యాదాద్రి | 78 | 303 | 1698 |
| 11 | సిద్దిపేట | 72 | 496 | 1981 |
| 12 | వికారాబాద్ | 68 | 557 | 1305 |
| 13 | మహబూబ్ నగర్ | 59 | 1093 | 3202 |
| 14 | ఆదిలాబాద్ | 57 | 616 | 1087 |
| 15 | వరంగల్ రూరల్ | 54 | 90 | 891 |
| 16 | సిరిసిల్ల | 49 | 41 | 599 |
| 17 | కొత్తగూడెం | 49 | 7351 | 5977 |
| 18 | మహబూ బాబాద్ | 45 | 48 | 588 |
| 19 | కామారెడ్డి | 43 | 203 | 1128 |
| 20 | మంచిర్యాల | 41 | 62 | 368 |
| 21 | సూర్యాపేట | 36 | 324 | 701 |
| 22 | పెద్దపల్లి | 35 | 11010 | 2710 |
| 23 | జగిత్యాల | 34 | 6 | 207 |
| 24 | ఆసిఫాబాద్ | 26 | 24 | 214 |
| 25 | జనగామ | 25 | 3185 | 1641 |
| 26 | గద్వాల | 24 | 827 | 12445 |
| 27 | నిర్మల్ | 23 | 22 | 192 |
| 28 | భూపాలపల్లి | 21 | 21 | 289 |
| 29 | నగర్ కర్నూలు | 21 | 514 | 571 |
| 30 | వనపర్తి | 16 | 158 | 544 |
| 31 | హైదరాబాద్ | 10 | 122 | 245 |
| | **మొత్తం** | **2533** | **44539** | **159886** |

తెలంగాణా రాష్ట్ర పరిశ్రమల విభాగం ఇటీవల టిఎస్ – ఐ పాస్ ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా పరిశ్రమలకు పెట్టుబడి రాయితీ, స్టాంపు డ్యూటీ, భూమి ధర, భూమి మార్పిడికయ్యే ఖర్చుల తిరిగి చెల్లింపు, విద్యుత్ ఖర్చులు, వ్యాట్ తిరిగి చెల్లింపు, పావలా వడ్డీ పథకం కింద వడ్డీ రాయితీ, నైపుణ్య అభివృద్ధి, నాణ్యతా ప్రమాణ పత్రం/పేటెంటు పరిశుభ్ర ఉత్పత్తి ఖర్చులను వాపస్ చేయడం.

సెప్టెంబరు 2017 నాటికి, 4,941 పరిశ్రమల యూనిట్లు సకాలంలో అనుమతులు పొందాయి. ఇందులో 59.5 శాతం పరిశ్రమలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయి. టి ఎస్ ఐ పాస్ విధానం వల్ల 16.44 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. దీనివల్ల 3.60 లక్షల మందికి ఉపాధి కల్పన జరిగింది.

**మీ సేవ :**

మీ సేవ ద్వారా పౌరులకు సాంకేతికత సహాయంతో సమర్థవంతమైన పాలన అందుతోంది. దీనివల్ల అన్ని ప్రభుత్వ సేవలు పౌరులకు, వ్యాపారవేత్తలకు పారదర్శకంగా సమర్థవంతంగా అందుతున్నాయి. మీసేవ ద్వారా భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ రికార్డులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలను డిజిటల్ సంతకాలతో కేంద్రీకృత డిజిటల్ డేటా బేస్ వ్యవస్థలో భద్రపరిచారు. వెబ్ సేవల ద్వారా వీటిని పౌరులకు అందిస్తున్నారు.

**విభాగాల వారీగా చేపట్టిన సంస్కరణలు:**

కార్మికశాఖలో సంస్కరణలు – దరఖాస్తులను దాఖలు చేయడం, రుసుముల చెల్లింపు, దుకాణాలు & సంస్థల చట్టం, అంతర్ రాష్ట్ర కార్మికుల వలస, భవన నిర్మాణ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల చట్టం, మోటారు వాహనాల కార్మికుల చట్టం తదితర సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో వున్నాయి. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ సర్టిఫికెట్లు

డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు వున్నది. ఆన్‌లైన్‌లో తనిఖీ చేయడం, ఆ తనిఖీ రిపోర్టులను 48 గంటల్లో అప్‌లోడ్ చేయడం తదితర సంస్కరణలు చేపట్టారు.

ఫ్యాక్టరీలు, బాయిలర్ల విభాగంలో సంస్కరణలు– దరఖాస్తులను దాఖలు చేయడం, రుసుముల చెల్లింపు, బాయిలర్ల విభాగం అందిస్తున్న వివిధ సేవల సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటులో వున్నది. బాయిలర్ల రిజిస్ట్రేషన్, రెన్యువల్, బాయిలర్ల తయారీదారుల సమాచారం, తదితర సమాచారం అందుబాటులో వున్నది. రిజిస్ట్రేషన్ చట్టం, లైసెన్సుల మంజూరు, వాటి పునరుద్ధరణ, భవనాలను ఫ్యాక్టరి కోసం వినియోగించడానికి ఆమోదం పొందడం తదితర ఆన్ లైన్ సేవలున్నాయి. ఫ్యాక్టరీలు ఒకేసారి 10 ఏళ్లకు రెన్యువల్ ఫీజు చెల్లించడం, ఆన్ లైన్ లో తనిఖీ రిపోర్టులు పొందడం జరుగుతోంది.

ఇంధన విభాగం లో సంస్కరణలు – విద్యుత్తు కనెక్షన్ పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడాన్ని సరళతరం చేశారు. కొత్త విద్యుత్తు కనెక్షన్ పొందడానికి కేవలం రెండు పత్రాలు ఇస్తే సరిపోతుంది. నిర్ణీత కాల వ్యవధిలోగా కనెక్షన్ అందజేస్తారు. విద్యుత్తు సరఫరాలో జవాబుదారీతనం, నిరంతర విద్యుత్తు సరఫరా, సరఫరాను నియంత్రించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. విద్యుత్తు సరఫరా ను పర్యవేక్షించ డానికి హైదరాబాద్, వరంగల్ లలో వ్యవస్థలను ఏర్పాటు చేశారు.

పరిశ్రమల కమిషనర్ – ఒకే కేంద్రీ కృత తనిఖీ (ఇన్స్పెక్షన్) వ్యవస్థ ఏర్పాటు, తనిఖీ కోసం పరిశ్రమలను వాటిలో ప్రమాదాలు జరిగే స్థాయిని బట్టి వర్గీకరించారు. వీటితో పాటు పెట్టుబడులను అందించేందుకు సౌకర్యాలు వాటి వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచారు. పరిశ్రమల స్థాపనకు ఏ ఏ అనుమతులు పొందాలో వాటి వివరాలు ఆన్ లైన్ లో ఉంచారు. సింగిల్ విండో విధానం ద్వారా అందుతున్న సేవల పై ఫిర్యాదులను ఆన్ లైన్లో పరిష్కరిస్తారు.

కాలుష్య నియంత్రణ మండలి – పరిశ్రమలను వాటిలో ప్రమాదాలు జరిగే అవకాశాలను బట్టి ఎరుపు, నారింజ, ఆకుపచ్చ, తెలుపు వర్ణాలుగా వర్గీకరించారు. తెలుపు కేటగిరీ పరిశ్రమలను క్లియరెన్స్ పరిధినుంచి మినహా యించారు. ఆకుపచ్చ కేటగిరీలోని పరిశ్రమలను తనిఖీ తప్పనిసరి పరిధి నుంచి మినహా యించారు. పరిశ్రమల ఏర్పాటుకు అంగీకారం తెలుపడానికి, పరిశ్రమను నడిపించ డానికి ఆన్‌లైన్‌లో దానంత అదే రెన్యువల్ జరిగే విధానం ఏర్పాటు చేశారు. ఇందు కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు. స్వీయ ధృవీకరణ తో అయిదు సంవత్సరాల కాల పరిమితితో తిరిగి రెన్యువల్ చేస్తారు .

ఆస్తుల రిజిస్ట్రేషన్ – ఆస్తి పత్రాల రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో వున్నాయి. ఇందుకోసం స్టాంపుడ్యూటీ ఇతర రుసుములను ఆన్ లైన్ లో చెల్లించాలి. రిజిస్ట్రేషన్ ధృవీకరణ పత్రాలను ఒక్క రోజులోనే జారీ చేస్తారు.

భూ కేటాయింపులు – భూమి లభ్యతపై జి ఐ ఎస్ ఆధారిత విధానం ఏర్పాటు చేశారు. భూమిని కేటాయించడానికి ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 14 రోజుల్లోగా నిర్ణయిస్తారు.

మందుల నియంత్రణ పరిపాలన (డి సి ఏ) – మందుల తయారీకి, మందుల షాపు ఏర్పాటు చేసుకోవడానికైనా, హోల్ సేల్ ధరలో మందుల అమ్మకాలకు లైసెన్సుల జారీకి ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవడం, లైసెన్సు పొందే ప్రక్రియ మొత్తం 14 రోజుల్లో పూర్తి చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేశారు.

తూనికలు, కొలతల విభాగం – తూనికలు, కొలతల చట్టం కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి, తూనికలు కొలతల సామాగ్రి తయారీదారులు, డీలర్లు, రిపేరు చేసేవారు రిజిస్ట్రేషన్ పొందడానికి తనిఖీల నుండి మినహాయింపు పొందడానికి ఆన్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

అటవీశాఖ – అటవీ శాఖలో రెండు రకాల అనుమతులను సులువుగా వ్యాపారం చేసుకునే విధానం (ఇ ఓ డి బి) పరిధిలో చేర్చారు. చెట్లను నరికివేయడానికి, చెట్లను పెకిలించి తిరిగి మరో చోట నాటడానికి అనుమతులు ఆన్‌లైన్‌లో పొందడం తప్పనిసరి.


పురపాలన & పట్టణాభివృద్ధి – భవన నిర్మాణ అనుమతులు 30 రోజుల్లోగా మంజూరుచేస్తారు. ఇందు కోసం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో జమ చేయడం, వీటికి రుసుమలను ఆన్‌లైన్‌లో చెల్లించడం, ఆక్యుపెన్సీ సర్టిఫికేటు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం తదితర సంస్కరణ లను చేశారు. ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్సు, నల్లా (కుళాయి) కనెక్షన్ పొందడానికి, Advertisement రుసుములను ఆన్‌లైన్‌లో చెల్లించాలని సంస్కరణలు చేశారు. హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జి హెచ్ ఎం సి తో సహా తెలంగాణాలోని 73 పట్టణ స్థానిక సంస్థలలో ఆన్‌లైన్‌లో సేవలు అందుతున్నాయి.

వాణిజ్య పన్నుల విభాగం – వృత్తి పన్ను రిటర్నుల దాఖలు, చెల్లింపులు రిజిస్ట్రేషన్‌లను 24 గంటల్లోగా పూర్తి చేసేలా ఆన్‌లైన్ వ్యవస్థలో సంస్కరణలు చేశారు. అన్ని రాష్ట్రాల స్థాయిలలో అడ్వాన్సు టాక్స్, వ్యాట్ రిఫండు 60 రోజుల్లోగా పూర్తి చేసేలా సంస్కరణలు చేశారు.

■

# ఎంఎస్ఎంఇలు తాజా సవాళ్ళు... అవకాశాలు.... అవసరాలు...

– పిఎం మ్యాథ్యూ



**మన ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పట్ల సమీకృత విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. ప్రస్తుత కాలంలో వ్యాపారాభివృద్ధి అంతా గ్రూపులు, బృందాల ద్వారానే జరుగుతోంది. ఈ బృందాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, రాష్ట్ర, జిల్లా యంత్రాంగాల మధ్య సమన్వయం సాధించాలి. జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో వివిధ శాఖలతో ఈ బృందాలు సమన్వయాన్ని కలిగి ఉండాలి.**

పరిచయం: నవభారత నిర్మాణంలో సమగ్రమైన పారిశ్రామికాభివృద్ధిలో చిన్న పరిశ్రమల పాత్ర ఎంతైనా ఉందని మన జాతి నిర్మాతలు ముందే ఊహించారు. ఈ రంగం ఎంతో ఉన్నతంగా, బహుముఖంగా అభివృద్ధి చెందింది. తయారీ రంగంలో దీని పాత్ర విలువ కట్టలేనిది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా మారుతోంది. ముఖ్యంగా, సాంకేతికపరమైన మార్పులు ఎన్నో వచ్చాయి. ఈ తరుణంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మరింత విస్తృత ప్రాతిపదికను కలిగిఉండి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దుకోవల్సి ఉంది. ఔత్సాహిక పారిశ్రామిక విధానంలో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు మౌలిక రూపాన్ని సంతరించుకున్నాయి. ఔత్సాహిక పారిశ్రామిక రంగం అట్టడుగు స్థాయిలో పునాదులు ఏర్పరుచుకుని ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ప్రజల ఆశలు,అంచనాలకు అనుగుణంగా పని చేస్తుంది. ఈ రంగాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలి. అందువల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై చర్చ ఆర్థికాభివృద్ధి అజెండాలో భాగమై ఉండాలి. ముఖ్యంగా, ఉపాధిని పెంచే దిశగా ఉండాలి.

**అంతర్జాతీయ పెట్టుబడులు:**

ఏ దేశంలో అయినా ప్రభుత్వ విధానాలు అంతర్జాతీయ పరిణామాల వల్ల ప్రభావితం అవుతాయి. భారతదేశంలో విధాన నిర్ణయాలను పరిశీలించేటప్పుడు ప్రాథమికంగా ఈ అవగాహన అవసరం. అంతర్ ప్రాంతీయ వాణిజ్యం ప్రపంచ వాణిజ్య నమూనాలను స్థానికంగా ఉండే పరిస్థితులు సమ్మిళితం చేసుకుని ముందుకు సాగాలి.

గూగుల్, ఆపిల్, ఫేస్ బుక్, ఆమెజాన్ వంటి సంస్థలు సాంకేతిక ప్రభంజనాన్ని సృష్టించాయి. పోటాపోటీగా సమాచారాన్ని అందిస్తున్నాయి. తదుపరి పారిశ్రామిక విప్లవానికి ఇవి ఎంతో ఉపయోగపడుతున్నాయి. 2017లో మన అనుభవాన్ని చూసుకున్నట్టయితే, ప్రతి పరిశ్రమా హబ్ ప్రాతిపదికగా కార్యకలాపాలను నిర్వహిస్తోంది.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన దేశంలో పారిశ్రామికీకరణ రెండంచెల వ్యూహంపై సాగుతోంది. ఉపాధి అవకాశాలను ఇబ్బడిముబ్బడిగా పెంచడం ఇందులో ముఖ్యమైనది. ఇలాంటి అవకాశాలు ఎంత వీలైతే అంతగా పెంచడం ప్రధానోద్దేశ్యంగా పారిశ్రామికీకరణ సాగుతోంది.

సంచాలకులు, చిన్న సంస్థల అభివృద్ధి సంస్థ, కొచ్చిన్.
E-mail: director@isedonline.org

గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువకులకు చెప్పుకోదగిన స్థాయిలో ఉపాధి కల్పించడంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఇల) పాత్ర ఎంతో ఉంది. స్వయం ఉపాధి స్థానిక ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేస్తుంది. పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్య అనుసంధానం చేసే రీతిలో ప్రభుత్వ విధానం ఉండాలి. అందువల్ల కింద పేర్కొన్న విధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.

1. మనిషిని అభివృద్ధికి కేంద్రంగా తీసుకోవాలి. 2. సంక్షేమం అనే దానిని అట్టడుగు వర్గాలను దృష్టిలో ఉంచుకుని నిర్వచించాలి.

మానవ సంక్షేమంలో మూడు ముఖ్యాంశాలు ఉన్నాయి. ఎ) ఆర్థికం, బి) సామాజికం, సి) పర్యావరణం. స్థానిక ఆర్థికాభివృద్ధి విధానం ఈ మూడు కార్యక్రమాలను ప్రతిబింబింపజేయాలి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ఎంతో ఉదాత్తమైనది. అది ఆచరణాత్మకం కావాలి. రెండు స్థాయిల్లో ఇది విస్తృతం కావాలి. విదేశీ, స్వదేశీ పెట్టుబడులను బాగా ఆకర్షించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇది మొదటిది. భారీ సంస్థలు కూడా సబ్ కాంట్రాక్టింగ్ కోసం ఎంఎస్ఎంఇల సేవలను వినియోగించుకోవాలి. పరస్పర అను సంధానం గురించి ముందస్తు అవగాహన, సమాచారం తెలుసుకోవాలి. త్వరితగతిన అనుసంధానం జరగడానికి ఇది ఉపయోగ పడుతుంది.

**సవాళ్ళు, అవకాశాలుః**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రణాళికా యుగంలో సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహానికి అనేక ప్రయోగాలు జరిగాయి. అనేక వ్యూహాలను అమలుజేశారు. అయితే, కేంద్రీకృత యంత్రాంగం. విధాన నిర్ణయాలు అత్యవసరం స్థానిక ఆర్థిక వ్యవస్థపై ప్రభావితం చూపే అంశాల విషయంలో కూడా కేంద్ర స్థాయిలో నిర్ణయాలు జరగడం ఆ విధానంలోని ఏర్పాటు. దీని వల్ల ఆధునిక చిన్న తరహా పరిశ్రమల శాఖ కింద చేపట్టే గ్రామీణ స్థాయి పరిశ్రమలు మరొకవైపు ఉంటాయి. వీటిని సమన్వయ పరుచుకుంటూ రావాలి. ఇప్పటికే వీటి మధ్య సమన్వయం కోసం ఎన్నెనో ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవేమీ ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అందువల్ల వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై పునః పరిశీలన అవసరం ఉందని ప్రభుత్వం భావించింది. ప్రజలపై ప్రభావం ఉండేవి, వారి జీవనోపాధికి తోడ్పడేవీ అయిన కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరాన్ని గుర్తించడం జరిగింది.

అటూ, ఇటూ అనేక సమస్యలు ఉన్నాయి. స్థానిక ప్రజల ఆశయాలు, సహకారం నిరాకరణ ధోరణి అన్నీ కలగలసి ఉంటాయి. ప్రయోజనాలల్లో తేడాలుం టాయి. అభివృద్ధి అనే పదం కూడా ఒక్కొక్కసారి మారిపోతూ ఉంటుంది. దానిని సరికొత్తగా నిర్వచించుకోవల్సి వస్తుంది. ముఖ్యంగా, స్థానిక ప్రజల అవసరాలు, లభ్యమయ్యే వనరులు ప్రాతిపదికగా అభివృద్ధికి నిర్వచనాన్ని నిర్దేశించుకోవాలి. జన బాహుళ్యానికి ఉపయోగ పడే కార్య క్రమాలు చేపట్టాలి. సంక్షేమం అనేది ఏకీకృతంగా లేదు. ఏ విధానాన్ని రూపొం దించినా అది అట్టడుగు వర్గాలకు ప్రయోజనకారిగా ఉండాలి. అధిక సంఖ్యాకులను సంతృప్తి పర్చేదిగా ఉండాలి. అయితే, ఈ క్షేత్రస్థాయి విధానం ఇప్పటికీ అమలులో ఉన్న సామాజికాంశాలకు ఇబ్బంది కలిగించేదిగా ఉండకూడదు. ఆ విధంగా అయితేనే స్థానిక ఆర్థికాభ్వృద్ధి కార్యక్రమాలు నిలదొక్కుకోగలుగుతాయి. భవిష్యత్ తరాలకు ఆమోదయోగ్యంగా ఉంటాయి. అయితే, అభివృద్ధి వ్యూహాలు ప్రభుత్వాలు మానవ వనరుల వ్యవస్థను విభజించేందుకు ప్రయత్నించడాన్ని చూస్తున్నాం. ఉదాహరణ కు గ్రామీణ, పట్టణ, స్త్రీ, పురుష , యువత, వృద్ధుల పేరిట విభజన రేఖలు గీనస్తూ ఉంటారు.

జాతీయ ప్రయోజనాలు, వాటి లక్ష్యాలు ఉన్నతమైనవి. అంతర్జాతీయ లక్ష్యాలు వేరుగా ఉంటాయి. అందువల్ల అభివృద్ధి అజెండాను తీర్చిదిద్దేటప్పుడు ప్రాంతీయ స్థాయిని మించింది లేదు. తగిన సమాచారం ప్రాతిపదిక లేకుండా ఏ కార్యక్రమం ప్రారంభించకూడదు

**సమీకృత అభివృద్ధి అవసరంః**

మన ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) పట్ల సమీకృత విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. అనేక అవకాశాలు, సునిశితమైన పరిశీలనాంశా లను పరిగణనలోకి తీసుకోవాలి. కొత్త పరిశోధనలు, ఫలితాలు పాత విధానాలను సమీక్షించుకునేందుకూ, కొత్త వాటిని రూపొందించుకునేందుకూ తోడ్పడాలి.

**రాజకీయ, పాలనాధికారాలుః**

56వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమలు స్థానిక ప్రభుత్వాల పరిధిలోని అంశం.మన దేశంలో ఇలాంటి పరిశ్రమలన్నీ పట్టణాలు,గ్రామాల్లోనే నెలకొల్పుతారు. చిన్నతరహా వ్యాపార సంస్థలకు ఉత్పత్తులను కేటాయిస్తారు. దీంతో ఔత్సాహిక సంస్థలు లెక్కకు మిక్కిలిగా పుట్టుకుని వస్తాయి. అందువల్ల స్థానికాంశాల ప్రాతిపదికగా విధానాల రూపకల్పన జరగాలి. అయితే, స్థానిక ప్రభుత్వాలకు ఈ విషయం తెలియకపోవడమో, ఉద్దేశ్యపూర్వకమైన నిర్లక్ష్యమోకాని వీటి గురించి పట్టించుకోవడం లేదు. అవి తమ అధికారాలను ఉపయో

గించడం లేదు. ఈ అధికారాలు ఉన్నత స్థాయిలో ఉపయోగించబడుతున్నాయి. పంచాయితీలు సాధించిన విజయాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ ఖాతాలో వేసుకుంటాయి. తమ విధాన నిర్ణయాల ఫలితమేనంటూ విస్తృతంగా ప్రచారం చేసుకుంటాయి. ఉదాహరణకు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, ప్రాథమిక వైద్య సేవలు, ప్రాథమిక పాఠశాలల నిర్వహణ మొదలైనవి. ఈ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములుగా చేసే రీతిలో రూపకల్పన చేయాల్సి ఉండగా, నిర్లక్ష్యం జరుగుతోంది. కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకంగా కొన్ని పంచాయితీల విజయాన్ని పరిగణనలోకి తీసుకుని తమ విజయానికి ఇవే కారణాలుగా పేర్కొనడం జరుగుతోంది. జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను అమలు జరపడంలో మెరుగైన ఫలితాలను సాధించనప్పుడు కూడ ఆ కార్యక్రమాలు విజయ వంతం అయ్యాయని ప్రచారం జరుగు తోంది. పారిశుధ్యం, నీటి సరఫరా, ప్రాథమిక ఆరోగ్య సేవలు, ప్రాథమిక విద్య మొదలైనవి ఈ కార్యక్రమాల అమలులో ప్రజల ప్రాతినిధ్యం తక్కువగా ఉంటోంది.

**వనరులు:**

ప్రస్తుతం అమలులో ఉన్న ఫార్ములా ప్రకారం వనరులు రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య పంపిణీ జరగాలి. మౌలిక స్థాయి వ్యాపారాభివృద్ధి పెంపుదల కార్యక్రమాలకు నిధులను పంపిణీ చేసుకోవాలి. కొన్ని వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలను జిల్లా పారిశ్రామికాభివృద్ధి కేంద్రాలు నిర్వహిస్తు న్నాయి. వీటిని స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయవచ్చు. ఇందుకు సంబంధించిన నిధులను కూడ బదిలీ చేయవచ్చు. దీంతో స్థానిక ప్రభుత్వాలు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడానికి వీలు కలుగుతుంది.

**గ్రూపులు లేదా బృందాల ఏర్పాటు, అభివృద్ధి:**


ప్రస్తుత కాలంలో వ్యాపారాభివృద్ధి అంతా గ్రూపులు, బృందాల ద్వారానే జరుగుతోంది. ఈ బృందాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, రాష్ట్ర జిల్లా యంత్రాంగాల మధ్య సమన్వయం సాధించాలి. జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో వివిధ శాఖలతో ఈ బృందాలు సమన్వయాన్ని కలిగి ఉండాలి. ఇందుకు తగిన వ్యవస్థీకరణ ఏర్పాటు ఉండాలి. వ్యాపారాభివృద్ధికి ఈ బృందాలను లేదా గ్రూపులను ఏర్పాటు చేసుకోవడంలో అన్ని ప్రాంతాలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. వ్యాపారాభివృద్ధికై వనరుల విధానం రూపొందిచాలి. కేంద్రం నుంచి దిగువన స్థానిక ప్రభుత్వం వరకూ స్పష్టమైన పాత్ర, కార్యక్రమాలను రూపొందించుకోవాలి. అలా చేయకపోతే ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకూ, ప్రజల అవసరాలకూ పొంతన ఉండదు. అంతరం పెరిగి పోతుంది.

**కేంద్రం ఇటీవల తీసుకున్న చర్యలు:**

2014 నుంచి కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాన్ని పెంచడానికీ, వ్యాపారాభివృద్ధిని పెంచడానికీ పెక్కు చర్యలు తీసుకుంది. తయారీ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ సమీకృత విధానం రెండు ప్రధాన రూపాల్లో ప్రతిబింబిస్తోంది.

1) విధాన స్వరూపం అభివృద్ధి, ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమాలను ప్రవేశపెట్టడం, తయారీ రంగంలో మన దేశాన్ని ఒక కేంద్రంగా రూపొందించేందుకు మేక్ ఇన్ ఇండియా ఫ్లాగ్ షిప్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ప్రధానమైన ఈ కార్య క్రమానికి తదుపరి చర్యగా అనేక ఇతర కార్యక్రమాలను కూడా ప్రవేశపెట్టారు. నైపుణ్యాన్ని పెంచేందుకు నైపుణ్య భారతం అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. నైపుణ్యాన్ని రెండు విధాలుగా నిర్వచించారు. ఒకటి సాంకేతిక పరమైనది కాగా, రెండోది యాజమాన్య పరమైనది. నైపుణ్యంలో సమన్వయ, సమీకృత విధానం కార్పొరేట్ రంగం అవసరాలను తీరుస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వలసలు ఆగిపోతాయి. అందువల్ల నైపుణ్యం అనేది వ్యాపారాభివృద్ధికి స్టార్ట్ అప్ ఇండియా అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. కొత్త ఆర్థిక వ్యవస్థలో సంబంధిత ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. పెద్ద కార్యక్రమాలపైనే ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం సహజం., సామాజికంగా అందరినీ కలుపుకుని

**ఎస్ఎంఇలకు ఏమి కావాలి?**



పోవడం, పెట్టుబడులపై వాటి ప్రభావం అన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి, దీని కోసం ప్రత్యేకంగ స్టాండ్ అప్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్విముఖ వ్యూహంతో కూడినది సామాజికంగా అంతరాలను తగ్గించడం, బ్యాంకింగ్ వ్యవస్థల నుంచి వనరులకు ఛోకా లేకుండా చూడటం, ముద్రా అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంలో ముఖ్యోద్దేశ్యం సూక్ష్మ పారిశ్రామికసంస్థలను ఆకర్షించడం కోసమే. విస్తృత ప్రాతిపదికన ఆర్థిక సదుపాయం లభించేందుకు ఇది ఎంతో ఉపయోగపడు తోంది. విస్తృత ఆర్థిక వ్యవస్థీకృత విధానంగా దీనిని పరిగణిస్తున్నారు. అట్టడుగున పటిష్టమైన పునాదితో దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. రక్షణ రంగంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంది. రక్షణోత్పత్తులను తయారు చేయడానికి అవసరమైన వనరులను సమకూర్చేందుకు ఉపయోగ పడుతోంది.

### విధానపర చర్యల ప్రభావం:

పై చర్చకు నేపధ్యంగా ఇటీవల ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన చర్యలను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ చర్యల ప్రభావం ఎంఎస్ఎంఈలపై ఎంత ఉందో పరిశీలించాలి. తదుపరి కార్యాచరణకు ఇది ఎంతో అవసరం. మెరుగైన సాంకేతికత, మెరుగైన నిర్వహణ, మెరుగైన దక్షత మరింతగా అభివృద్ధి చెందిన కార్యక్రమాలు మొదలైనవి పరిగణనలోకి తీసుకోవాలి. ఎంఎస్ఎంఈ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ముఖ్యమైన విధాన నిర్ణయాల్లో వస్తు, సేవా పన్ను జిఎస్‌టి ముఖ్యమైనది అలాగే, పెద్ద కరెన్సీ రద్దు (డీమానిటైజేషన్) కూడ. వీటిపై విస్తృతమైన చర్చ జరిగింది. ఇంకా జరుగుతోంది. ప్రపంచంలోని వివిధ దేశాలలో ఇలాంటి విధానపరమైన నిర్ణయాలను తీసుకునే టప్పుడు స్వల్పకాలికమైన ప్రకంపనలు వచ్చాయి. దీర్ఘకాలికమైన ప్రయోజనాల కోసం వీటిని సహించాలి. అయితే, ప్రభుత్వ విధానం మందగొడిగా ఉండకూడదు. ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఎంఎస్ఎంఈలలోని ముఖ్యమైన ఉప రంగాల మధ్య పూర్తి అవగాహన ఉండాలి. గ్రామీణ, పట్టణ, స్త్రీలూ, పురుషులూ అనే తేడా లేకుండా ఆర్థిక వ్యవస్థను పూర్తిగా పని చేసే పద్ధతిని బట్టి అన్వయింపు చేసేందుకు సమగ్ర అధ్యయనం ప్రాతిపదికగా సంస్థల పాత్రను హేతుబద్ధం చేయాలి. ఆర్థిక, రియల్ రంగాల సంబంధాలను పునర్వ్యవస్థీకరించాలి. వ్యాపారాభివృద్ధికి ప్రణాళికే కీలకం.


**ప్రచురణల విభాగం వారి హోమ్ లైబ్రరీ పథకం: పుస్తకప్రియులకు శుభవార్త:**

మా ప్రచురణల విభాగం అమలు చేస్తున్న హోమ్ లైబ్రరీ పథకం సభ్యులకు వందరూపాయలపై బడిన పుస్తక కొనుగోలుపై 20 శాతం రాయితీ ఇస్తారు. పోస్టేజి ఉచితం. సభ్యులకు ఉచితంగా మా ప్రచురణల కేటలాగును కూడ అందచేస్తాం. ఒక వ్యాపార సంవత్సరంలో డిస్కౌంటుతో రూ. 500/- లకన్నా అధిక విలువ గలిగిన పుస్తకాలు కొంటే, రూ. 25/ల విలువైన పత్రికలను ఉచితంగా అందిస్తాము. అవకాశాన్ని పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోగలరు.

– సీనియర్ ఎడిటర్.


### ముగింపు:

స్థానిక ప్రభుత్వాల ఆర్థికాభివృద్ధిలో ఎంఎస్ ఎంఈల పాత్ర,. వాటి ప్రాముఖ్యం తిరుగులేనిది. అయితే, వ్యూహాత్మకమైన అడుగు చాలా ముఖ్యం., ఈ రంగంలో కొత్త విధానం రూపకల్పన సమగ్రమైనదిగా ఉండాలి. ప్రాంతీయ వైవిధ్యాలను దృష్టిలో ఉంచుకుని స్థోమతను దృష్టిలో ఉంచుకుని వ్యాపారాభివృద్ధికి స్పష్టమైన విధానాలను రూపొందించుకోవాలి.

■


**యోజన చందాదారులకు సూచన:**

పోస్టులో పంపిన యోజన మాసపత్రిక అందడంలేదని పలువురు చందా దారులు ఫిర్యాదు చేస్తున్నారు. వీరందరికీ మనవి ఏమంటే, ప్రతినెలా రెండు, మూడు తారీకులలో రంచనుగా కాపీలను పోస్టు చేస్తాము. అయితే, ప్రతులు ఆర్డినరీ పోస్టులో వెళతాయి కనుక, ఒక్కొక్క సారి అందకపోయే అవకాశముంది. దీనికి యోజన బాధ్యతవహించదు. నెలకు ఒక ప్రతి అందకపోతే మరొకటి, మరొకటి పంపడానికి పాలనాపరమైన ఆటంకాలున్నాయి. ఒకవేళ రిజిష్టర్ పోస్టులో కావాలంటే, మామూలు ప్రతి ఒక్కంటికి రూ. 52/- లు, ప్రత్యేక సంచికకు రూ. 57/- లు చందాదారులు అదనంగా ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. గమనించగలరు.

సీనియర్ ఎడిటర్

## నవ్యాంధ్రకు ఆభరణం ఎంఎస్ఎంఇ సమాహారం

స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు పెద్ద పీట వేస్తోంది. నవ్యాంధ్ర రాజధాని అమరావతి పరిసరాలలో పారిశ్రామిక క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. పారిశ్రామిక ప్రగతిని సాధిస్తే తప్ప మనుగడ సాధ్యం కాదనే విషయాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగిన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశ, విదేశాలలో పర్యటించి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. పెద్ద పెద్ద పరిశ్రమలే కాకుండా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. పారిశ్రామికవేత్తలకు ఎర్ర తివాచీ వేస్తోంది. ఆ క్రమంలో రాజధానికి చేరువలో పారిశ్రామిక క్షేత్రాలను ఏర్పాటు చేసి వీలైనన్ని చిన్న ఫ్యాక్టరీలను తెరవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీ విజయదశమి నాడు వీరపనేనిగూడెం పారిశ్రామిక క్షేత్రానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

విజయవాడకు 34 కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరపనేనిగూడెంలో సుమారు మూడు వందల కోట్ల రూపాయలతో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక కేంద్రానికి ప్రభుత్వం ప్రాణం పోసింది. తొలి దశలో 180 ఎకరాలలో ఈ క్షేత్రాన్ని వృద్ధి చేస్తారు. 75 కంపెనీల ద్వారా మూడు వందల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు ఇక్కడకు రానున్నాయి. ప్రత్యక్షంగా 2600 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరోక్షంగా మరో 700 మందికి ఉపాధి లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్రుల తెలుగు సంఘం (ఏపీఎన్‌టీఆర్) నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. అమరావతి ఇండస్ట్రీస్ అసోసియేషన్ (ఏఐఏ)లో భాగంగా వీరపనేనిగూడెం పారిశ్రామిక క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. 2016 జూలై 26న ప్రభుత్వం విడుదల చేసిన 104 ఉత్తర్వుల ద్వారా 86.32 ఎకరాల భూమిని అమరావతి ఇండస్ట్రీస్ అసోసియేషన్‌కు అప్పగించింది. ఈ క్షేత్రంలో డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్ కంపోనెంట్స్, పీవీఎస్ వైర్స్ అండ్ కేబుల్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్, సోలార్ పేనల్స్ అండ్ సోలార్ పవర్ సిస్టమ్స్, మొబైల్ అండ్ టెలివిజన్ మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్, హైడ్రాలిక్ ఎక్విప్‌మెంట్స్ జనరల్ ఇంజనీరింగ్ వర్క్స్ లాంటి సంస్థలు వస్తాయి. వీటి వల్ల ఎందరికో ఉపాధి కలుగుతోంది. అంతే కాదు దేశానికి విదేశీ మారకద్రవ్యం కూడా లభిస్తుంది.

ఈ పారిశ్రామిక క్షేత్రం లేఅవుట్‌ను రాజధాని క్రమబద్ధీకరణ అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) 2016 సెప్టెంబర్ 18న ఆమోదించింది. 86.32 ఎకరాలలో 75 ప్లాట్స్ వస్తాయి. ప్లాట్స్‌కు 52.07 ఎకరాలు, రహదారులకు 12.81 ఎకరాలు, ఖాళీ స్థలంగా 8.97 ఎకరాలు, సీఎఫ్‌సీకు 12.47 ఎకరాలు కేటాయించింది. వీరపనేనిగూడెం క్షేత్రంలో గల 75 ప్లాట్స్‌కు గానూ 37.35 ఎకరాలలో 59 ప్లాట్స్‌ను పరిశ్రమలకు అప్పగించడం జరిగింది.

వీరపనేని క్షేత్రాన్ని మోడల్ ఇండస్ట్రీయల్ క్లస్టర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఖచ్చితమైన ప్రణాళికలతో పనులు ప్రారంభించింది. రూ. 9.70 కోట్లతో రోడ్లు, కాలువలు, వంతెనలు నిర్మిస్తుంది. రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. 3.10 కి.మీ. మేరకు రోడ్డు, వంతెనలు పూర్తి అయ్యాయి. 5.90 కి.మీ. స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ దాదాపు పూర్తి అయ్యాయి. రూ. 1.60 కోట్లతో నీటి సరఫరా పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రూ. 0.75 కోట్లతో వీధి దీపాల పనులు కూడా వేగవంతమయ్యాయి. ఇక్కడ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కోసం రూ. 20 కోట్లకు పైగా ఖర్చు చేస్తోంది. ఈ క్షేత్రాన్ని ఇప్పటికే పలు విదేశీ పెట్టుబడుదారులు సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని వినియోగించుకుని ఫ్యాక్టరీలు నెలకొల్పేందుకు పెట్టుబడుదారులు ముందుకు వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ), ఏపీఎన్‌టీఆర్, ఏఐఏ ఈ క్లస్టర్‌ను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నవ్యాంధ్రలో రూపుదిద్దుకుంటున్న మొట్టమొదటి పారిశ్రామిక కేంద్రం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంస్థలు రేయింబవళ్లు పని చేస్తున్నాయి. భవిష్యత్‌లో వచ్చే పారిశ్రామిక క్షేత్రాలకు వీరపనేనిగూడెం మార్గదర్శకంగా నిలవాలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యం.

ఈ క్షేత్రంలో పరిశ్రమలు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే అవకాశం ఉంది. దీని వల్ల మానవ వనరుల వినియోగం స్వల్పంగా ఉంటుంది. డిఫెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్ తదితర పరిశ్రమలలో సాంకేతిక అంశాలకే పెద్ద పీట లభిస్తుంది. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ఒక ఎత్తు అయితే ఇక్కడ ఉత్పత్తుల వల్ల వచ్చే ఆదాయం వందల కోట్లలో ఉంటుంది. నవ్యాంధ్రలో తొలి పారిశ్రామిక క్షేత్రం కావడం వల్ల అన్ని అంశాలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది.

**ఎస్.నాగేశ్వరరావు,**

సీనియర్ జర్నలిస్టు, విశాఖపట్నం, E-mail: naganaboina@gmail.com

భద్రత

# సైబర్ రక్షణ కవచం బ్లాక్ చైన్




**దేశంలో బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ విధానంలో మన సమాచారం అంతా టెంపోగ్రఫీ సహాయంతో అనేక బ్లాకలలో స్టోర్ అవుతుంది. దీనిని హాష్‌స్టోర్ అంటారు. ఎన్ని బ్లాకుల్లో అయినా మన సమాచారాన్ని భద్రపర్చవచ్చు. ప్రతి బ్లాక్‌లో మనకు సమాచారం కనిపిస్తుంది. ప్రతి బ్లాక్‌ను ఒక దానితో ఒకటి చెయిన్ సిస్టమ్‌లా లింక్ చేయడం వలన దీనిని బ్లాక్ చైన్ టెక్నాలజీ అంటారు. హ్యాకర్లు ఒకేసారి అన్ని బ్లాకులపై దాడి చేసే అవకాశం లేదు. వీటికి సంబంధించిన నోడ్స్ ఎక్కడ ఉంటాయో హాకర్ కనిపెట్టడం కష్టం.**

బ్లాక్ చైన్ టెక్నాలజీ సాంకేతిక ప్రపంచంలో ఇటీవల తరచూ వినిపిస్తున్న పేరు. ట్విట్టర్, ఫేస్‌బుక్, డెబిట్ కార్డు డేటా మొత్తం హ్యాకింగ్‌కు గురవుతున్న తరుణంలో సైబర్ భద్రత కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. హ్యాకింగ్ ప్రమాదం నుంచి రక్షణ కల్పించి సైబర్ నేరగాళ్లకు కొరకరాని కొయ్యగా ఉండే సాంకేతిక పరిజ్ఞానంగా ఇది పేరు పొందింది. మన సమాచారాన్ని భద్రతావలయంలో ఉంచినట్టుగా సంరక్షించే వ్యవస్థే బ్లాక్ చైన్ టెక్నాలజీ.

మన సమాచారం అంతా టెంపోగ్రఫీ సహాయంతో అనేక బ్లాకలలో స్టోర్ అవుతుంది. దీనిని హాష్‌స్టోర్ అంటారు. ఎన్ని బ్లాకుల్లో అయినా మన సమాచారాన్ని భద్రపర్చవచ్చు. ప్రతి బ్లాక్‌లో మనకు సమాచారం కనిపిస్తుంది. ప్రతీ బ్లాక్‌ను ఒక దానితో ఒకటి చెయిన్ సిస్టమ్‌లా లింక్ చేయడం వలన దీనిని బ్లాక్ చైన్ టెక్నాలజీ అంటారు. హ్యాకర్లు ఒకేసారి అన్ని బ్లాకులపై దాడి చేసే అవకాశం లేదు. వీటికి సంబంధించిన నోడ్స్ ఎక్కడ ఉంటాయో హాకర్ కనిపెట్టడం కష్టం.

ఆంధ్రప్రదేశ్‌లో నగదు రహిత లావాదేవీల కోసం ఉపయోగించే అప్లికేషన్లకు అనుసంధానించే దిశగా చర్యలు చేపడుతున్నారు. దేశంలో బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఫిన్‌టెక్ వ్యాలీ పేరుతో సైబర్ భద్రత, బ్లాక్‌చైన్ టెక్నాలజీలపై యువతకు శిక్షణ ఇచ్చింది.

ప్రపంచంలో ప్రస్తుతం బ్లాక్ చైన్ టెక్నాలజీ వినియోగం ఒక శాతం మాత్రమే ఉన్నా వచ్చే 20 ఏళ్లలో ప్రపంచమంతా ఈ టెక్నాలజీపైనే ఆధారపడుతుంది. ఆర్థిక లావాదేవీలకు పూర్తి స్థాయి భద్రత కల్పించే లక్ష్యంతో రూపొందిన బ్లాక్‌చైన్ టెక్నాలజీపైనే ప్రసుత్తం అందరి దృష్టి ఉంది. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఈ టెక్నాలజీని అందుబాటు లోకి తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

క్రెడిట్ కార్డు, ఏటీఎం కార్డులను హ్యాకర్ల నుంచి రక్షించేందుకు రానున్న రోజుల్లో కార్డులో బ్లాక్‌చైన్ చిప్‌లను ఏర్పాటు చేయనున్నారు. దీని వలన హ్యాకర్లు కార్డులను హ్యాక్ చేసే పరిస్థితి ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఆర్థిక లావాదేవీలకు ఎంత భద్రత ఉంటుందో అంత సులభం కూడా.

యోజన సంపాదకవర్గం




మనం వేరే దేశంలోని బ్యాంక్ ఖాతాకు నగదు జమ చేయాలి అనుకుంటే చాలా సమయం పడుతుంది. అలాగే చార్జీలు కూడా ఎక్కువే అవుతాయి. అదే బ్లాక్ చైన్ టెక్నాలజీ వలన సెకన్‌లో మన ఖాతా నుంచి వేరే ఖాతాకు నగదు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. మధ్యలో బ్యాంకులు ఉండవు. దీని వల్ల చార్జీలు కూడా పడవు. ఇలాంటి లావాదేవీలు జపాన్‌లో అధికంగా జరుగుతున్నాయి.

బ్లాక్ చైన్ టెక్నాలజీ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. విద్యుత్, నీరు ఎంత వరకు అవసరమో తెలుసుకోవచ్చు. ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయటం, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయటం వంటి వాటినీ బ్లాక్ చైన్‌తో కట్టడి చేయవచ్చు. ఓటు హక్కును ఎక్కడి నుంచి అయినా వినియోగించు కోవచ్చు. పౌర సేవలు, ఓటింగ్‌లో ఈ టెక్నాలజీని ఉక్రెయిన్ దేశంలో వినియోగి స్తున్నారు. అలాగే ఇమిగ్రేషన్‌కు అనేక పత్రాలను తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఉంది. బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగిస్తే ఎలాంటి పత్రాలు లేకుండా ఫింగర్ ప్రింట్‌తో ఇమిగ్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుంది. ప్రస్తుతం ఈ బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఇమిగ్రేషన్ ప్రక్రియ కోసం దుబాయ్‌లో వినియోగిస్తున్నారు.

సాఫ్ట్‌వేర్ సంస్థలు కేవలం భద్రత కోసం 20 శాతం నిధులు బడ్జెట్‌లో కేటాయిస్తున్నాయి. ఈ బ్లాక్ టెక్నాలజీ వినియోగిస్తే భద్రతకు ఢోకా ఉండదు. అందుకే ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ కంపెనీలు బ్లాక్ చైన్ టెక్నాలజీ నేర్చుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. వచ్చే రెండేళ్లల్లో ప్రపంచ వ్యాప్తంగా కోటి మందికి ఈ టెక్నాలజీలో ఉద్యోగాలు లభిస్తాయని ఒక అంచనా. వచ్చే 20 ఏళ్లకు ఈ టెక్నాలజీదే ఆధిపత్యం.

బ్లాక్ చైన్ టెక్నాలజీ వినియోగిస్తే స్థిరాస్తుల సమాచారం అనేక బ్లాకుల్లో నిక్షిప్తమై ఉంటుంది. దీని వల్ల ఒక బ్లాక్‌ను హ్యాక్ చేసినా మిగిలిన బ్లాక్‌ల్లో వివరాలు భద్రంగా ఉంటాయి. స్థిరాస్తుల భద్రతలో ఈ టెక్నాలజీని ఇప్పటికే ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, జపాన్ వంటి దేశాల్లో వినియోగిస్తున్నారు. ■

## యోజన చందాదారులకు సూచన:

యోజన తెలుగు మాస పత్రిక వేగంగా డిజిటలైజ్ అవుతున్నది. దీనితో ఒక సంవత్సర చందాదారునికి సాలుకు 12 సంచికలు పంపటానికి మాత్రమే వీలవుతుంది. అనగా ఇప్పటి వరకు జరుగుతున్నట్లుగా సంచిక అందలేదని తెలిపితే మరో కాపీని పంపటానికి ఇకపై వీలవదు. కనుక చందాదారులు తమ చిరునామాకు సంబంధించిన పోస్టల్ విభాగంతో తమ ఏర్పాట్లు తామే గట్టిగా చేసుకోవాలి, గమనించగలరు.

**– సీనియర్ ఎడిటర్**

## ఉద్యోగ్ ఆధార్ మెమొరాండం (యుఎఎం)

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కేంద్రం అందిస్తున్న ప్రయోజనాలను పొందడానికి వాటిని ఎంఎస్ఎంఈ (MSME) కింద నమోదుచేసుకోవడం తప్పనిసరి. తమ సంస్థల పేర్లను నమోదుచేసుకోవడానికి అవసరమైన పత్రాల ప్రక్రియ జటిలం కావడంతో మన దేశంలో అనేక సంస్థలు నమోదుచేసుకోలేదు. దీంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నాయి. ఎంఎస్ఎంఈ నమోదు ప్రక్రియను సార్వజనితం చేయాలని ఎంఎస్ఎంఈ రంగానికి ఆర్థిక వెసులుబాటు అవకాశాలపై సిఫార్సులు చేయడానికి ఏర్పాటైన కే.వి. కామత్ కమిటీ పేర్కొంది. ఉద్యోగ్ ఆధార్, సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాలు ఎంఎస్ఎంఈ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక పథకాల ప్రయోజనాలను ఎక్కువ మందికి అందించడానికి ఉద్దేశించినవి.

ఉద్యోగ్ ఆధార్ మెమొరాండం (యుఎఎం) అనే ఏకైక పత్రం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (MSME) కింద సంస్థల పేర్లను నమోదుచేసుకోవచ్చు. గతంలో ఎన్నో వివరాలతో మరెన్నో పత్రాలతో ఉండే పత్రాలకు బదులు ఉద్యోగ్ ఆధార్ మెమొరాండం పత్రం ఒక్కటే ఇప్పుడు ప్రవేశపెట్టారు. ఇందులో స్వీయప్రకటన నమూనా కింద ఎంఎస్ఎంఈ సంస్థ తమ ఉనికి గురించి కనీస సమాచారంతో స్వీయ ధృవీకరణనిస్తే సరిపోతుంది.

## ఉద్యోగ్ ఆధార్ మెమొరాండం విశిష్టత :

- ఏకైక పత్రంతో ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవచ్చు. ఇది మొబైల్ ఫోన్ అనుకూలం.
- స్వీయ ధృవీకరణ.
- ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగ్ ఆధార్‌లను నమోదు చేయవచ్చు.
- ఇతర పత్రాలు ఏవీ అవసరం లేదు.
- ఉద్యోగ్ ఆధార్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు.

సంస్థలు ఉద్యోగ్ ఆధార్ మెమొరాండం కోసం దేశంలో ఎక్కడైనా నమోదుచేసుకునేందుకు ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ ఆన్‌లైన్ ఉద్యోగ్ ఆధార్ (యు.ఏ.) పోర్టల్ (http://udyogaadhaar.gov.in) మౌలిక సదుపాయాలు కల్పించింది. మొబైల్ ఫోన్ ద్వారా కూడా యు.ఏ. పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు.

ఉద్యోగ్ ఆధార్ నమోదు వల్ల పరిశ్రమల యూనిట్లు, సంస్థలు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు అందిస్తున్న సేవల సమాచారాన్ని తమ ఉద్యోగ్ ఆధార్ నెంబరు ద్వారా పొందడానికి వీలవుతుంది .

ఉద్యోగ్ ఆధార్ నమోదుచేసుకోవడానికి వున్న ఏకైక  కొత్త విధానం. దేశంలో 92 శాతం మంది వయోజనులు తమ ఆధార్ సంఖ్యను పొందిన నేపథ్యంలో ఈ విధానం ద్వారా వ్యాపారం చేయడం ఎంఎస్ఎంఈ సంస్థలకు సులువు అవుతుంది.

ప్రభుత్వం ఎంఎస్ఎంఈ రంగంలో ఆధార్ ద్వారా ప్రవేశపెట్టిన సరళీకృత నమోదు విధానానికి మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు 3,629,754 సంస్థలు ఉద్యోగ్ ఆధార్‌ను పొందాయి (అక్టోబరు 10, 2017 వరకు). ఉద్యోగ్ ఆధార్‌తో వ్యాపారం చేసే సూచిలో మన అంతర్జాతీయ ర్యాంకు పెరగడంతో పాటు ఎంఎస్ఎంఈ సంస్థల సామర్థ్యం మరింత విస్తృత మవుతుందని భావించవచ్చు.

■

Publishing date 1 November 2017,
Posting on 2- 3 November 2017
Yojana (Telugu) November 2017

RNI Regd. No 37729/80
Regd. No. H/HD-663/2015-17

# Employment News

*Leading weekly on*
*Jobs for over 40 years*




## Focus on

- Job Opportunities in Govt./PSU Sector
- Admission in Educational Institutions
- Career Guidence
- Articles on Socio-economic issues
- Career Counselling for enriching Life Skills
- Success Stories

**Subscribe for print-version @ ₹ *530 per annum***
**Subscribe e-version at www.en.eversion.in @ ₹ *400 per annum***

**Visit us at: employmentnews.gov.in**
facebook page
facebook.com/director.employmentnews
Follow us @Employ_News

## Employment News
**7th Floor, Soochna Bhawan C.G.O Complex, Lodhi Road, New Delhi-110003**
**Ph. 24369429, 24369443 E-Mail: director.employmentnews@gmail.com**

Printed & Published by Mrs. Sadhana Rout, Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India.
and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com
and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314